ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

19-3-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 48 పేజీలు: 10+4 వెల: 6.50

రష్యా అధ్యక్షుడుగా మళ్లీ పుతిన్

బంగారం స్మగ్లింగ్ కేసులో నేపాల్ మాజీ స్పీకర్

5లో

## కాంగ్రెస్ జాబితా నేడు ఖరారు!

### హస్తినలో సిఎం రేవంత్ మేనిఫెస్టోపై కసరత్తు

### ఎన్నికల ప్రచారానికి సోనియా, రాహుల్‌ను ఆహ్వానించిన సిఎం



సోమవారం న్యూఢిల్లీలో ప్రియాంకతో భేటీ అయిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి18:** టిపిసిసి అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం ముంబై నుంచి ఢిల్లీకి వెళ్లారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీలతో సమావేశమయ్యారు. వంద రోజుల పాలన,హామీల అమలుపై అధిష్టాన పెద్దలకు రేవంత్‌రెడ్డి వివరణ ఇచ్చినట్లుసమాచారం. అలాగే పార్టీ బలోపేతం, నేతల చేరికలపై సోనియాగాంధీతో రేవంత్‌రెడ్డి చర్చించినట్లు సమాచారం. అదే విధంగా లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల ప్రచారంపై అధిష్ఠానంతో రేవంత్ చర్చలు జరిపినట్లు సమాచారం. లోక్‌సభ ఎన్నికలలో తెలంగాణ నుంచి బరిలో నిలిపే 13 లోక్‌సభ నియోజకవర్గాల అభ్యర్థుల జాబితా ఢిల్లీకి >>7



## ప్రజాసేవకు వెళ్తున్నా..

### గవర్నర్ పదవికి తమిళిసై రాజీనామా

### ఎంపి సీటుకు పోటీ చేసే అవకాశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి18:** తెలంగాణ గవర్నర్ పదవికి తమిళిసై రాజీనామా చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకే ఆమె పదవి వీడినట్లుసమాచారం. 2019 సెప్టెంబర్ 8న ఆమె తెలంగాణ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత పుదుచ్చేరి లెఫ్ట్‌నెంట్ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు కూడా నిర్వర్తించారు. ఆ పదవికి కూడా ఆమె రాజీనామా సమర్పించారు. తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది >>2

# తెలంగాణపైనే ఫోకస్

## రాష్ట్రాన్ని దోచుకుంటున్న వారిని వదలం



సోమవారం జగిత్యాల విజయ సంకల్ప సభకు హాజరైన అశేష జనసందోహం. సభలో ప్రసంగిస్తున్న ప్రధాని మోడీ

### లిక్కర్ స్కాం, కాళేశ్వరంలో అవినీతికి పాల్పడిన టిఆర్ఎస్

### రూ.6.400 కోట్లతో రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని పునరుద్ధరించాం

### పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి 400 సీట్లు ఖాయం

### జగిత్యాల విజయ సంకల్ప సభలో ప్రధాని మోడీ

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** తెలంగాణలో దోచుకున్న ప్రతి ఒక్కరిని వదలిపెట్టమని అధికారంలోకి రాగానే తెలంగాణపై ఫోకస్ పెడతామని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపులో గీతా విద్యాలయం గ్రౌండ్లో ఏర్పాటు చేసిన విజయ సంకల్ప సభలో ప్రధానిమోడీ పాల్గొన్నారు. ఉదయం 11 గంటలకు హెలిప్యాడ్ దిగి, రోడ్ మార్గం ద్వారా 11 : 16కు సభ వేదిక చేరుకొని, 11: 32కు ఉపన్యాసం ప్రారంభించి 12:13 నిమిషాల వరకు పూర్తి చేశారు. 41 నిమిషాలు నరేంద్రమోడీ సుదీర్ఘంగా మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోడీ >>2



## ఎన్నికల బాండ్ల నంబర్లూ చెప్పాలి

### ఎస్‌బిఐకి 'సుప్రీం' ఆదేశం

**న్యూఢిల్లీ, మార్చి 18:** ఎన్నికల బాండ్ల వ్యవహారంలో భారతీయ స్టేట్ బ్యాంకుపై సుప్రీంకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. తమ ఆదేశాల ప్రకారం బాండ్ల నంబర్లను కేంద్ర ఎన్నికల సంఘానికి ఇవ్వకపోవడంపై బ్యాంకును నిలదీసింది. నంబర్లతో సహా అన్ని వివరాలను ఇసికి ఇచ్చి మార్చి 21 లోగా తమకు ప్రమాణ పత్రాన్ని సమర్పించాలని ఎస్‌బిఐని ఆదేశించింది. 'బాండ్ల విషయంలో ఎస్‌బిఐ సెలెక్టివ్‌గా ఉండకూడదు. దీనికి సంబంధించిన ప్రతి సమాచారం బయటకు రావాలి. >>2

# రోడ్‌షోలపై ఆంక్షలు

## రద్దీ ప్రాంతాల్లో అనుమతి లేదు



హోమ్ ఓటింగ్‌కు ఏప్రిల్ 22లోగా దరఖాస్తు

రాష్ట్రంలో మొత్తం ఓటర్లు 3.30కోట్లు

పురుషులు: 1.64కోట్లు

మహిళలు: 1.65 కోట్లు

85 యేళ్లు దాటిన వారు 1.94 లక్షలు

మీడియాతో మాట్లాడిన సిఇఒ వికాస్‌రాజ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి18:** లోక్‌సభ, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈవో) వికాస్‌రాజ్ తెలిపారు. సార్వత్రిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సోమవారం సాయంత్రం బిఆర్‌కెఆర్ భవన్‌లోమీడియా ప్రతినిధులతోఆయన మాట్లాడారు. ఇంటి వద్ద ఓటింగ్ కోసం ఏప్రిల్ 22 లోపు అర్హులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఇందుకు ఫారం-డీ పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. ఆర్‌వో వద్ద పోస్టల్ బ్యాలెట్ ప్రింటింగ్ ఉంటుందని వివరించారు. గతేడాది అసెంబ్లీ ఎన్నికల వేళ 2.09లక్షల మంది పోస్టల్,హోమ్ ఓటింగ్‌కు వినియోగించుకున్నట్లు చెప్పారు. అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ తర్వాత 3,4రోజుల్లో ఓటింగ్ ఫ్రమ్‌హోమ్ ఉంటుందని సీఈవో వెల్లడించారు. 85ఏళ్లవయస్సు దాటినవారు, దివ్యాంగులు మాత్రమే ఇంటి నుంచే ఓటు వేయవచ్చునని పేర్కొన్నారు. 1లక్షా 50వేల మంది సిబ్బంది ఎన్నికల విధుల కోసం పని చేయాల్సి ఉందన్నారు. సరిహద్దుల వద్ద 24 గంటలు పనిచేసేలా ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సరైన పత్రాలు లేకుండా రూ. 50వేలకు మించి నగదు తీసుకెళ్తే స్వాధీనం చేసుకుంటామన్నారు. ఎన్నికలకోడ్ ఉల్లంఘనపై సీ-విజిల్ యాప్ లేదా 1950 ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో పాఠశాల విద్యార్థులను భాగస్వామ్యం చేయకూడదన్నారు. రోడ్‌షోలకు ముందస్తు అనుమతి తీసుకోవాలని, రద్దీ ప్రాంతాల్లో రోడ్డు షోలకు అనుమతి లేదని, సెలవు రోజుల్లోనే రోడ్డు షోలు పెట్టుకోవాలని. జనంపలుచగా ఉన్న చోట ప్రచారం చేసుకోవాలని అభ్యర్థులకు సూచించారు. రాత్రి 10 నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లకు అనుమతి లేదన్నారు. ఆర్వో,డీఈవో, పోలీస్ అధికారులకు ఢిల్లీలో శిక్షణ ఇచ్చామన్నారు. మరి కొంత మందికి శిక్షణ ఇవ్వాల్సి ఉందన్నారు. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు 1,85,612 మంది పోలీస్ సిబ్బంది నియామకం చేస్తున్నామన్నారు. పోలింగ్ కోసం మొత్తం 35,365 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. పోలింగ్ కోసం 54,353 వీవీ ప్యాట్‌లు అందుబాటులో ఉన్నాయన్నారు. >>2



## ఇసి కొరడా

### 6 రాష్ట్రాల హోం కార్యదర్శులు, బెంగాల్ డిజిపిపై వేటు.. మొదలైన ప్రక్షాళన

**న్యూఢిల్లీ, మార్చి 18:** ఎన్నికల షెడ్యూలు విడుదలచేసిన కేంద్ర ఎన్నికల సంఘం క్రమశిక్షణా చర్యలు షురూచేసింది. ఆరు రాష్ట్రాల హోం శాఖ కార్యదర్శులు, గుజరాత్; బీహార్, ఉత్తరప్రదేశ్‌లకు చెందిన వారినిసైతం తొలగించాలని ఉత్తర్వులు జారీచేసింది. అలాగే పశ్చిమబెంగాల్ డిజిపిని కూడా బదిలీచేయాలని ఆదేశించింది. ఎన్నికలకు సంబంధించిన అనేక సంఘటనలు ఆయన హయాంలోనే చోటుచేసుకున్నందున ఈ ఎన్నికల్లో ఆయన్ను బదిలీచేయాలని ఆదేశాలు జారీచేసింది. అంతేకాకుండా సాయంత్రం ఐదు గంటల్లోపు ముగ్గురుతో కూడిన జాబితాను అందచేయాలని ఆదేశించింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు ఇంత భారీ ఎత్తున హోంకార్యదర్శులు డిజిపిలను బదిలీచేసిన సంఘటనలు లేవు. జార్ఖండ్; హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ హోంశాఖ కార్యదర్శులను వెంటనే తొలగించాలని, మిజోరమ్, హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి కార్యాలయాలకు అటాచ్ అయి ఉన్న సీనియర్లను కూడా వెంటనే మార్చాలని ఆదేశించింది. ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఇక్బాల్‌సింగ్ చాహల్, మహారాష్ట్రలోని ఇతర మున్సిపల్ కమిషనర్లను కూడా తొలగించింది. 2024 లోక్‌సభ ఎన్నికలకు కేవలం నెలరోజులలోపే ఉన్న సమయంలో ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాలను తక్షణమే అమలుచేయాలని ఆదేశించడం అధికార యంత్రాంగంలోప్రకంపనలు రేపింది. సార్వత్రిక ఎన్నికలో స్వేచ్ఛగా నిష్పాక్షికంగా జరుగుతాయనడానికి నిదర్శనంగా ఎన్నికల కమిషనర్లు సమిష్టి నిర్ణయాలనను >>2



ప్రవీణ్ కుమార్‌కు పార్టీ కండువా కప్పి బిఆర్ఎస్‌లోకి ఆహ్వానించిన కెసిఆర్

## 'కారె'క్కిన ప్రవీణ్

### గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి18:** రిటైర్డ్ ఐపిఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గులాబీ గూటికి చేరారు. సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లోని ఎర్రవెల్లిలో ఉన్న ఫామ్‌హౌస్‌లో మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు సమక్షంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు కెసిఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆర్ఎస్పీతో పాటు బిఎస్పీ రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు, మద్దతుదారులు,అభిమానులు భారీ సంఖ్యలో బిఆర్ఎస్‌లో చేరారు. >>2

## లిక్కర్ స్కాంలో కవితే కీలకం!



### ఆప్ నేతలకు రూ.100 కోట్ల చెల్లింపులో ఆమెది ప్రధాన పాత్ర: ఇడి

### ముగిసిన రెండో రోజు విచారణ

### అక్రమంగా అరెస్టు చేశారంటూ కవిత 'సుప్రీం'లో పిటిషన్

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంకు సంబంధించి కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) అధికారులు సోమవారం ఢిల్లీలో ఒక ప్రకటన విడుదల చేస్తూ సంచలన విషయాలను వెల్లడించారు. ఢిల్లీ లిక్కర్ స్కాంను బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత ఆప్ నేతలతో కలిసి ముందుండి నడిపారని, ఇందులో ఆమె కుట్రదారుగానే కాకుండా లబ్ధిదారుగా కూడా వున్నారని ఈడీ అధికారులు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఆప్ నేతలకు జరిగిన వంద కోట్ల రూపాయల చెల్లింపులో కవితది ప్రధాన పాత్రగా ఈడీ అధికారులు అభివర్ణించారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటి వరకు ఢిల్లీ తెలంగాణ సహా పలు ప్రాంతాలలో 245 చోట్ల సోదాలు చేసినట్లు, 15 మందిని అరెస్టు చేసినట్లు ఈడీ అధికారులు తెలిపారు.


ఢిల్లీ లిక్కర్ స్కాంపై ఈడీ ఎట్టకేలకు అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. ఈ స్కాం రెండేళ్ల క్రితం వెలుగుచూడగా అప్పటి నుంచి మీడియాకు ఎలాంటి అధికార సమాచారం అందించని ఈడీ అధికారులు బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత అరెస్టు తరువాత దీనిపై స్పందించి అప్పటి నుంచి ఇప్పటి వరకు ఏం జరిగిందనే దానిపై వివరాలు వెల్లడించింది. నాటి నుంచి నేటి వరకు ఢిల్లీ, హైదరాబాద్, చెన్నై, ముంబాయితో పాటు ఇంకొన్ని చోట్ల 24 ప్రాంతాలలో సోదాలు చేయగా మొత్తం 128.79 కోట్ల రూపాయలను జప్తుచేయడం జరిగిందని ఈడీ వెల్లడించింది. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, ఆప్‌నేత ఎంపి సంజయ్ సింగ్, విజయ్ నాయర్, రామచంద్రపిళ్లై సహా 15 మందిని అరెస్టు చేశామని ఈడీ పేర్కొంది. ఈ నెల 15వ తేదీన హైదరాబాద్‌లోని కవిత ఇంట్లో సోదాలు చేశామని, సోదాల సందర్భంగా కవిత సోదరుడు మాజీ మంత్రి కెటిఆర్ సహా కొందరు బంధువులు ఆటంకం కలిగించారని ఈడీ వెల్లడించింది. లిక్కర్ స్కాంలో ఆప్ నేతలతో కలిసి కవిత అక్రమాలకు పాల్పడినట్లు విచారణలో తేలిందని, ఇందులో భాగంగా ఆప్ నేతలకు కవిత ఆమె బృందం >>2

ప్రజాభవన్‌లో 'ప్రజావాణి'కి తాత్కాలిక బ్రేక్ 2లో

# మన అప్పు రూ.54 వేల కోట్లు!

### తడిసి మోపెడవుతున్న రాష్ట్ర రుణభారం

## బడ్జెట్ అంచనాలు దాటిన వైనం



**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** తెలంగాణ వార్షిక అప్పు బడ్జెట్ అంచనాలకు మించిపోయింది. ఈ వార్షిక బడ్జెట్‌లో పేర్కొన్న అంచనాల కన్నా జనవరి నాటికే 6.85 శాతం అధికమించాయి. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అంచనా బడ్జెట్‌లో రూ.38,234.94 కోట్ల మేర అప్పులు చేయనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. అయితే ఆర్థిక సంవత్సరాంతానికి మూడు నెలల ముందేన జనవరి నాటికి రూ.40,852.51 కోట్ల చొప్పున రుణాలు సేకరించింది. రిజర్వ్ బ్యాంక్ రికార్డుల ప్రకారం ఈ ఆర్థికం చివరి క్వార్టర్ అయిన జనవరి నుండి మార్చి వరకూ సెక్యూరిటీ బాండ్ల వేలం ద్వారా మరో రూ.13 వేల కోట్లను సమీకరించేందుకు ప్రభుత్వం ఇండెంట్ పెట్టింది. అంటే ఈ ఆర్థికంలో మొత్తం అప్పులు దాదాపు రూ.54 వేల కోట్లకు చేరనున్నాయి. అయితే ఇటీవల అసెంబ్లీ నఆమోదించిన 2024-25 బడ్జెట్‌లో రూ.59,625.21 కోట్ల అప్పులు చేయనున్నట్లు పేర్కొంది. అంటే ఈ ఆర్థిక సంవత్సరంలో చేసే అప్పు కంటే సుమారు రూ.4 వేల కోట్లు అదనం. ఇదే సమయంలో ఈ ఆర్థికంలో జనవరి నాటికి రూ.40,852 కోట్ల మేర ఆర్థిక లోటు, రూ.1,269 కోట్ల రెవెన్యూ లోటు ఉంది. ప్రాథమికంగా రూ.21,749 కోట్ల లోటు ఏర్పడింది. మరోపక్క జనవరి నాటికి ఖజానాకు మొత్తంగా రూ.1,77,742 కోట్ల ఆదాయం సమకూరింది. వార్షిక అంచనా బడ్జెట్ రూ.2,59,861 కోట్లలో ఇది 68.4 శాతంగా ఉంది. పన్నుల రూపంలో రూ.1,10,000 కోట్లకు పైగా రాబడులు రాగా, బడ్జెట్ అంచనాల్లో 72 శాతానికి పైగాఉంది. ఈఏడాది రెవెన్యూ రాబడుల మొత్తం రూ.2,16,566 కోట్లు ఉంటాయని అంచనా వేస్తే జనవరి నాటికి రూ.1,36,859 కోట్లు వచ్చాయి. పన్నుల అంచనా ఆదాయం రూ.1,52,499 కోట్లలో రూ.1,10,442 కోట్లు లభించాయి. వీటిలో ఎక్సైజ్ పన్నుల కింద రూ.17,964 కోట్లు, జీఎస్టీ రూ.37,995 కోట్లు, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల నుండి రూ.11,698 కోట్లు, అమ్మకం పన్నుగా రూ.24,915 కోట్లు వచ్చాయి. అలాగే కేంద్ర పన్నుల్లో వాటాగా రూ.11,290 కోట్లు, ఇతర పన్నుల కింద రూ.6,577 కోట్లు, పన్నేతరాల ద్వారా రూ.20,572 కోట్లు జమ అయ్యాయి. కేంద్రం నుండి వివిధ గ్రాంట్లగా రూ.5,844 కోట్లు వచ్చాయి. మొత్తంగా ఖర్చు రూ.1,72,121 కోట్లలో రెవెన్యూ వ్యయం రూ.1,38,129 కోట్లు, మూలధన వ్యయం రూ.33,991 కోట్లగా ఉంది. అప్పుల్లో వాయిదా, వడ్డీలుగా రూ.19,102 కోట్లు, వేతనాలకు రూ.32,650 కోట్లు, పెన్షన్లకు రూ.14,012 కోట్లు, రాయితీల కోసం రూ.7,621 కోట్లు చొప్పున వ్యయం చేసింది. ఈ పరిస్థితుల్లో బడ్జెట్‌లో ప్రతిపాదించిన దాని కంటే మించి దాదాపు రూ.16 వేల కోట్లకు అప్పులు పెరగడం ఆర్థిక శాఖ అధికారవర్గాల్లో ఆందోళనకు గురి చేస్తోంది.



సోమవారం న్యూఢిల్లీలో రక్షణ సెక్రెటరీ గిరిధర్ అరమణెతో భేటీ అయిన రిపబ్లిక్ ఆఫ్ కొరియా ఎయిర్‌ఫోర్స్ జనరల్ లీ యుంగ్స్

## తెలంగాణ ఇన్‌చార్జ్ గవర్నర్‌గా ఏపి గవర్నర్ అబ్దుల్ నజీర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి18:** తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ తన పదవికి రాజీనామా చేశారు. పుదుచ్చేరి లెఫ్ట్‌నెంట్ గవర్నర్ పదవికి కూడా ఆమె రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపారు. ఈ క్రమంలో తెలంగాణ ఇన్‌చార్జి గవర్నర్‌గా ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు అదనపు బాధ్యతలను కేంద్రం అప్పగించింది.

# తెలంగాణపైనే ఫోకస్

>> మాట్లాడుతున్న మధ్య మధ్యలో మోడీ మోడీ భారత్ మాతాకి జై అంటూ జనాలు నినాదాలు చేశారు. అనంతరం నరేంద్రమోడీ మాట్లాడుతూ తెలంగాణలో బిజెపి క్రమంగా బలపడుతోందని, వికసత్ భారత్ కోసం తెలంగాణ ప్రజలు ఓటు వేయబోతున్నారని, 400 దాటాలి బిజెపికిఓటు వేయాలి. తెలంగాణ ప్రజలు అబ్ కి బార్ చార్ సౌ పార్ అని నినాదిస్తున్నారు. తనకు ప్రతి మహిళా ఒక శక్తి స్వరూపంలా కనిపిస్తోంది. చంద్రయాన్ విజయవంతమైన ప్రాంతాన్ని కూడా శివశక్తి అని పేరు పెట్టుకున్నామన్నారు. శక్తిని వినాశనం చేసేవాళ్లకు శక్తికి పూజ చేసే వాళ్లకు మధ్య పోరాటం జరుగుతోందన్నారు. నేను భారత మాతకు పూజారిని, శివాజీ మైదానంలో రాహుల్ గాంధీ, తన పోరాటం శక్తికి వ్యతిరేకంగా అని చెప్పారు. శక్తిని వినాశనం చేస్తానని ఎవరైనా అంటారా..? శక్తిని ఖతం చేస్తానన్న రాహుల్‌గాంధీ ఛాలెంజ్‌ను తాను స్వీకరిస్తున్నానన్నారు. శక్తి ఆశీర్వాదం ఎవరికి ఉందో జూన్ 4న తెలుస్తుందన్నారు. తెలంగాణ ఆంగ్లేయులు, రజాకార్లతో పోరాడిన నేల. ఆంగ్లేయులు రజాకార్లపై తెలంగాణ సమాజం వీరోచిత పోరాటం చేసిందన్నారు. బిఆర్ఎస్ తెలంగాణ ప్రజలను దోచుకుంది. ఇప్పుడు కాంగ్రెస్ రాష్ట్రాన్ని తన ఎటియంగా మార్చుకుంది. తెలంగాణ డబ్బు ఇప్పుడు ఢిల్లీ చేరుతోంది. ఒక దోపిడిదారు. మరో దోపిడి దారుపై పోరాడలేరని ప్రజలకు తెలుసు. బిఆర్ఎస్ దోపిడిపై కాంగ్రెస్ మౌనం వహిస్తోందన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒకరినొకరు కాపాడుకుంటున్నారన్నారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత బిఆర్ఎస్, కాంగ్రెస్ పని అయిపోతుంది. తెలంగాణ కలలను కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు నాశనం చేశాయి. ముఖ్యంగా ప్రజల భావోద్వేగాలతో బిఆర్ఎస్ చెలగాటం ఆడింది. అధికారంలోకి రాకముందు అనేక మాటలు మాట్లాడిన కాంగ్రెస్ అధికారంలోకివచ్చాక కాళేశ్వరం సహా దేనిపైనా విచారణ చేయడం లేదని అన్నారు. రూ.6400 కోట్లతో రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని పునరుద్దరించామని అన్నారు. పసుపు రైతులకు బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు పట్టించుకోలేదని, క్వింటాళు కు రూ.6 వేల నుంచి రూ.20 వేలకు పెంచామని, ఇక్కడి ప్రభుత్వాలు నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించలేకపోయాయి. మళ్లీ అధికారంలోకి రాగానే వచ్చే పదేళ్ల తెలంగాణ ప్రగతిపై ఫోకస్‌చేస్తామని అన్నారు. తెలంగాణలో రైలు, రోడ్డు మార్గాలను అభివృద్ధి చేస్తామని అన్నారు. మాకు అధికారం కాపాడుకోవడం కన్నా ప్రజల శ్రేయస్సు కోసం నిర్ణయాలు తీసుకోవడమే ముఖ్యమని, తెలంగాణలో బిజెపి అధికారంలో ఉంటే ఈ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందేదన్నారు. కుటుంబ పార్టీలు దేశాన్ని దోచుకునేందుకు రాజకీయాలు చేస్తున్నాయని అన్నారు. నేషనల్ హెరాల్డ్‌కేసులో కాంగ్రెస్ పేరు బయటకు వచ్చింది అది కుటుంబ పార్టీ. ఇప్పుడు ఆ జాబితాలో కుటుంబ పార్టీ బిఆర్ఎస్ చేరింది. కుటుంబ పార్టీ అయిన బిఆర్ఎస్ కాళేశ్వరంలో అవినీతి చేసింది. ఢిల్లీ లిక్కర్ స్కాం విషయంలోనూ బిఆర్ఎస్‌కు చెందిన నాయకులు అవినీతికి పాల్పడ్డారు. నిజాంబాద్ కరీంనగర్ పెద్దపల్లి లోక్‌సభ అభ్యర్థులు బండి సంజయ్ ధర్మపురి అరవింద్, శ్రీనివాస్‌లను గెలిపించాలని పేర్కొన్నారు. అనంతరం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల గడ్డ ఉద్యమాలకు మారుపేరని కరీంనగర్ నిజాంబాద్ పెద్దపల్లి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ ప్రజలు అభివృద్ధిని కోరుతున్నారని ప్రపంచానికి దేశ అభివృద్ధి తెలిపిన ప్రధాని నరేంద్రమోడీ అని పేర్కొన్నారు. దేశంలో ఒక పేదవాడు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనేదే ప్రధాని మోడీ అభిమతమని అన్నారు. సమ్మక్క సారలమ్మ ప్రాంతంలో ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని తెలంగాణ సమాజం అన్ని రంగాల అభివృద్ధిని కోరుతున్నారని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిమయంలో నిండుకపోయి టిఆర్ఎస్ పార్టీనాయకులు ఎంతో దోసుకున్నారని తెలంగాణ దోపిడి గురైందని దళితబంధు గొర్రెల పథకం ఇలా ఎన్నో పథకాలు అవినీతిమయమయ్యాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బిజెపి జాతీయ కార్యదర్శి బండి సంజయ్, రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్,, శాసనసభ పక్షనేత మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు సూర్యనారాయణ, రాకేష్‌రెడ్డి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు మోరపల్లి సత్యనారాయణ, ప్రదీప్ కుమార్, పిట్టల రవీంధర్‌రెడ్డి, బోడిగె శోభ, రవీంధర్‌రెడ్డి, జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జీ భోగ శ్రావణిప్రవీణ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభవన్‌లో 'ప్రజావాణి'కి తాత్కాలిక బ్రేక్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి18:** ప్రజల సమస్యల పరిష్కారానికి హైదరాబాద్‌లో ప్రజాభవన్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఎన్నికల కోడ్ కారణంగా ఈ కార్యక్రమాన్ని అధికారులు రద్దు చేశారు. జూన్ 7 నుంచి తిరిగి యథాతథంగా 'ప్రజావాణి' కొనసాగుతుందని నోడల్ అధికారి తెలిపారు.

**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:18/03/24

DAY - SINGAM SERIES Dr No:231
1st Prize Rs.100000/- 591691
2nd Prize Rs.7000/- 43810
3rd Prize Rs.3500/-
04519 06597 10857 13450 15669
22342 32030 76707 90506 90594
4th Prize Rs.200/-
1033 1795 2094 2112 2468 4358 5539
8366 8976 9509
5th Prize Rs.100/-
1198 2410 3095 3764 6273 7038 8200
8297 8769 9373
6th Prize Rs.50/-
0113 1430 2757 4503 5795 7585 8824
0194 1454 2813 4589 6145 7644 8909
0242 1512 2846 4617 6183 7645 8981
0411 1547 2964 4816 6476 7650 9042
0509 1744 3115 5044 6674 7752 9200
0775 1751 3215 5046 6711 7827 9333
0811 1837 3257 5072 6718 7864 9465
0854 1841 3280 5192 6727 8145 9646
0957 1847 3361 5311 6761 8171 9677
0994 1958 3525 5369 6913 8172 9836
1095 2018 3976 5433 6988 8208
1185 2331 4074 5503 7017 8311
1202 2587 4186 5594 7029 8334
1304 2645 4422 5770 7363 8440
1421 2748 4492 5786 7542 8694

DAY - KUIL SERIES Dr No:231
1st Prize Rs.100000/- 233326
2nd Prize Rs.7000/- 59324
3rd Prize Rs.3500/-
03581 37342 41675 41899 48690
53824 57650 61558 90819 94889
4th Prize Rs.200/-
0801 3704 3891 4495 5093 6224 6236
7485 8862 9296
5th Prize Rs.100/-
0102 2355 2559 3210 4289 7269 8629
8681 9402 9578
6th Prize Rs.50/-
0135 2020 3591 4935 6572 7968 8984
0234 2065 3626 5049 6670 8044 9036
0408 2178 3638 5146 6795 8062 9041
0495 2414 3764 5187 6815 8094 9124
0595 2456 3912 5237 6846 8140 9191
0706 2539 3964 5280 6898 8190 9244
0877 2553 4083 5290 6921 8217 9457
0893 2565 4235 5578 6925 8321 9489
0938 2583 4291 5603 7054 8465 9602
1279 2656 4362 5823 7074 8565 9726
1426 2695 4442 5955 7131 8597
1443 2790 4571 6035 7223 8691
1766 3176 4658 6315 7241 8734
1865 3286 4743 6480 7471 8757
1933 3447 4823 6487 7866 8784

**ROSA DEAR ROYAL MONDAY**
DrawDate on:18/03/24

DAY - ROSA SERIES Dr No:231
1st Prize Rs.100000/- 145839
2nd Prize Rs.7000/- 91866
3rd Prize Rs.3500/-
14777 23130 28626 31285 38602
57268 69447 69900 86277 99045
4th Prize Rs.200/-
0037 0915 1000 4279 4362 4498 5961
6936 9329 9491
5th Prize Rs.100/-
0616 4252 5352 5935 6003 6152 6532
6577 7430 8900
6th Prize Rs.50/-
0019 1045 2411 3781 5167 7599 8595
0207 1092 2444 3921 5516 7623 8600
0252 1141 2496 4145 5542 7671 8719
0348 1173 2747 4175 5865 7678 9203
0420 1263 2816 4301 5910 7830 9273
0501 1508 2843 4310 5923 7839 9631
0534 1555 3019 4314 5934 7905 9666
0546 1573 3121 4438 6336 8048 9764
0623 1588 3249 4511 6362 8274 9796
0644 1635 3306 4705 6596 8370 9837
0771 1729 3394 4843 6705 8399
0879 1841 3407 4913 6956 8477
0923 1900 3510 4945 7015 8513
0962 2094 3638 4947 7162 8573
1042 2373 3755 5067 7426 8591

DAY - DEAR SERIES Dr No:231
1st Prize Rs.100000/- 964232
2nd Prize Rs.7000/- 30363
3rd Prize Rs.3500/-
02129 06608 10470 15620 21882
26979 38795 46193 47681 72634
4th Prize Rs.200/-
0889 1386 4393 4437 6566 7060 8665
9151 9847 9981
5th Prize Rs.100/-
0674 0936 1861 1934 2734 3629 6681
7204 9485 9716
6th Prize Rs.50/-
0009 1394 2677 4703 6920 8241 8999
0029 1602 2914 4923 7076 8351 9163
0053 1676 3166 5094 7148 8358 9234
0290 1677 3259 5136 7174 8490 9442
0314 1694 3267 5438 7565 8507 9461
0403 1784 3296 5475 7566 8509 9572
0561 1806 3370 5479 7761 8595 9589
0651 1830 3413 5513 7790 8620 9633
0789 1841 3669 5548 7831 8632 9705
0808 1953 3710 5999 7869 8640 9746
0896 2180 3764 6421 7961 8663
0912 2213 4023 6546 8123 8756
1087 2249 4030 6811 8127 8758
1256 2586 4211 6861 8137 8814
1319 2668 4427 6917 8215 8931

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:18/03/24

DAY - THANGAM SERIES Dr No:231
1st Prize Rs.100000/- 883736
2nd Prize Rs.7000/- 21870
3rd Prize Rs.3500/-
09355 16051 30174 31374 49325
61048 65944 68666 73371 97180
4th Prize Rs.200/-
3432 3702 3828 5959 6359 6566 6920
7131 7895 8940
5th Prize Rs.100/-
0399 0614 2519 2710 3329 4360 6166
7620 8465 9566
6th Prize Rs.50/-
0065 1542 3112 4872 6188 7949 9349
0317 1696 3127 5072 6321 8033 9498
0361 1739 3196 5119 6415 8076 9505
0411 1793 3441 5168 6697 8181 9603
0812 1835 3480 5207 6974 8312 9770
0936 2240 3553 5389 7130 8412 9774
0980 2344 3658 5402 7320 8758 9897
0988 2399 4058 5433 7326 8892 9900
0997 2442 4133 5629 7427 8915 9934
1069 2458 4359 5827 7458 9013 9935
1280 2847 4375 5828 7516 9047
1292 2879 4530 5866 7591 9167
1315 2944 4539 6062 7630 9179
1417 2963 4811 6151 7887 9229
1442 3088 4849 6158 7937 9262

DAY - VAIRAM SERIES Dr No:90
1st Prize Rs.50000/- 672971
2nd Prize Rs.7000/- 27607
3rd Prize Rs.3500/-
16163 19902 20252 20470 22258
35482 38483 69677 96769 99592
4th Prize Rs.200/-
0724 4151 5167 5580 5755 6025 6675
6730 8705 8957
5th Prize Rs.100/-
1319 1367 1696 2051 2777 3893 4081
4820 6622 9761
6th Prize Rs.50/-
0154 1847 3521 5544 6596 7929 9084
0304 1881 3541 5655 6655 7975 9123
0335 2012 3680 5705 6692 8130 9287
0358 2260 3874 5712 6733 8346 9505
0500 2353 4064 5761 6835 8497 9525
0803 2599 4100 5779 6893 8543 9649
0855 2718 4188 5781 7063 8584 9753
0886 2783 4306 5866 7101 8605 9797
1002 3025 4449 6038 7245 8606 9897
1160 3052 4620 6117 7312 8644 9976
1175 3196 4625 6236 7342 8667
1197 3207 4737 6277 7621 8752
1361 3284 4767 6441 7632 8768
1440 3330 4917 6518 7747 8846
1813 3346 5362 6588 7815 8940

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:18/03/24

DAY - NALLANERAM SERIES Dr No:231
1st Prize Rs.50000/- 523212
2nd Prize Rs.7000/- 21576
3rd Prize Rs.3500/-
06424 21651 25154 40597 44879
47034 49928 55389 75311 99326
4th Prize Rs.200/-
0644 0962 1711 2014 2124 6255 6627
6965 8196 8515
5th Prize Rs.100/-
0275 0737 0919 2193 4325 4947 5328
7820 8478 9486
6th Prize Rs.50/-
0180 2041 3146 4602 5739 7590 9276
0283 2044 3197 4964 5742 7712 9303
0328 2266 3253 4994 5779 7726 9338
0385 2298 3610 5025 5856 7840 9607
0389 2319 3632 5084 5981 7981 9624
0423 2343 3674 5096 6147 8246 9704
0614 2386 3752 5123 6254 8338 9741
0748 2616 3795 5166 6697 8810 9843
0893 2682 3827 5194 6756 8986 9972
1117 2733 3857 5278 6798 9001 9980
1185 2748 3941 5380 6903 9007
1195 2946 3976 5408 6937 9103
1468 2986 4400 5536 7106 9165
1814 2987 4529 5546 7257 9260
1815 3097 4586 5553 7427 9265

DAY - MANI SERIES Dr No:90
1st Prize Rs.50000/- 315799
2nd Prize Rs.7000/- 76768
3rd Prize Rs.3500/-
07268 13301 20298 22358 23732
28401 34697 68646 78651 89366
4th Prize Rs.200/-
1565 2669 2766 3702 4592 5249 6317
7291 7477 7534
5th Prize Rs.100/-
1060 1500 1806 2989 4186 6109 6828
8186 8644 8877
6th Prize Rs.50/-
0230 2106 3320 5004 6921 8301 9314
0279 2192 3323 5284 6994 8430 9327
0364 2234 3512 5368 7093 8497 9328
0462 2399 3569 5633 7108 8517 9458
0484 2531 3685 5753 7283 8565 9502
0608 2574 3900 5869 7789 8703 9567
0868 2675 4070 5955 7798 8739 9572
0961 2677 4164 6198 7813 8744 9657
1016 2754 4228 6343 7862 8773 9865
1386 2856 4272 6516 7866 8857 9888
1423 2884 4445 6517 7876 8898
1602 2919 4661 6525 8112 9044
1799 3039 4799 6552 8157 9091
1832 3207 4803 6791 8238 9158
1871 3258 4997 6835 8262 9303

**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:18/03/24

DAY - KUMARAN SERIES Dr No:231
1st Prize Rs.50000/- 723934
2nd Prize Rs.7000/- 48709
3rd Prize Rs.3500/-
03257 09531 34339 53887 60554
64691 86961 88870 90471 98343
4th Prize Rs.200/-
1844 2151 4010 4845 5317 5769 6262
6993 9138 9281
5th Prize Rs.100/-
0431 0526 0776 2946 3583 3960 6493
7296 8891 9652
6th Prize Rs.50/-
0084 0997 2749 4114 6099 7696 8893
0085 1053 2784 4261 6227 7709 9168
0089 1223 2818 4487 6338 7786 9242
0156 1243 3060 4546 6476 7919 9465
0238 1697 3077 4863 6882 8076 9502
0252 1727 3144 4870 6922 8077 9556
0323 1763 3429 5045 6997 8079 9778
0599 1934 3445 5476 7056 8112 9934
0631 2075 3630 5492 7216 8124 9953
0712 2103 3663 5530 7280 8132 9977
0730 2107 3722 5563 7375 8430
0810 2333 3796 5672 7541 8528
0829 2414 3908 5849 7583 8562
0873 2544 4068 5869 7586 8710
0979 2608 4110 5888 7599 8788

DAY - VISHNU SERIES Dr No:231
1st Prize Rs.50000/- 156107
2nd Prize Rs.7000/- 34982
3rd Prize Rs.3500/-
22793 28315 34989 43840 45231
67922 79543 80495 86184 86455
4th Prize Rs.200/-
0730 0901 0946 2678 2745 4476 4781
6137 8629 8896
5th Prize Rs.100/-
0873 1127 1782 2756 3443 6234 6898
7724 8152 9820
6th Prize Rs.50/-
0048 1281 2894 4797 6996 8208 9301
0050 1300 2942 5008 7170 8295 9302
0091 1453 3069 5155 7195 8317 9322
0128 1577 3262 5163 7291 8368 9371
0400 1659 3335 5298 7351 8377 9414
0411 1869 3589 5361 7417 8400 9590
0710 2132 3667 5399 7490 8451 9647
0713 2140 3779 5742 7630 8452 9656
0766 2380 3859 5918 7645 8497 9680
1037 2414 3927 5964 7772 8678 9915
1111 2437 4161 6043 7829 8788
1113 2443 4325 6463 8050 9032
1131 2534 4399 6556 8053 9089
1199 2537 4562 6628 8092 9194
1215 2539 4670 6835 8130 9287

**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:18/03/24

DAY - SWARNALAXMI SERIES Dr No:231
1st Prize Rs.50000/- 449476
2nd Prize Rs.7000/- 84728
3rd Prize Rs.3500/-
16377 16884 27900 38387 38964
49818 51361 62477 73888 95446
4th Prize Rs.200/-
2831 2929 5535 6382 7075 7118 7152
7273 7952 8954
5th Prize Rs.100/-
0261 0751 1047 1647 2111 3022 4246
5829 8671 9752
6th Prize Rs.50/-
0165 2086 3466 4306 5683 7033 8578
0294 2160 3510 4434 5697 7045 8644
0864 2361 3605 4479 5741 7091 8712
0951 2372 3697 4709 5812 7124 8731
1022 2379 3746 4751 5865 7308 8955
1049 2518 3786 4767 5902 7487 9165
1100 2726 3908 4796 6003 7610 9166
1148 2926 3997 4886 6310 7701 9815
1450 3014 4019 4937 6515 7760 9894
1574 3057 4039 5015 6544 7954 9933
1632 3064 4052 5116 6648 8041
1723 3076 4090 5246 6771 8116
1882 3098 4103 5265 6798 8363
1898 3337 4181 5309 6807 8497
2084 3351 4183 5598 6940 8537

DAY - LION SERIES Dr No:90
1st Prize Rs.50000/- 761970
2nd Prize Rs.7000/- 59296
3rd Prize Rs.3500/-
15607 27185 37324 48744 59842
61575 72540 83638 94452 94967
4th Prize Rs.200/-
2331 3004 4627 5111 6326 6523 7307
7624 7673 7898
5th Prize Rs.100/-
3138 3177 4043 4322 6147 7967 8721
8790 9304 9785
6th Prize Rs.50/-
0083 0947 3015 4612 6267 7448 8637
0119 1055 3219 4620 6287 7506 8675
0122 1121 3416 4649 6339 7558 8783
0194 1710 3429 5171 6426 7560 8829
0244 1746 3462 5278 6468 7722 9027
0353 1856 3660 5280 6579 7883 9548
0432 1874 3669 5306 6770 7993 9610
0516 1877 3707 5514 6828 8017 9806
0529 1962 3935 5664 6856 8033 9946
0573 2101 3953 5825 7050 8069 9970
0640 2348 4113 5897 7110 8139
0686 2384 4300 5903 7127 8169
0715 2686 4381 5983 7142 8435
0731 2955 4438 6192 7221 8437
0828 2997 4540 6237 7413 8442

# లిక్కర్ స్కాంలో కవితే కీలకం!

>> వంద కోట్ల రూపాయలను చెల్లించినట్లు ఈడీ పేర్కొంది. ఢిల్లీ సిఎం అరవింద్ కే జ్రీవాల్, నాటి ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాతో కలిసి కవిత ఈ కుట్రకు పాల్పడినట్లు ఈడీ వెల్లడించింది. 2021..2022లో మద్యం కుంభకోణం జరిగిందని, మద్యం పాలసీని నిబంధనలకు విరుద్ధంగా రూపొందించారని, హోల్‌సేల్ డీలర్ల నుంచి వచ్చిన డబ్బులను కవిత సహా ఆప్ నేతలు వాటాలుగా పంచుకున్నారని ఈడీ వె ల్లడించింది. ఇక ఈ కేసులో కవిత ఆప్ నేతలకు వంద కోట్ల రూపాయల లంచం ఇచ్చి 192.80 కోట్ల రూపాయలను అక్రమంగా సంపాదించారని, దీనికి సంబంధించి న సాక్షాలు, ఆధారాలు కూడా తమ వద్ద వున్నాయని ఈడీ పేర్కొంది. ఈ కేసులో ఒక నేరాభియోగ పత్రంతో పాటు ఐదు అనుబంధ పత్రాలను కోర్టులో దాఖలు చేసి నట్లు ఈడీ పేర్కొంది. ఈ కేసులో తాను అమాయకురాలిన ని, తనను కావాలనే అరెస్టు చేశారని, ఇందులో రాజకీయ కుట్ర వుందని కవిత చెబుతున్నదాంట్లో ఎలాంటి వాస్తవాలు లేవని, ఇందులో ఆమె ముమ్మాటికి నిందితురాలేనని ఈడీ వెల్లడించింది. ఈ కేసులో కవిత పాత్రపై సాక్షాలు, ఆధారాలు వున్నాయని, వీటిని ఇప్పటికే కో ర్టుకు అందించడం జరిగిందని ఈడీ తెలిపింది.

**అక్రమంగా అరెస్టు చేశారని సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన కవిత**

ఇదిలావుండగా లిక్కర్ స్కాంలో అరెస్టయిన కవిత సోమవారం నాడు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో ఈడీ అధికారులు తనను అక్రమంగా అ రెస్టు చేశారని, సుప్రీం కోర్టులో తన పిటిషన్ విచారణలో వుండగానే ఎలా అరెస్టు చేస్తారని కవిత ప్రశ్నించారు. గతంలో విచారణ సందర్భంగా తనకు సమన్లు జారీ చే యబోమని కోర్టుకు తెలిపిన ఈడీ అధికారులు దానిని ఉల్లంఘించి అరెస్టు చేశారని, ఇది చట్ట ఉల్లంఘనగా ఆమె అభవర్ణించారు. ఈ విషయంలో కోర్టు ఉల్లంఘనకు పాల్పడిన ఈడీ అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, తనకు న్యాయం చేయాలని కవిత కోరారు. కవిత తరపున ఆమె న్యాయవాది ఆన్‌లైన్‌లో ఈ పిటిషన్ దాఖలు చేశారు.

**ముగిసిన కవిత రెండవ రోజు విచారణ**

ఇదిలావుండగా ఢిల్లీ లిక్కర్ స్కాంకు సంబంధించి ఈడీ కస్టడీలో వున్న బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితను ఈడీ అధికారులు వరుసగా రెండవ రోజూ ఏడు గంటల పాటు విచారించారు. ఢిల్లీలోని ఈడీ ప్రధాన కార్యాలయంలో ఈ విచారణ జరిగింది. విచారణ సందర్భంగా లిక్కర్ స్కాంకు సంబంధించిన అనేక ప్రశ్నలను ఈడీ అధికారులు కవితను అడిగారని సమాచారం. దీంతో పాటు కవిత అక్రమంగా సంపాదించిన ఆస్తుల చిట్టాను ముందుంచి ఇవి ఎలా వచ్చాయని ప్రశ్నించినట్లు తెలిసింది. ఈడీ అధికారుల ప్రశ్నల్లో కొన్నింటికి సమాధానాలు తెలిసిన కవిత మరికొన్నింటికి దాటవేసినట్లుగా సమాచారం. విచారణ తరువాత కవిత సాయంత్రం ఆరు గంటల నుంచి ఏడు గ ంటల మధ్య న్యాయవాదులు, కుటుంబ సభ్యులతో ములాఖత్‌కు అవకాశం ఇచ్చారు. ఈ ములాఖత్‌లో కెటిఆర్, హరీష్ రావు తదితరులు కవితతో మాట్లాడారు. కాగా కవిత విచారణ మంగళవారం కూడా జరగనుంది.

మరోవైపు లిక్కర్ స్కాంలో అరెస్టయి 2023 ఫిబ్రవరి నుంచి తీహార్ జైల్లో వున్న ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను సిబి ఐ సోమవారం వ్యతిరేకించింది. దీనికి సంబంధించి సిబిఐ అధికారులు సోమవారం ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలు చేస్తూ ఈ కేసులో మరిన్ని అరె స్టులు జరగాల్సి వుందని, ఈ క్రమంలో సిసోడియాకు బెయిల్ ఇవ్వడం సరైంది కాదని కోర్టును కోరింది.



బిల్డింగ్ కూలిన బాధితులను కోల్‌కతాలోని ఓ ఆసుపత్రిలో సోమవారం పరామర్శిస్తున్న సిఎం మమత

# గవర్నర్ తమిళిసై రాజీనామా

>> ముర్ముకు పంపించారు. ఆమె రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించినట్లు సమాచారం. ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో తమిళనాడు నుంచి బిజెపి తరఫున ఆమె బరిలోకి దిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గవర్నర్ పదవి చేపట్టక ముందు తమిళనాడు బిజెపి ఆధ్యక్షురాలిగా ఆమె వ్యవహరించిన విషయం తెలిసిందే. తెలంగాణ గవర్నర్ పదవికి రాజీనామా చేయడంపై తమిళిసై సౌందరరాజన్ స్పందించారు. 'ప్రజా సేవ కోసం తిరిగి వెళ్తున్నా.... తెలంగాణ ప్రజలందరికీ ధన్యవాదాలు. నేను ఎప్పటికీ మీ సోదరినే... నాపై చూపిన ప్రేమాభిమానాలకు ధన్యవాదాలు. తెలంగాణను వదిలి వెళుతున్నందుకు చాలా బాధగా ఉంది. ఈ ప్రాంత ప్రజలను ఎన్నటికీ మరువను' అని తెలిపారు. సోమవారం మధ్యాహ్నం ఆమె శంషాబాద్ విమానాశ్రయం నుంచి చెన్నైకి బయలుదేరారు. తమిళనాడులోని చెన్నై సెంట్రల్ లలేదా తూత్తుకుడి ఎంపీ స్థానం నుంచి తమిళిసై పోటీ చేసే అవకాశం ఉంది. లేదంటే పుదుచ్చేరి ఎంపీ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. ఆమె ఎక్కడ్నుంచి పోటీ చేస్తారనే అంశానికి త్వరలోనే తెరపడనుంది. తమిళిసై 20 ఏళ్లకు పైగా రాజకీయాల్లో చురుకుగా ఉన్నారు. బిజెపిలో ఆమె క్రియాశీలకంగా పనిచేశారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో దక్షిణ చెన్నై పార్లమెంట్ స్థానం నుంచి ఆమె పోటీ చేసి ఓడిపోయారు. 2006లో రాధాపురం నియోజకవర్గంలో 2011లో వెలచ్చేరి, 2016లో విరుగంపాక్కం నియోజకవర్గంలో పోటీ చేశారు. కానీ ఆమె ఓడిపోయారు.

# 'కారె'క్కిన ప్రవీణ్

>> ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, మర్రి జనార్దన్‌రెడ్డి, గువ్వల బాలరాజు, బాల్క సుమన్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. అంతకు ముందు తెలంగాణ భవన్‌లో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి నివాళులు అర్పించిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్... గజ్వేల్‌లోని మాజీ సిఎం కెసిఆర్ ఫామ్‌హౌస్‌కు ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ విశాల ప్రయోజనాల కోసం బిఆర్ఎస్‌లో చేరుతున్నానని పేర్కొన్నారు. కాంగ్రెస్ గేట్లు తెరిస్తే వెళ్లిన గొర్రెల్లాగా వచ్చిన వ్యక్తిని కాదని పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. నిజాయితీకి కట్టుబడి ఉన్నా, ఓవైపు మంచివాడు అంటూ నన్ను సిఎం రేవంత్‌రెడ్డి విమర్శిస్తున్నారు. స్వార్థం కోసం ఎన్ని కోట్లు తీసుకొని వెళ్తున్నావు అంటూ సోషల్ మీడియాలో అడుగుతున్నారు. డబ్బుకోసం ఆశపడాఇన వాడిని అయితే కాంగ్రెస్‌లో చేరుతా.. బిఆర్ఎస్‌లో కాదు. టిఎస్‌పిఎస్సీ చైర్మన్ ఆఫర్ ఇస్తే.... తిరస్కరించా. నా గుండెల్లో ఎప్పుడూ బహుజనవాదం ఉంటుందన్నారు. నేనెప్పుడూ బహుజనుల సంక్షేమం కోసమే పోరాడుతా, రేవంత్‌రెడ్డే కాదు... నేను కూడా పాలమూరు బిడ్డనే' అని ప్రవీణ్‌కుమార్ అన్నారు. బలమైన తెలంగాణ వాదానికి బహుజన వాదం కలిస్తే బాగుంటుందని పొత్తు కుదుర్చుకున్నామన్నారు. పొత్తు రద్దు చేసుకోమని నా మీద వత్తిడి తెచ్చింది బహన్ మాయావతిగారు... నాకు ఇష్టం లేదు. కెసిఆర్ మాదిరి ప్రవీణ్‌కుమార్ కూడా మడమ తిప్పడు.. మాట ఇస్తే మాటకు కట్టుబడి ఉండాలి బిఆర్ఎస్ పార్టీలో జాయిన్ అవ్వడానికి నిర్ణయం తీసుకున్నానని పేర్కొన్నారు.

**రేవంత్‌రెడ్డీ... నేనూ పాలమూరు బిడ్డనే..**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు తానూ పాలమూరు బిడ్డనేని.. తనకు వార్నింగ్‌లు ఇవ్వడం మానుకోవాలని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. నీది పాలమూరే...నాది పాలమూరే అనుకుంటూనే సిఎం రేవంత్‌రెడ్డి నన్ను బెదిరించే ప్రయత్నం చేస్తున్నారు. నాకు వార్నింగ్ ఇవ్వడం మానుకో అని వ్యాఖ్యానించారు. నేను గొర్రెల మందలో ఒక గొర్రెను కాలేను. మా కార్యకర్తలు ఆర్థికంగా పేదలు కావచ్చు. కానీ సైద్ధాంతికంగా పేదలు కాదు, నలమూలలు తిరిగి బహుజన వాదాన్ని ప్రచారం చేస్తాం' అని స్పష్టం చేశారు.

# రోడ్‌షోలపై ఆంక్షలు

>> సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నిక కోసం 500 బీయులు, 500 వీవీ ప్యాట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సీఈవో వెల్లడించిన ప్రకారం... తెలంగాణలో మొత్తం ఓటర్లు 3 కోట్ల 30లక్షల 88 ఓట్లు ఉన్నాయి. ఇందులో పురుష ఓటర్లు కోటీ 64లక్షల 10వేల 227 మంది, మహిళా ఓటర్లు కోటీ 65లక్షల 87వేల 134 మంది ఉన్నారు. ట్రాన్స్‌జెండర్లు 2వేల 727 మంది ఉన్నారు. మొత్తంగా పురుష ఓటర్ల కన్నా మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. జెండర్ రేషియో 1011గా నమోదైంది. ఈసారి ఎన్నికల్లో 8లక్షల మంది కొత్త ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. రాష్ట్రంలో 85 ఏళ్లు దాటిన లక్షా 94వేల 82 మంది ఓటర్లు ఉన్నారు. దివ్యాంగ ఓటర్లు 5లక్షల 26వేల 340 మంది ఉన్నారు. పోస్టల్ ఓటింగ్‌ను ఈసారి కొత్త సాఫ్ట్‌వేర్‌తో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 18 నుంచి 19 ఏళ్ల వయస్సు ఉన్న యువ ఓటర్లు 8లక్షల 67వేల 717 మంది ఉన్నారు. రాష్ట్రంలో మొత్తం 17 లోక్‌సభ స్థానాలు ఉండగా, అందులో ఎస్సీ స్థానాలు మూడు, ఎస్టీ స్థానాలు రెండు ఉన్నాయి. మహబూబాబాద్‌లో అత్యల్పంగా 14లక్షల 23వేల 319 మంది ఓటర్లు ఉండగా, మల్కాజగిరిలో అత్యధికంగా 31లక్షల 49వేల 416 మంది ఓటర్లు ఉన్నారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ ప్రకారమే ఎలక్షన్ జరుగుతుందని, అంతరాయం ఏమీ లేదని సీఈవో తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత 7లక్షల ఓటర్ కరెక్షన్లను పూర్తి చేశామన్నారు.

## వారం - వర్జ్యం

తేది: 19-03-2024, మంగళవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్ల పక్షం
దశమి రా 12:02, పునర్వసు రా 8:09,
వ,ఉ 07:10 -7:54,2)తె 4:59-6:44,
దు:ఉ 08:46 - 09:34, 2)రా 11:16-12:04,
శుభసమయం ఉ.7:00-7:50,
రాహుకాలం - మ . 03:00-4:30 వరకు.

## వార్తాఫలం

**మేషం:** ప్రముఖుల నుంచి కీలక సమాచారం అందుతుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారం బాగుంటుంది.

**వృషభ:** నిరుద్యోగులకు ఉద్యోగ లాభం వుండవచ్చు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**మిథునం:** మానసిక ప్రశాంతత పొందుతారు. ఆరోగ్య, వాహనాల, విషయంలో నిర్లక్ష్యం తగదు.

**కర్కాటకం:** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. రాజకీయ పైరవీలు లాభిస్తాయి.

**సింహం:** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. విద్య, ఉద్యోగ అవకాశాలు ఉంటాయి.

**కన్య:** పనులు సాఫీగా సాగుతాయి. ఆప్తుల నుంచి ఆహ్వానాలు అందుతాయి.

**తుల :** విద్య, ఉద్యోగావకాశాలు వుంటాయి. ఊరు మరే ప్రయత్నం కలిసి వస్తుంది .

**వృశ్చికం:** వివాహ, ఉద్యోగ ప్రయత్నాలు సాగిస్తారు. నూతన వస్తు, వస్త్ర కొనుగోలు.

**ధనుస్సు:** పాత మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. పనులు నిదానం పూర్తి చేస్తారు.

**మకరం :** దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**కుంభం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. నూతన పెట్టుబడులు లాభిస్తాయి.

**మీనం:** గృహ నిర్మాణ ఆలోచనలు సాగిస్తారు. నూతన వ్యాపారాలు కలిసి వస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్

# ఇసి కొరడా

>> అమలుచేస్తున్నారు. కేవలం సార్వత్రిక ఎన్నికలే కాకుండా 13 రాష్ట్రాల్లోని 26 స్థానాల్లోకూడా ఈ ఉప ఎన్నికలకు ఈనిబంధనలు వర్తిస్తాయి. ఇపుడు తొలతగించిన అధికారులు అందరూ కూడా తమతమ శాఖలతోపాటు ముఖ్యమంత్రి కార్యాలయం విధులు కూడా నిర్వహిస్తున్నారు. దీనివల్ల శాంతిభద్రతల పరంగా కొంత రాజీపడే అవకాశాలున్నందున వీరిని వెంటనే తొలగించాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఉత్తరప్రదేశ్‌లో సంజయ్ ప్రసాద్ అనే సీనియర్ అధికారి ఆత్యనాథ్‌కు కార్యదర్శిగా ఉన్నారు. అదనంగా హోంశాఖను ఇచ్చారు. బెంగాల్‌లోని అధికారంలో ఉన్న తృణమూల్ ఈ క్రమశిక్షణ చర్యలపై ఇంకా స్పందించలేదు. మమతాకి అత్యంత సన్నిహితంగా డిజిపిరాజీవ్‌మాలిక్ ఉంటున్నందువల్లనే ఆయన్ను తొలగించారని చెపుతున్నారు. ఎన్నికల వేళ తరచూ బెంగాల్‌లో హింసాత్మక సంఘటనలు చోటుచేసుకోవడం అనేది మామూలే. గత ఏడాది జూన్‌నెలలోకూడా 12 మంది ఈ హిం సలో చనిపోయారు. ఆసమయంలో రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు జరుగుతున్నాయి. అన్ని రాజకీయ పార్టీలపైనే దృష్టిపెట్టామని, హింసత్మక సంఘటనలు జరిగితే ఉపేక్షించబోమని సిఇసి రాజీవ్‌కుమార్ హెచ్చరించారు.

# నంబర్లూ చెప్పాలి

>> దేన్నీ అణచివేయకూడదనే ఉద్దేశంతోనే అన్ని వివరాలను ఇవ్వాలని మేంతీర్పు చెప్పాం. ఏ దాత ఏ పార్టీకి ఎంత ఇచ్చారనే విషయాన్ని తెలియచేసే యూనిక్ నంబర్లతో పాటు అన్నివివరాలను ఎస్‌బిఐఇసికి ఇవ్వాల్సిందే. ఇందులో ఎలాంటి సందేహాలకు ఇక తావులేదు' అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టంచేసింది. ఎన్నికల బాండ్లకు సంబంధించిన పూర్తి వివరాలను ఇసికి ఇచ్చేశామని చెబుతూ మార్చి21 గురువారం సాయంత్రం 5 గంటల్లోగా సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేయాలని ఎస్‌బిఐ చైర్మన్‌ను ధర్మాసనం ఆదేశించింది. వివరాలు అందిన వెంటనే వాటిని ఎన్నికల సంఘం తమ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేసింది. ఎన్నికల బాండ్లనురద్దు చేస్తూ ఫిబ్రవరిలో సుప్రీం సంచలన తీర్పు వెలువరించిన విషయం విదితమే. ఐదేళ్లలో జారీచేసిన బాండ్ల వివరాలను ఈసీకి అందించాలనిఎస్‌బిఐని ఆదేశించింది. ఆ సమాచారాన్ని ఎన్నికల సంఘానికి సమర్పించిన బ్యాంకు, బాండ్ల ఆల్ఫా న్యూమరిక్ నంబర్లను మాత్రం బయటపెట్టలేదు. ఏ వ్యక్తి/సంస్థ బాండ్లను ఏ పార్టీకి విరాళంగా ఇచ్చారని తెలిపే ఈ నంబర్లు లేకపోవడంపై సుప్రీంకోర్టులో మరో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం బ్యాంకు తీరుపై అసహనం వ్యక్తం చేసింది.

# కృష్ణా బేసిన్ అవసరాలు తీర్చాకే నీరు తరలించాలి




సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న మాజీమంత్రి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డి.కె సమరసింహారెడ్డి తదితరులు

## తెలంగాణకు అన్యాయం చేసిన బ్రిజెష్‌కుమార్ ట్రిబ్యునల్

### మాజీమంత్రి డికె సమరసింహారెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి


**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** కృష్ణా బేసిన్ అవసరాలు పూర్తిగా తీర్చిన తరువాతనే ఇతర నదీబేసిన్‌లోని ప్రజల అవసరాలు తీర్చాలని బ్రిజెష్‌కుమార్ ట్రిబ్యునల్ నిర్ణయాల వల్ల తెలంగాణకు అన్యాయం చేసి పెన్నా బేసిన్‌లోని ఇతర రాష్ట్రాలకు లాభం చేస్తున్నారని మాజీ మంత్రి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డి.కె సమర సింహారెడ్డి ఆరోపించారు. సోమవారం గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ గత పదేళ్ల కెసిఆర్ పాలనలో కృష్ణానదిపై పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను నిర్మించకపోవడంతో ఈరోజు అత్యంత తక్కువ వాటా పొందిన తెలంగాణ ఎక్కువ నీటిని వాడుకొందని కృష్ణా రివర్‌బేసిన్ యాజమాన్యం ఆరోపణలు చేసే పరిస్థితి తలెత్తినదని సమరసింహారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. హంద్రీనీవాకు నీళ్లు తీసుకొని పోతామని పెన్నా ఉపనది కుందూరుకు కృష్ణానది మళ్ళించినారని అక్కడితో ఆగకుండా సోమశిలప్రాజెక్టు ఎత్తుపెంచారని ఆయన అన్నారు. వంద టిఎంసిల కృష్ణానది జలాలు పెన్నాబేసిన్‌లోని కందలేరు చేరుతున్నదని ఇక్కడి ప్రజలు తాగునీటి అవసరాల కోసం తీసున్న నీటిని ఎక్కువగా వాడినారని అనడం భావ్యం కాదని అన్నారు. జూరాల ప్రాజెక్టు ద్వారా 17.84టిఎంసిల నీటిని ఉపయోగించి లక్షా 85వేల ఎకరాలు సాగు చేయాల్సి ఉండగా ఇప్పటికి లక్షా ఐదువేల ఎకరాలకు మించి నీరు రావడంలేదని ఖమ్మం, నల్లగొండ, హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ ప్రజల దాహార్తి కోసమే మిగితా ఆయకట్టుకు నీరు ఇచ్చుకోలేక పోతున్నామని ఇలాంటి పరిస్థితిని కృష్ణారివర్‌బోర్డు పరిగణలోకి తీసుకోకుండా ఏకపక్షంగా తెలంగాణ కృష్ణానదినీటిని అధికంగా వాడుకొందని అనడం ఖండిస్తున్నామని అన్నారు. కృష్ణానదిపై పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవ తీసుకొని తర్వగా పూర్తిచేయాలని తెలంగాణకు నదిపరివాహక ప్రాంతంకు ఉండే హక్కును వినియోగించుకొనేలా కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటుకు డిమాండ్ చేయాలని ఆయన కోరారు.

బ్రిజెష్‌కుమార్ ట్రిబ్యునల్ చూపిన 811టిఎంసిలలో 64శాతం నీళ్లు తెలంగాణకు వాటా దక్కాలని ఆయన కోరారు. తెలంగాణ వాళ్లు ఎక్కువ నీళ్లు వాడుకున్నారని కేంద్రజలసంఘం, కేంద్రజలశక్తీ మంత్రిత్వశాఖ, కెఆర్ఎంబి ఆరోపణలు బాధకరమని వెంటనే వాటిని వాపస్ తీసుకోవాలని సహజ న్యాయసూత్రాలకు అనుగుణంగా నీటి పంపాకాలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. 1990లో పెన్నాబేసిన్‌కు నీళ్ళ తరలించేందుకు దోహదపడిన 29 అధికారులను రెవెన్యూమినిస్టర్‌గా నేను సస్పెండ్ చేశానని ఉమ్మడి రాష్ట్రంలోనే తెలంగాణ హక్కుల పరిరక్షణకు పూనుకన్నానని ఇప్పుడు కృష్ణానది జలాల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాశ్వతంగా నీటిహక్కులు పొందేందుకు చర్యలుచేపట్టి భవిష్యత్ తరాలకు న్యాయం చేయాలని ఆయన సూచించారు.

వందరోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేయాల్సి నదానికంటే ఎక్కువ పనులు చేశారని కీర్తించారు. ఆర్థిక సంక్షోభంలో ఉన్నరాష్ట్రంలో క్రమశిక్షణగా వ్యవహరిస్తూ ప్రజాసంక్షేమం, అభివృద్దిని సమానంగా పరిగెత్తిస్తున్నారని చెప్పారు. అఖిలభారత కిసాన్‌సెల్ ఉపాధ్యక్షుడు కోండరెడ్డి మాట్లాడుతూ 2014నుంచి కృష్ణానది కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం జరుగుతోందని దీనికి గత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కారణమని ఆరోపించారు. రాజోలిబండనుంచి పాదయాత్ర చేసిన కెసిఆర్ ఆ సమస్యను పరిష్కరించడానికి ముఖ్యమంత్రిగా కనీస చొరవచూపలేదని దుయ్యబట్టారు. బ్రిజెష్‌కుమార్ కుమార్ ట్రిబ్యునల్ నిర్ణయాలు సరిగాలేవని ఆనాటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి వాటిని ప్రశ్నించాలని కోరామని ఆయన స్పందించకపోతే తెలంగాణ, ఆంధ్ర, రాయలసీమరైతాంగ ప్రయోజనం కోసం మేం ఆయన పై పోరాటం చేశామని కోదండరెడ్డి గతాన్ని నెమరేసుకున్నారు. కృష్ణా రివర్ బోర్డు సి డబ్ల్యుసి తెలంగాణ కృష్ణానది నీటిని అధికంగా వాడుకొందని చెప్పడం దారుణమని అన్నారు. మొదటి బచావత్ ట్రిబ్యునల్ న్యాయంగా నీళ్లను పంచిందని, బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ వచ్చాకే తెలంగాణకు అన్యాయం జరిగేలా నీటి వాటాలు పంపకం చేశారని దుయ్యబట్టారు. కృష్ణా నది మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రవ హిస్తున్నా నీటి కష్టాలు తప్పడంలేదని ఆయన అన్నారు.

# సినీపరిశ్రమలో 24 విభాగాల వారి సంక్షేమానికి సమగ్ర ప్రణాళిక

### సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



సోమవారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఎఫ్‌డిసి చైర్మన్‌గా నియామకమైన గిరిధర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన దృశ్యం

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** సినీ పరిశ్రమలోని 24 విభాగాల్లో పనిచేసే ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం సమగ్ర ప్రణాళిక తయారుచేసి కళారంగాలన్నింటిని అభివృద్ధి పరుచుకుం దామని రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియామకమైన గిరిధర్‌రెడ్డి సోమవారం రోడ్లు భవనాలు, సినిమా టోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సినిమా స్థాయిని పెంచడానికి వీలుగా మౌలికవసతుల కల్పన చేస్తామని అయితే సినిమాలు కూడా వాస్తవాలకు అద్దం పట్టేలా, శాస్త్రీయ భావాలు పెంచేరీతిలో సందేశాత్మకమైనవి ప్రజలలో చైతన్యం నింపేవి బాధ్యతయుతంగా నిర్మించాలని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. పరిశ్రమలో ప్రతి ఒక్కరికి సంక్షేమ కార్యక్రమాలు అందేలా చేద్దామని ఆయన తెలిపారు. ఎఫ్‌డిసి చైర్మన్ గిరధర్‌రెడ్డి మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో కళామతల్లికి సేవలు చేస్తూ పరిశ్రమ అభివృద్ధికి కృషిచేస్తానని అన్నారు. సినిమా రంగంలోని అన్ని విభాగాలతో సమావేశాలు ఏర్పాటుచేసి తెలంగాణలో సినిమా రంగం అభివృద్ధికి కార్యచరణ రూపకల్పనకు చర్యలు చేపడ తామని ఆయన వివరించారు.

# రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్

## 300 మిలియన్ యూనిట్లు దాటిన రోజువారీ వినియోగం

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** వేసవికాలం ప్రారంభం కావడంతో తెలంగాణలో ఎన్నడూ లేని విధంగా విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. గత వారం రోజుల్లోన రాష్ట్రంలో రోజువారీ విద్యుత్ సరఫరా 300 మిలియన్ యూనిట్లు దాటింది. ఈ నెల 8వ తేదీ రాష్ట్రంలో 305.19 మిలియన్ యూనిట్లు (15623 మెగావాట్లు) అత్యధిక పీక్ లోడ్ నమోదు కాగా, అంతకన్నా ఎక్కువగా ఈ నెల 12వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ పరిధిలో 305.43 మిలియన్ యూనిట్ల మేర మరింత పీక్ డిమాండ్ నమోదైంది. గత ఏడాది ఇదే 12వ తేదీ నాటికి 289.73 మిలియన్ యూనిట్లు వినియోగం జరిగింది. అదేవిధంగా ఈ నెల 13వ తేదీన 308.08 మిలియన్ యూనిట్ల వినియోగం జరగ్గా, గత ఏడాది ఇదే తేదీకి 292.62 మిలియన్ యూనిట్లు మేర కరెంటు డిమాండ్ నమోదైంది. అలాగే ఈ నెల 14, 15 తేదీల్లో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ వరుసగా 308.54 మిలియన్ యూనిట్లు, 307.35 మిలియన్ యూనిట్లుగా ఉంది. ఇక గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో విద్యుత్ వినియోగం గత ఏడాది మార్చి నెలతో పోలిస్తే 30 శాతం పెరుగుదల రికార్డయింది. ఈ నెలలో హైదరాబాద్ కార్పొరేషన్ పరిధిలో సగటు విద్యుత్ వినియోగం 69.31 మిలియన్ యూనిట్లు ఉండగా, గత మార్చి నెలలో ఇది 58.75 మిలియన్ యూనిట్ల వినియోగం జరిగింది. పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు తోడు, గృహ, వాణిజ్య ప్రాంతాల్లో కరెంటు అధికంగా వినియోగం జరగడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని అధికాలు చెబుతున్నారు.

# మోడీ మెగా రోడ్‌షోకు ముందు బాంబు బెదరింపు!

**చెన్నై, మార్చి 18:** దక్షిణాది రాష్ట్రాలే లక్ష్యంగా ప్రధానిమోడీ శరవేగంగాప్రచారం నిర్వహిస్తుంటే మరోపక్క బాంబు బెదిరింపులు కూడా ఎదురవుతున్నాయి. గడచిన కొద్దిరోజులుగా కేరళ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో మోడీ సుడిగాలిపర్యటనలు చేస్తున్నారు. ఎన్డీయేకి 400 సీట్లు ఇవ్వాలని మోడీప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదిలా ఉంటే సోమవారం తెలంగాణ, కర్ణాటక తమిళనాడులో మోడీ ప్రచారం నిర్వహించారు. తదనంతరం కోయంబత్తూరులో భారీ రోడ్‌షో నిర్వహించారు. మోడీ రోడ్‌షో నేపథ్యంలో బాంబు బెదిరింపులు వచ్చాయి. దీనితో పోలీసులు



కోయం బత్తూరులోభారీ భద్రత ఏర్పాటుచేసారు. ముందు మోడీ రోడ్‌షోకు పోలీసులు అనుమతి నిరాకరించారు. తర్వాత మద్రాసు హైకోర్టు అనుమతివ్వడంతో మోడీ రోడ్‌షో నిర్వహించారు. పెద్ద ఎత్తున ప్రజలు, కార్యకర్తలు ఈ రోడ్‌షోకు తరలివచ్చారు. కోయంబత్తూరుపర్యటనకు కొద్ది గంటలముందే బాంబు బెదిరింపులు వచ్చాయి. దీనితో కోయంబత్తూరు విమానా శ్రయంలోకూడా ఐదంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటుచేసారు. సిఐఎస్ఎఫ్; సిఆర్‌పిఎఫ్, స్థానిక పోలీసులు ఇతర విభాగాల సిబ్బంది సమగ్ర తనిఖీల తర్వాతమోడీ రోడ్‌షో జరిగింది. మెట్టుపళయం వద్దప్రారంభించిన రోడ్‌షో ఆర్‌ఎస్‌పురం దగ్గర ముగిసింది. తర్వాతకన్యాకుమారిలో జరిగిన బహిరంగసభలో మోడీ పాల్గొన్నారు. గతంకంటే ఈసారి దక్షిణాదిరాష్ట్రాలపైనే ఎక్కువ ఫోకస్ పెంచారు. బిజెపి అంటే ఉత్తరాదిపార్టీ అన్న అపద్రను పోగొట్టుకోవడంకోసం మోడీ ఎక్కువ సార్లు ఈ ఐదు రాష్ట్రాల్లోనే పర్యటనలుచేస్తున్నారు. దక్షిణాదిలో బిజెపికి మొదటినుంచి బలం తక్కువగానే ఉంది. కేవలం కర్ణాటక మినహా మరెక్కడా పాలనలో ఉన్న దాఖలాలు లేవు. అందుకోసమే మోడీ ఈసారి ఎలాగైనా దక్షిణాదిలో ఎక్కువస్థానాలు గెలిచేలక్ష్యంతో రోడ్‌షోలు భారీగా ఏర్పాటుచేసారు.

# కొనసాగిన ప్రణీత్‌రావు విచారణ

## ఎస్ఐబిలో కాల్‌డేటా, హార్డ్‌డిస్క్‌ల విధ్వంసం కేసు

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్ఐబిలో కాల్ డేటా, హార్డ్ డిస్క్‌ల విధ్వంసంపై మాజీ డిఎస్‌పి ప్రణీత్‌రావు అలియాస్ ప్రణీత్ కుమార్ కస్టడీ విచారణ రెండవ రోజుకు చేరింది. ఈ కేసులో గత మంగళవారం ప్రణీత్ రావును పంజాగుట్ట పోలీసులు అరెస్టు చేయడం తెలిసిందే. అనంతరం ఈ కేసులో అతన్ని మరింతగా విచారించేందుకు కోర్టు అనుమతితో వారం రోజుల కస్టడీ తీసుకోవడం విదితమే. కోర్టు అనుమతితో ఆ దివారం నాడు ప్రణీత్‌రావును చంచల్ గూడ జైలు నుంచి తమ కస్టడీలోకి తీసు కున్న పోలీసులు మొదటి రోజు ఏడు గంటల పాటు రహస్య ప్రాంతంలో విచారించి రాత్రి పశ్చిమ మండల పరిధిలోని ఓ పోలీసు స్టేషన్‌లో వుంచారు. తిరిగి సోమవారం ఉదయం పది గంటల సమయంలో మళ్లీ విచారణ ప్రారంభి ంచారు. రెండవ రోజు విచారణ బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో జరగగా ఈ సందర్భంగా స్టేషన్‌లోకి ఎవరినీ అనుమతించలేదు. విచారణలో భాగంగా ప్రణీత్ రావును గత డిసెంబర్ నెలలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువ డిన తరువాత తన పరిధిలోని ఎస్ఐబి కార్యాలయంలోని ఫోన్ ట్యాపింగ్ విభాగంలో కాల్ డేటా, హార్డ్ డిస్క్‌ల విధ్వంసంపై సుదీర్ఘంగా ప్రశ్నించినట్లు తెలిసింది. ఇలా ఎందుకు చేయాల్సి వచ్చింది...? దీని వెనుక వున్న వారు ఎవరు...? ఎందుకోసం ఇలా చేశారు...? ధ్వంసం చేసిన సమాచారంలో ఏముంది...? ఇది ఎక్కడ వుంది... ? అనే వివరాలను ప్రణీత్‌రావును పంజాగుట్ట పోలీసులు అడిగినట్లు తెలిసింది. కాగా అప్పట్లో తనకు బాస్‌గా వున్న ఉన్నతాధికారి ఆదేశాల మేరకే తాను ఈ నేరానికి పాల్పడినట్లు ప్రణీత్‌రావు అంగీకరించినట్లు సమాచారం. దీంతో పాటు కాల్ డేటా, హార్డ్ డిస్క్‌ల విధ్వంసానికి ముందు తాను కాజేసిన సమాచారం తాలూకు వివరాలను ప్రణీత్‌రావు విచారణాధికారులకు ఇచ్చినట్లుగా తెలిసింది. కాగా ప్రణీత్‌రావు విచారణ ఈ నెల 23వ తేదీ వరకు జరగనుంది. దీని తరువాత పంజాగుట్ట పోలీసులు ప్రణీ త్‌రావును తిరిగి కోర్టులో హాజరుపరిచి, రిమాండుకు తరలించనున్నారు. దీంతో పాటు విచారణ సందర్భంగా వెలుగుచూసిన వివరాలను కోర్టుకు సమర్పించనున్నారు. కాగా ఈ విచారణను పశ్చిమ మండల డిసిపి విజయ్‌కుమార్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.



# కోడ్ ఉల్లంఘించిన ప్రధాని మోడీ

## ఎన్నికల సంఘానికి టిఎంసి ఎంపి సాకేత్ గోఖలే ఫిర్యాదు

**కోల్‌కతా, మార్చి 18:** ప్రధాని మోడీ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని తృణమూల్ కాంగ్రెస్ ఎంపి సాకేత్ గోఖలే ఎన్ని కల సంఘానికి ఫిర్యాదు చేసారు. భారత వైమానిక దళానికి చెందిన హెలికాప్టర్‌ను ఎన్నికల ప్రచారానికి వినియోగిం చారని, ఆంధ్రప్రదేశ్‌లోని 96వ అసెంబ్లీ నియోజకవర్గం చిలకలూరివ పేటలో జరిగిన ప్రచారసభకు ప్రధాని మోడీ భారత వైమానికదళానికి చెందిన హెలికాప్టర్‌లో వచ్చారన్నారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని కాని, ప్రభుత్వ వాహనాలను కూడా ప్రచారానికి వాడకూడదన్న నిబంధనలను గోఖలే గుర్తు చేసారు. ఈ కారణం చేతనే దివంగత ప్రధాని ఇందిరాగాంధీపై 1975లో అనర్హత వేటు వేసారని ఆయన గుర్తుచేసారు.

బిజెపి కనుక అద్దెప్రాతిపదికన లీజుకు తీసుకుంటే ఎన్నికల సంఘం మరికొంత సమాచారం వివరణ ఇవ్వాలని గోఖలే కోరారు. ఎన్నికల ప్రచారానికి ఐఎఎఫ్ హెలికాప్టర్ అంతముఖ్యం ఎందుకన్నది ఎన్నికల సంఘం వివరణ ఇవ్వాలనికోరారు. ప్రధాని మోడీ ఆంధ్రప్రదేశ్‌లోని చిలకలూరిపేట నియోజకవర్గం బొప్పూడి వద్ద జరిగిన ఎన్డీయే సభలో ప్రసంగించారు. పల్నాడుజిల్లాలో జరిగిన బహిరంగసభకు మోడీ ఐఎఎఫ్ హెలికాప్టర్‌లో వచ్చారని గోఖలే ఫిర్యాదులో వివరించారు. ఒకవేళ జడ్‌ప్లస్ కేటగిరీ వివిఐపి లకు ఐఎఎఫ్ హెలికాప్టర్లు అత్యవసరమా అన్న నిబంధనలను కూడా ఎన్నికల సంఘం వివరణ ఇవ్వాలని ఆయన కోరారు.

# మాజీ ఎమ్మెల్యే షకీల్‌కు పోలీసుల షాక్

## రెండేళ్ల నాటి జూబ్లీహిల్స్ హిట్ అండ్ రన్ కేసు రీఓపెన్

### నాటి ఘటనలో షకీల్‌తోపాటు తనయుడు రాహిల్ అరెస్టుకు సన్నాహాలు?

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** బోధన్ మాజీ ఎంఎల్ఎ షకీల్‌కు హైదరాబాద్ పోలీసులు మరోసారి షాక్ ఇచ్చారు. పంజాగుట్ట పరిధిలో ఇటీవల జరిగిన హిట్ అండ్ రన్ కేసులో నిందితుడుగా వుండి పోలీసులకు చిక్కకుండా దుబాయ్‌లో తలదాచుకున్న షకీల్, అతని తనయుడు రాహిల్‌పై రెండేళ్ల క్రితం జూబ్లీహిల్స్‌లో జరిగిన హిట్ అండ్ రన్ కేసును రీ ఓపెన్ చేయాలని పోలీసులు నిర్ణయించారు. నాటి ఘటనలో ఘటనా స్థలంలో ఒక బాలుడు, కొన్ని రోజుల తరువాత ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో మహిళ మృతి చెందడం తెలిసిందే. ఈ కేసులో అప్పట్లో కారు నడుపుతున్నట్లుగా పేర్కొన్న ఓ వ్యక్తిని అరెస్టు చేయగా కారులో వున్న షకీల్ తనయుడు రాహిల్ సహా మరో ఇద్దరు పారిపోయారు. ప్రమాదానికి కారణమైన కారుపై షకీల్ స్టిక్కర్ వుండడంతో అప్పట్లో ఈ కేసు దుమారం రేపింది. ఈ కేసును పునర్విచా రించాలని భావించిన పోలీసులు ఇందులో భాగంగా షకీల్, అతని కుమారుడు రాహిల్‌ను అరెస్టు చేసే వీలుందని తెలుస్తోంది.

నగరంలోని జూబ్లీహిల్స్‌లో 2022 మార్చి 17వ తేదీన రాత్రి ఏడున్నర గంటల సమయంలో వేగంగా వచ్చిన ఓ కారు అదుపుతప్పి రోడ్డు పక్కన బెలూన్లు అమ్ము తున్న మహిళలపై దూసుకుపోవడం, ఈ ఘటనలో ఒక చిన్నారి మరణించడం, ముగ్గురు మహిళలు గాయపడ్డారు. ప్రమాదం తరువాత కారులోని వ్యక్తులు కారును అక్కడే వదిలేసి పారిపోయారు. ఈ కారుపై బోధన్ అప్పటి ఎంఎల్ఎ షకీల్ స్టిక్కర్ వుండడంతో ఈ ఉదంతం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. ప్రమాదానికి కా రణమైన కారులో షకీల్ తనయుడు వున్నట్లు స్థానికులు వెల్లడించడంతో ఈ అంశం మరింత దుమారం రేపింది. ప్రమాదంలో గాయపడ్డ వారిలో ఓ మహిళ కొన్ని రో జుల తరువాత మరణించడం, మిగతా వారు కనిపించకుండా పోవడం అప్పట్లో సంచలనం రేపింది. దీని తరువాత పమాదానికి కారణమైన కారును పోలీసు స్టేషన్‌కు తరలించి కారులో వున్న వ్యక్తుల కోసం గాలింపు చేబట్టగా కారును నడిపిన అబ్బాన్ అహ్మద్‌గా గుర్తించి అతన్ని అరెస్టు చేశారు. మిగతా వారు పారిపోయారు. ప్రమా దం జరిగిన రోజున అబ్బాన్ అహ్మద్, ఎంఎల్ఎ షకీల్ తనయుడు రాహిల్, వీరి మిత్రుడు మహమ్మద్ మాజిద్‌లు కారులో వున్నట్లు పోలీసులు తేల్చారు. ప్రమాదం జ రిగిన సమయంలో ఎంఎల్ఎ షకీల్ తనయుడు రాహిల్, అతని మిత్రుడు మాజిద్‌లు వున్నారని పోలీసులు తెలిపారు. అబ్బాన్ అహ్మద్‌ను అరెస్టు చేసి, మిగతా వారు కనిపించకుండా పోయారు. ఈ కేసుపై ఆ తరువాత ఏం జరిగిందనేది తెలియరాలేదు. దీనిపై షకీల్‌కు తాఖీదులు ఇవ్వాలని పోలీసులు నిర్ణయించినా చివరి నిమిషం లో దీనిని విరమించుకున్నారు. కాగా నాటి ఘటనపై పోలీసులు తిరిగి విచారించాలని నిర్ణయించారు. షకీల్‌తో పాటు అతని కుమారుడు రాహిల్‌పై ఇటీవల పంజాగు ట్ట పరిధిలో జరిగిన హిట్ అండ్ రన్ కేసు నమోదవడం తెలిసిందే. ఈ కేసులో పలువురు పోలీసులతో పాటు కొందరు నిందితులు అరెస్టవడం విదితమే. దీని తరు వాత మొత్తం పంజాగుట్ట పోలీసు స్టేషన్ సిబ్బందిపై వేటు వేస్తూ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. దీనిపై ఓవైపు విచారణ సాగుతున్న తరు ణంలో పోలీసుల ఎదుట హాజరు కాకుండా షకీల్, అతని కుమారుడు రాహిల్‌లు దుబాయ్‌లో తలదాచుకున్నారు. వీరిపై లుకవుట్ నోటీసులు కూడా జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలో రెండేళ్ల క్రితం జూబ్లీహిల్స్‌లో జరిగిన హిట్ అండ్ రన్ కేసును పోలీసులు రీ ఓపెన్ చేశారు. ఈ కేసులో షకీల్, అతని కుమారుడు రాహిల్‌ను అరెస్టు చేసే వీలుందని తెలుస్తోంది.

# రాష్ట్రంలో నాలుగు రోజులపాటు వర్షాలు

## ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులకు అవకాశం

### పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త :** తెలంగాణలో నాలుగు రోజుల పాటు ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. నేటి నుండి నాలుగు రోజుల పాటు పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడే వీలుందని తెలిపింది. అంతేకాకుండా పలు చోట్ల వడగళ్లతో కూడిన వానలు కూడా కురిసే వీలుందని పేర్కొంది.

కొన్ని జిల్లాల్లో అయితే గంటకు 30 నుండి 40 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తాయని వెల్లడించింది. ఈ క్రమంలోనే వివిధ జిల్లాలకు ఎల్లో అలర్ట్ హెచ్చరికను జారీ చేసింది. హైదరాబాద్‌తో పాటు, రాష్ట్రంలోని రంగారెడ్డి, మల్కాజిగిరి, ఆసిఫాబాద్, మంచిర్యాల, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, ఆదిలాబాద్, నిర్మల్, జగిత్యాల, సిరిసిల్లా, భూపాలపల్లి, ములుగు, నల్లగొండ, వికారాబాద్, వనపర్తి, నాగర్‌కర్నూల్, గద్వాల్, నారాయణపేట్ జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. కాగా మహారాష్ట్ర నుండి కర్నాటక మీదుగా ఉత్తర కేరళ వరకూ ద్రోణి కొనసాగుతున్నట్లు పేర్కొంది. వర్షాలు కురిసే జిల్లాల్లో విద్యుత్ స్తంభాలు, చెట్లు పడిపోవడం, రవాణా వ్యవస్థ స్థంభించడం, లో తట్టు ప్రాంతాలు వరద నీరు చేసే అవకాశాలు ఉన్నాయని వివరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ కేంద్రం జారీ చేసిన హెచ్చరికలో వెల్లడించింది.

# ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు

## 99.70 శాతం మంది హాజరు

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. నిమిషం నిబంధన లేకపోవడంతో సోమవారం ప్రారంభమైన పరీక్షలకు 99.70 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హారజయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన 10వ తరగతి వార్షిక పరీక్షలకు నిమిషం నిబంధనను తొలగించి... 5 నిమిషాల పాటు గ్రేస్ పిరియడ్‌ను అనుమతించడంతో ఎక్కడా ఆలస్యంతో విద్యార్థులు పరీక్షలకు దూరమైన ఘటనలు జరగలేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎస్‌సీ పరీక్షలు 2676 కేంద్రాల్లో ప్రశాంతంగా ప్రారంభమైనట్లు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ఏ కృష్ణారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.



మొదటి రోజు పరీక్షలకు 99.70 శాతం మంది విద్యార్థులు హాజరైనట్లు చెప్పారు. పరీక్షలకు 4,94,877 మంది దరఖాస్తు చేసుకోగా 4,93,417 మంది హాజరయ్యారు. 1460 మంది పరీక్షలకు హాజరు కాలేదు. ప్రైవేటు విద్యార్థులు 1261 మంది కాగా వారిలో 883 మంది పరీక్షలకు హాజరు కాగా.. 378 మంది గైర్హాజరయ్యారు. రాష్ట్రంలో మొదటి రోజు 4 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదైనట్టు కృష్ణారావు తెలిపారు. ఖమ్మంలో ఒకరు, ఆసిఫాబాద్‌లో ఇద్దరు ఇన్విజిలేటర్లను విధులను తొలగించినట్టు తెలిపారు. పరీక్షలు ఏప్రిల్ 2 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 2676 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నట్టు తెలిపారు. విద్యార్థులను ఉదయం 9.35 గంటల వరకు పరీక్షా కేంద్రంలోనికి అనుమతించారు.

# పిఆర్సీపై ఉద్యోగ సంఘాలతో కమిషన్ భేటీ

## ప్రతిపాదనల సాధ్యాసాధ్యాలపై వివరణ

### 20 నుండి 26 వరకూ జరగనున్న సమావేశాలు

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రెండో వేతన సవరణ విషయమై అన్ని శాఖల ఉద్యోగ సంఘాలతో పీఆర్సీ కమిషన్ సమావేశాలు నిర్వహించనుంది. ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకూ ఆరు రోజుల పాటు జరపనుంది. హైదరాబాద్‌లోని బూర్గుల రామకృష్ణారావు భవన్‌లోని పీఆర్సీ కమిషన్ కార్యాలయంలో ఈ భేటీలు జరగనున్నాయి. దీనికి సంబంధించి ఆయా సంఘాలకు చైర్మన్ నోట్ పంపించారు. ఏ సంఘం ఏ రోజు, ఏ సమయానికి హాజరవ్వాలనే వివరాల షెడ్యూల్‌ను ఆ నోట్‌లో పేర్కొన్నారు. తొలి దశలో ఆయా ఉద్యోగ సంఘాలతో పీఆర్సీ చైర్మన్ శివశంకర్, సభ్యులు రామయ్య సమావేశమవుతారు. సంబంధిత సంఘాల నేతలు సమర్పించిన ప్రతిపాదనలు, వాటి అమలులో సాధ్యా సాధ్యాలపై చర్చించనున్నారు. కాగా పీఆర్సీకి సంబంధించి సూచనలు, సలహాలు తదిర వాటి ప్రతిపాదనలు సమర్పించేందుకు ఈ నెల 4వ తేదీ తుది గడువు ముగిసింది. వీటికి సంబంధించి మొత్తంగా 3 వేలకు పైగా సంఘాల నుండి పీఆర్సీ కమిషన్‌కు ప్రతిపాదనలు వచ్చాయి. వీటిలో కొన్ని సంఘాలతో కమిషన్ భేటీ కానుంది. కాగా వివిధ ఉద్యోగ సంఘాల నుండి ప్రధానంగా కనిష్ట వేతనం 35 వేల రూపాయల నుండి గరిష్టంగా 2,99,100 రూపాయలకు పెంచడంపై ప్రతిపాదనలు అందాయి. అదేవిధంగా సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ పద్ధతిని కొనసాగించాలని, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీన్‌ను ఇప్పుడున్న 6/12/18/24 స్థానాలలో 5/10/15/20-25లుగా ఇవ్వడం, ఇంటి అద్దె బత్యాన్ని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 27 శాతంగా, 2 లక్షలకు పై జనాభా కలిగిన మున్సిపల్ కార్పొరేషన్‌లో 18.5 శాతంగా 50 వేల కంటే ఎక్కువగా, 2 లక్షల కంటే తక్కువ జనాభా కలిగిన మండల కేంద్రాల్లోన 14 శాతం, అలాగే మిగిలిన ప్రాంతాల్లో 11.5 శాతం అద్దె చెల్లించాలని సూచించాయి. ఇదే సమయంలో కనీస పెన్షన్ మొత్తాన్ని 9,500 రూపాయల నుండి 17,500 రూపాయలకు, రిటైర్మెంట్ గ్రాట్యుటీ 16 లక్షల రూపాయల నుండి 24 లక్షల రూపాయలకు పెంపు, 15 సంవత్సరాల సర్వీసు నిండిన వారికి మొత్తం పెన్షన్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఉద్యోగి కానీ, పెన్షనరు కానీ చనిపోతే ఇప్పుడున్న 30 వేల రూపాయల దహన ఖర్చులను 75 వేల రూపాయలకు పెంపు, హౌస్ బిల్డింగ్ అడ్వాన్సులను ఇప్పుడున్న స్థానాన్ని పెంచి 30, 40, 50 లక్షల రూపాయలు చేయడం, కామన్ క్యాటగిరీ ఉద్యోగుల వేతనానికి సంబంధించి జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్, సూపరిండెంటెండెంట్ స్కేళ్లను ధరల ఆధారంగా పెంచి ఇవ్వడం తదితర అంశాలు ఉన్నాయి.

వార్త

సజ్జనులు ఏది న్యాయమో చూస్తారు,
అల్పులు ఏది లాభమో అని ఆలోచిస్తారు.
-సిసి.కాల్టన్

# పేదల ఓటుకు పెద్దల పోటు

ఏ లాంటి అవకతవకలకు, అవినీతికి, అన్యాయాలకు పాల్పడకుండా సంఘంలో మంచివారుగా బతకాలని త్రికరణశుద్ధిగా భావిస్తున్నాపరిస్థితుల ప్రభావంతో కొందరిపై చెడ్డముద్రపడుతోంది. మరికొందరు ఎప్పుడెప్పుడు పరులను మోసంచేద్దామా? దగా చేసి అందలమెక్కుదామా? తదితర ఆలోచనలతో ఉన్నా చెడ్డపనులు చేసే అవకాశంరాక వారు మంచివారుగా మిగిలిపోతున్నారు. దేశవ్యాప్తంగా పార్లమెంటుకు ఎన్నికలతోపాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా,సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలకు ఎన్నికల నోటిఫికేషన్ ఆదివారం కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రకటించింది. నోటిఫికేషన్‌రాకముందు నుంచే ఎన్నికలకు ఆయాపార్టీలు సమాయత్తం అవుతున్నాయి. కొన్ని పార్టీలు అభ్యర్థులను కూడా ప్రకటించాయి. ఆదివారం ఆంధ్రప్రదేశ్‌లోని చిలకలూరు పేట సమీపంలో భారీబహిరంగ సభలో పాల్గొని దేశప్రధాని ఎన్నికల శంఖారావాన్ని పూరించారు. ఈసమావేశం ఏర్పాటుకు తెలుగుదేశం, జనసేనతోపాటు బిజెపి కార్యకర్తలు నాయకులు పెద్దఎత్తునే శ్రమచేశారు. ఈసారి ఎన్నికల నిబంధనలను ఏమేరకు పాటిస్తారు? ఎన్నికల కమిషన్ నిర్వహణలో ఏమాత్రం సమర్థవంతంగా వ్యవహరిస్తుందనే అంశాలపై ప్రజాస్వామ్యవాదుల్లో తర్జనభర్జనలు జరుగుతున్నాయి. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందు నుంచే మద్యం, కానుకలు, డబ్బు, ఆయా ప్రదేశాలకు వ్యూహం ప్రకారం కొందరు అభ్యర్థులు, మరికొందరు పార్టీ నేతలు చేర్చుకున్నారని చెప్పొచ్చు. మరొకపక్క ఓటర్లు కూడా ఈ ఎన్నికల్లో ఏమి అడగాలా? ఏ పార్టీ నుంచి ఏమితీసుకోవాలనే దాంట్లోనే నిమగ్నమైపోయారు. ఎన్నికల సమయంలో తప్ప మనం అడిగిన పనులు నేతలు చేయరనే భావనతో గట్టిగా పట్టుబట్టి తమ కోరికలు తీర్చినవారికే ఓట్లు వేస్తామని గతంలో చెప్పేవారు. గుడి, గోపురాలు, కమ్యూనిటీహాళ్లు, మంచినీటి సమస్య యువజన సంఘాలు, క్రీడాసామాగ్రి,మొదలుకొని విహార యాత్రకు వెళ్లేందుకు బస్సుల ఏర్పాటుకు తదితర కోరికలు కోరేవారు. దీర్ఘకాలిక ప్రయోజనాలను వదిలి తాత్కాలికమైన ఆలోచనలతో తమ డిమాండ్లను నేతల ముందు పెట్టేవారు. ఇప్పుడు రోజులు మారిపోయాయి. కోరికలూ మారాయి. ఓటువేస్తే తమకు ఏపాటి లాభమనే ఆలోచన వైపు మొగ్గుచూపుతున్నారు. పలానాపార్టీ వారు మీరెంతిస్తారు? అంటూ నేరుగా అడిగే దురదృష్టపు పరిస్థితులు ఏర్పడ్డాయి. ఫలితంగా ఓటుకు రేటు కట్టి కొనుగోలు చేసే స్థాయికి ప్రజాస్వామ్యం దిగజారిపోయింది. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఖర్చు చేయాల్సిన డబ్బు కన్నా నలభై, యాభైరెట్లు ఎక్కువగా ఖర్చు పెట్టాల్సి వస్తుంది. అంతటి ఆర్థిక, అంగబలం ఉన్నవారే ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. పార్టీలు కూడా టిక్కెట్ కేటాయించే ముందు ఆ అర్హతనే పరిగణనలోకి తీసుకుంటున్నారు. ప్రజలకు ఏమేరకు సేవ చేయగలుగుతారన్న విషయం దాదాపు ఏపార్టీ పట్టించుకోవడం లేదు. ఫలితంగా ప్రజా సేవ చేయాలనే తపన ఉన్నవారు అంతోఇంతో నిజాయితీతో వ్యవహరించేవారు.వ్యయాన్ని భరించలేక ఎన్నికలకు దూరం అవుతున్నారు. ప్రజాస్వామ్యవ్యవస్థ మనుగడకు ఇది ఏమాత్రం శ్రేయస్కరం కాదు. కోట్లాది రూపాయలు ఖర్చుపెడుతున్నవారికి తమ పెట్టుబడి తిరిగి రాబట్టుకోవాలని ఉండడం సహజం. అందుకే రాజకీయంలో అవినీతి ఒక భాగమైపోయింది. అవినీతి పెరగడానికి పరోక్షంగా ప్రజలే కారకులని విమర్శించేవారు లేకపోలేదు. 'పస రంగు దొంగదైనా పసరికాపరి తప్పు, రాజు దుష్టుడైనా ప్రజల తప్పు అన్నట్టుగానే నేరచరితులు, అవినీతిపరులు అందలమెక్కడంలో ప్రజల పాత్రఎంతో కీలకమని వాదించేవారు ఉన్నారు. కానీ వీటన్నింటిని మించి ఎన్నికలు చట్టబద్ధంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు పటిష్టమైన ఎన్నికల కమిషన్ ఉంది. ఈ కమిషన్ ఏర్పడి ఇప్పటికీ డెబ్బైయేళ్లు దాటిపోయింది.1951నాటి ప్రజాప్రాతినిధ్యం చట్టంలో కొన్నిలొసుగులు,లోపాలు ఉన్నమాట వాస్తవమే. వాటిని సంస్కరించాల్సిన అవసరం కూడాఉంది.అందులో మరో వాదనకు తావులేదు. వీటిని అధ్యయనం చేసిన గోస్వామి కమిటీ నివేదిక,ఆ తర్వాత ఇంద్రజిత్‌గుప్తకమిటీ సిఫారసులు కానీ, లా కమిషన్ నివేదికలు పరిగణనలోకి తీసుకొని పూర్తిగా పకడ్బందీగా సంస్కరించి పటిష్టమైన చట్టాన్ని చేయాల్సిన అవసరం ఉంది. అయితే ఉన్న చట్టాలను ఏమేరకు అమలు చేశారన్నదే ప్రశ్న. పూర్తిగా సంస్కరణలు చేపట్టేవరకు ఎన్నికల్లో అవినీతి అక్రమాలు సమర్థవంతంగా అరికట్టలేమనే వాదనలో అంత పసలేదనిపిస్తోంది.1951లో ఏర్పడిన ఎన్నికల కమిషన్‌కుఎందరో అధికారులు వచ్చారు, వెళ్లారు. 1990 డిసెంబరులో సిఇసి పీఠాన్ని తిరువళ్క్కడ నారాయణ అయ్యర్ శేషన్ అధిష్టించేవరకు ఈ కమిషన్‌కు ఇన్నిఅధికారాలు ఉంటాయనే విషయం చాలామందికి తెలియదు.శేషన్ హయాంలోనే ఎన్నికల కమిషన్ ఒకటుందని సామాన్యులకు తెలిసింది. ప్రజాప్రాతినిధ్యం రాజ్యాంగ 324వ అధికరణను ఆయన పూర్తిగా వినియోగించుకున్నారు.కోడ్‌ఉల్లంఘించిన చోట ఎన్నికలు వాయిదావేయడం, రద్దుచేయడం వంటి చర్యలకు ఆయన వెనుకాడలేదు. ఆయన ఉన్నంతకాలం ఎన్నికలు ఎంతోపకడ్బందీగా నిర్వహించేందుకు తపనపడ్డారు.ఇదే అధికారులు ఆనాడు ఎన్నికల నిర్వహణలో ఎంత సమర్థవంతంగా వ్యవహరించారో ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. ఏదిఏమైనా ఎన్నికలు సక్రమంగా నిర్వహించేందుకు రాజకీయాలకు అతీతంగా త్రికరణశుద్ధిగా అన్ని పార్టీలనేతలు నడుం కడితే తప్ప సామాన్యులు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోలేరు.

శారీరక సామర్థ్యం ద్వారా మనకు బలం రాదు. అణచిపెట్టలేనంతటి ఆత్మబలం ద్వారానే అది లభిస్తుంది.



మహాత్మాగాంధీ

వ్యక్తులు ఇతరుల బోధన ద్వారా కంటే తమ కష్టాల ద్వారానే ఎక్కువ నేర్చుకుంటారు.



వివేకానందుడు

## ప్రజావాక్కు



### కనీస గిట్టుబాటు ధర అవసరం

ఆహారాన్ని ఉత్పత్తిచేసే వారికి సురక్షితమైన జీవనోపాధిని నిర్ధారించడానికి, అందరికీ సరసమైన ధరలకు ఆహారం తగినంతగా లభ్యమయ్యేలా రైతులకు కనీస గిట్టుబాటు ధరఅవసరం. దీనికి కార్మికవర్గం, ప్రజల నుండి బేషరతు లభిస్తుంది.రైతుల నిరసనలవలన వ్యవసాయ ఉత్పత్తులకు హామీ ఇవ్వబడిన కనీస మద్దతు ధరల కోసం వారి దీర్ఘకాల డిమాండ్‌పై ప్రజల దృష్టిని కేంద్రీకరించింది. 2022జనవరిలో రైతుసంఘాలు ఢిల్లీ సరిహద్దుల్లో తమ యేడాదిపాటు చేస్తున్న ఆందోళనను నిలిపివేసినప్పుడు, ఈ డిమాండ్‌ను నెరవేరుస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది.అయితే రెండేళ్లుగా ఈ డిమాండ్‌ను నెరవేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

### ట్రోలింగ్ నిరోధించాలి

ఇటీవలకాలంలో సామాజిక మాధ్యమాలలో చేసే పోస్టింగులపై చేసే ట్రోలింగ్ హద్దు మీరిపోయింది. ముఖ్యంగా బాలికలు,మహిళలపట్ల జరిగేట్రోలింగ్ తీవ్రత కుటుంబంలో గొడవలు, హత్యలు, ఆత్మహత్యలు చేసుకునే స్థాయికి చేరింది. సాంకేతికత రోజుకు పెరుగుతుంది. ఈ సాంకేతికతను ఉపయోగించుకొని ఎదుటివ్యక్తితో ఆడుకోవడం, మానసికంగా హింసించడం పరిపాటిగా మారింది. కులం, మతం, లింగ, వర్గ, వివక్ష ఆధారంగా ఈ ట్రోలింగ్ జరుగుతోంది. మన అభిప్రాయాన్ని వ్యక్తపరచడంలో తప్పులేదు. కానీ మాట విరుపులతో, వికృత పదజాలంతో ఎదుటివారిని గాయపెట్టేలా ఉండకూడదు. ప్రస్తుతానికి ట్రోలింగును అరికట్టే చట్టాలుఏవీ లేనందువల్ల భావ వ్యక్తీకరణ చేసేటప్పుడు ఎవరికి వారు జాగ్రత్తగా వ్యవహరించడం మంచిది.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### యునెస్కో గుర్తింపునకు కృషి చేయాలి

శాతవాహనుల కాలం నాటి రాజధాని అయిన కోటి లింగాలలాంటి ప్రాంతాలను అభివృద్ధిచేసి వాటికి యునెస్కో గుర్తింపువచ్చేవిధంగా చేస్తేవాటిని పర్యాటకంగా అభివృద్ధి చేయవచ్చు.కాకతీయుల జలసంకల్పం ప్రకటించిన గంగాధర శాసనం, గణపతిదేవుడు వేయించిన గణపేశ్వర శాసనాలను,పద్మాక్షి దేవాలయాన్ని కూడా అభివృద్ధి చేసి యునెస్కో గుర్తింపు వచ్చే విధంగా చేయాలి.

-భారత అవినాష్, జనగామ

### మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నారు. మారుమూల గిరిజన గ్రామాలకు దశాబ్దాలుగా రహదారుల సౌకర్యాలు కలగానే మిగిలిపోతున్నాయి. ఇప్పటికీ గిరిజనులు ప్రమాదకరమైన వాగులు, వంకలు దాటి వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. వైద్యసేవలు కొరకు గర్భిణీ స్త్రీలు నేటికీ డోలు మోతలు తప్పడం లేదు. ఆదివాసీ మహిళలనురక్తహీనత సమస్య వెంటాడుతోంది. అంతేకాకుండా ఆదివాసీ మహిళలకు ప్రసవమంటే పునర్జన్మగా మారింది. సకాలంలో వైద్యం అందకపోవడంతో మాతాశిశుమరణాల రేటు పెరుగుతూ వస్తుంది. ఆదివాసీలు ఆచార, సంప్రదాయాలకు కట్టుబడి మూఢవిశ్వాసాలతో జీవనం సాగిస్తున్నారు. అలాగే తరతరాలుగా వెంటాడుతున్న రక్తహీనత సమస్యతోపాటు పౌష్టికాహార లోపంతో ఆదివాసీలు బక్కచిక్కిపోయి బలహీనపడుతున్నారు.ఇప్పటికైనా కేంద్రరాష్ట్రప్రభుత్వాలు పట్టించుకొని వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### రహదారి ప్రమాదాలను అరికట్టాలి

రహదారులపై ప్రమాదాలు జరిగి ప్రతీరోజు పదుల సంఖ్యలో మృత్యువాత పడుతున్నారు.అన్నిరహదారులు గుంతలమయం కావడం, మద్యపానం ఏరులైపారడం, నిద్రమత్తులో విపరీతమైన వేగంతో చోదకులు నడపడం వెరసి అభంశుభం తెలియని అమాయకులు అకారణంగా బలైపోతున్నారు. రహదారులపై మార్కింగ్, అక్కడక్కడా స్పీడు బ్రేకర్లు వేసి చేతులు దులుపుకుంటున్నారే తప్ప శాశ్వతపరిష్కారం చూపడంలేదు. రహదారి భద్రతా కమిటీ తరచూ సమావేశాలు నిర్వహించడం, బ్లాక్ స్పాట్‌లలో ప్రమాద హెచ్చరికల బోర్డులు, సూచికలు ఏర్పాటు చేసి రహదారి ప్రమాదాలను అరికట్టి అమాయకులు బలికాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

### పరీక్షలు అంటే భయపడాల్సిన అవసరం లేదు

పదవతరగతి పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు భయపడాల్సిన అవసరం లేదు. నిర్ణీత సమయంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి. ధైర్యంగా ప్రశాంతమైన వాతా వరణంలో పరీక్షలు రాయాలి. పరీక్షకేంద్రాల దగ్గర 144సెక్షన్ అమలులో ఉంటుంది. సంబంధిత అధికారులు పరీక్ష హాల్‌లో లైటింగ్, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# రాజకీయ చక్ర'బంధం'లో ఐఎఎస్‌లా?

**ప్రతియేటా ఐఎఎస్‌లపై అవినీతికేసులు పెరిగిపోతూనే ఉన్నాయి. 2015-16లో 380 కేసులు ఉండగా, 2016-17లో 484,2017-18లో 623, 2018-19లో 643, 2019-20లో 753 కేసులు నమోదయ్యాయి. ఇవి ఇంకా ప్రతి యేటా పెరుగుతూనే ఉన్నాయి.ఇవన్నీ విచారణకు కేంద్రం అనుమతించిన కేసులే ఇంకా అనుమతి కోసం వేచి ఉన్న కేసులు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. చేనుకు కంచె వలె ఉండాల్సిన ఐఎఎస్ ఎందుకు మేతకు అలవాటుపడుతున్నారు?రాజకీయ వ్యవస్థ పై నమ్మకం సడలినా కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలను జనం నమ్ముకుని ఉన్నారు. అందుచేత, ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు, రాజకీయ సేవకులుగా కాకుండా ప్రజలకు రాజ్యాంగానికి విధేయులుగా పని చేయాలి.**



మన్నారం నాగరాజు

దేశవ్యాప్తంగా ప్రస్తుతం ఐఎఎస్‌ల పరిస్థితి, తాజా పరిణామాలు నిశితంగా గమనిస్తుంటేబ్యూరోక్రాట్లా? లేదా రాజకీయ బంట్రోతులా అన్న అనుమానం కలుగుతుంది. ఏ దేశంలో ఇలాంటి పరిస్థితి ఉండేదేమో.ఇక ఒకరో ఇద్దరో రిటైర్డ్ అయిన ఐఎఎస్ ఆఫీసర్లు పార్టీలు పెట్టి ఊకదంపుడు ఉపన్యాసాలు టీవీలలో ప్రవచనాలు ఇస్తూ ప్రజల నెత్తిలో టోపీ పెట్టారు. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఐఎఎస్‌అంటే కొంతమంది జీ హుజూర్ బ్యాచే అన్నట్టు తయారైంది. అవినీతిపరులైన నాయకులకు ఎదురు తిరిగే ధైర్యంలేదు. తిరిగితే సదరు అధికారికి పోస్టింగ్ ఉండదు. ప్రాతినిధ్యం లేని శాఖలకు మారుస్తూ సతాయిస్తుంటారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్ణయాలలో తప్పులున్నాయని ఎత్తిచూపితే ఐఎఎస్ ఆకునూరి మురళి పరిస్థితి ప్రజలందరికీ ప్రసార మాధ్యమంలో ఆయన ఇంటర్వ్యూల ద్వారా తెలిసిందే. వి.కె.సింగ్ సీనియర్ అధికారి ఐపిఎస్ గతతెలంగాణ ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. నిజాయితీతో కూడుకున్న అధికారులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళ ఐఎఎస్, ఐపిఎస్ అని చూడకుండా కొంతమంది తెలంగాణ ఐపిఎస్, ఐఎఎస్ ఆఫీసర్లను ప్రాతినిధ్యం లేని శాఖలకు పదవులలో ఉంచి అవినీతి రాజకీయ నాయకులు మహా ఆనందం పొందారు. అందుకే కొంతమంది ఐఎఎస్‌లు, ఐపిఎస్‌లు రాజకీయనాయకుడు అనుగుణంగా ప్రవర్తిస్తున్నారు.ఇంకా చెప్పాలంటే యధారాజా తథా ప్రజా అన్నట్టుఉంది. కొంతమంది ఐఎఎస్ ఐపిఎస్ ఆఫీసర్లు ప్రజలను కలవడానికి ఇష్టపడరు. గతంలో కొంతమంది ఆఫీసర్లు సాయంత్రం మూడు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల దాకా కలిసేవారు కానీ నేటి ఐఎఎస్ ఆఫీసర్లు ప్రజలకు ఇచ్చేటైమ్ బంగారం అయిపోయింది. దీనిపై జరగాల్సిన చర్చ మేధోవర్గాల్లో జరగడం లేదు. అసలు ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఎఎస్) అనగా భారత ప్రభుత్వ ప్రీమియర్ పరిపాలనా పౌర సేవ అన్నది అందరికీ తెలిసిందే. ఐఎఎస్ అధికారులు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాలు,పబ్లిక్ రంగ సంస్థలలో పట్టున్న, వ్యూహాత్మక స్థానాల్లో ఉంటారు. ఈఅధికారులు ప్రభుత్వ విధానాలను అమలుపరిచి పర్యవేక్షిస్తారు. ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ సమాజంలో పేరుప్రఖ్యాతులున్న గొప్ప సేవగా గుర్తింపు పొందింది. ప్రపంచవ్యాప్తంగానే పేరు ప్రఖ్యాతులు కలిగిన సర్వీసు అని పలువురు కీర్తిస్తుంటారు.ఈసేవ ద్వారా ప్రభుత్వాల ప్రధాన విధాన నిర్ణయాలను ప్రభావితం చేయగలుగుతారు. ఆ నిర్ణయాలను పక్కాగా అమలు పరచగలుగుతారు.ఈ ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్‌జిల్లా, రాష్ట్రం, దేశం, మూడు స్థాయిల్లోనూ పనిచేయగలిగిన ఏకైక సర్వీసు ఇదే.ఇండియన్ అడ్మిన్స్ట్రేటివ్ సర్వీస్‌కు ఎంపికైనవారుమొదట అసిస్టెంట్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపడతారు. ఆ తర్వాత పదోన్నతుల ద్వారా వరుసగా పై హోదాలకు చేరుకొని చీఫ్ సెక్రటరీ దాకా అవకాశం ఉంటుంది. కానీ నేడు ఏ స్థాయికి చేరుకున్నా వారి వైఖరిమాత్రం ప్రజల విశ్వాసాన్ని చూరగొనే విధంగా ఉండటం లేదు. భారతదేశంలో జిల్లా పరిపాలన బ్రిటిష్ రాజ్ వారసత్వమే.జిల్లా కలెక్టర్లు ఇండియన్ సివిల్ సర్వీస్ సభ్యులు, జిల్లాలోసాధారణ పరిపాలన పర్యవేక్షిస్తారు. బ్రిటిష్ ఇండియా మాజీ గవర్నర్ జనరల్ వారెన్ హాస్టింగ్స్ 1772లో జిల్లా కలెక్టర్ కార్యాలయాలను పరిచయం చేశారు. సర్ జార్జ్ కాంప్‌బెల్, 1871-1874 నుండి బెంగాల్ లెఫ్టినెంట్ గవర్నర్ ఇతనుఉద్దేశించబడింది. ఇకపై జిల్లా పెద్దగా అనేక శాఖల సేవకులు, అన్ని వ్యవహారాలకు తన సేవలందిస్తాడు. కానీ నిజానికి ప్రతి జిల్లాలో అన్ని విభాగాలపై సాధారణ నియంత్రణ అధికారం గతంలో ఉండేది.అయితే స్వతంత్ర్యం తర్వాత దేశ అభివృద్ధికి సివిల్ సర్వెంట్లు ఉపయోగపడ్డారు.నేడు సాధించిన ప్రగతిలోఎంతో మంది ఐఎఎస్‌ల కృషి ఎంతగానో ఉంది. కొత్తరాష్ట్రం ఆవిర్భావం అయిన తర్వాత ఐఎఎస్‌ల పాత్ర గణనీయమైంది. తెలంగాణ పునర్నిర్మాణంలో యువ కలెక్టర్లు ఎక్కువగా పని చేయాల్సి ఉంటుంది.కానీవారంతా స్వామిసేవ, స్వకార్యాలలో మునిగి తేలుతున్నారు. గత కెసిఆర్ పరిపాలనా విభజనలో భాగంగా 33జిల్లాలను ఏర్పాటు చేయడంలోప్రజలకు చేరువగా ప్రభుత్వ సేవలు అందే స్థితి వచ్చింది. ఈ దిశలో భాగంగా జిల్లాపాలనా రథసారథులుగా ఉన్నవారిలో ఎక్కువ మంది కలెక్టర్లు యువకులుగాఉన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగంగా పలుశాఖలు ముందెన్నడూ సాధించని ఫలితాలు సాధించాల్సి ఉన్నా ఆచరణ శూన్యం రాజ్యమేలుతుంది. ప్రభుత్వం తీసుకున్న లక్ష్యాలను, ఆలోచనలను ఆచరణలో కార్యసాధకులుగా ఉండాలి.కానీ సిఎం,మంత్రులు,ఎమ్మెల్యేల కోసం పనిచేస్తూ ఆ పదవులకే ఇబ్బందికరస్థితి తెస్తున్నారు. అవినీతిలో విపరీతంగా కూరుకుపోతున్నారు. అహంకారాన్ని అలంకారంగా మార్చుకుంటున్నారు. ప్రభుత్వ పనులయుద్ధప్రాతిపదికపై చేసేందుకు కొత్త కలెక్టర్లు కార్యక్షేత్రంలోదూసుకుపోవాల్సి ఉన్నా అహంకారపు మాటలు మాట్లాడుతున్నారు. రైతులను వరి వేయవద్దని గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని గత (మాజీ)సిద్ధిపేట కలెక్టర్ మాట్లాడిన తీరు యావత్ దేశం అంతాచూసింది. కలెక్టర్లకు అంతటి అహంకారం ఎక్కడి నుంచివచ్చింది.మారుమూల గ్రామీణ ప్రాంతాలలో సౌకర్యాల కల్పనలోగిరిజన గూడెలదాకా వైద్య సౌకర్యాలు అందించడంలో చూపించని శ్రద్ధ రైతులపై ఒంటికాలిపై లేవడం దేనికిసంకేతం.అధికారపు అంధకారం అనుకోవాలా? అహంకారం అని భావించాలా? గతంలో కలెక్టర్లు నేరుగా గ్రామాలకు వెళ్లి ప్రజలతో మమేకమై పనిచేసేవారు. కానీ నేడు ప్రజలనే బానిసలుగా చూసే స్థాయికి వారు ఎదిగిపోయారు. ఎస్ఆర్ శంకరన్, నాదెండ్ల యుగేందర్, పిఎస్ కృష్ణన్, కాకి మాధవరావు, మోహన్ కందా వంటి ఇంకా ఎందరో ఐఎఎస్ వృత్తికే వన్నె తెచ్చారు. కలెక్టర్ పని చేస్తే అది కిందిస్థాయిలో సిబ్బందికి ఎంతో ప్రోత్సాహాన్ని ప్రేరణను కలిగిస్తుంది. కొత్తగూడెం జిల్లా అంటే సగం ప్రాంతం గిరిజనులు ఆదివాసీలతో నిండిన ప్రదేశం. వైద్యాన్నిగిరిజన గూడాల దగ్గరకు తీసుకుపోవాలన్న దానిపై ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. ఆ దిశగానే వైద్యరంగాన్ని సంపూర్ణంగా ప్రక్షాళన చేస్తూ మూడంచెల వైద్యవ్యవస్థను పూర్తిగా సంస్కరించాలి. ప్రధానంగా పల్లెలకు మారుమూలలకు వైద్యం అందించాలి. అందుకు బస్తీ దవఖానాల మాదిరిగా పల్లె దవఖానాలు నెలకొల్పే దిశగా ప్రభుత్వం అడుగులు వేయాలి. రాష్ట్రవ్యాప్తంగా తల్లులకు అందించే పౌష్టికాహారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. వారి జిల్లాలో అందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి. దాంతోపాటు ఇతర శాఖ పనితీరును పర్యవేక్షించేందుకు తానే కార్యక్షేత్రంలోకి పోయి జనంలోకి చొచ్చుకుపోవాలి. గతంలో కలెక్టర్‌గా వివిధ జిల్లాల్లో చేసిన వారు కొంత మంది ఏకంగా ముఖ్యమంత్రి కాళ్లు మొక్కారు. సిఎం కూతురు కుర్చీపై కూర్చుంటే జిహుజూర్ అన్నట్టుగా కింద కూర్చున్న తీరు రాష్ట్రమంతా గమనించింది. కష్టపడి చదువుకుని కలెక్టర్లుగా మారి నేడు భాగస్వామిక భావజాలం ఉన్న వారిపై మొకారిల్లడంపై రాష్ట్ర ఐఎఎస్‌లే ఆత్మవలోకనం చేసుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది. ఇండియన్ ఎడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ ప్రపంచంలోనే అతిపెద్ద పార్లమెంటరీ ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో వెన్నెముక వంటి కార్యనిర్వాహక వ్యవస్థకు మూలాధారం. ఇంత గొప్ప పేరెన్నికగన్న వ్యవస్థ కూడా నేడు తుప్పుపట్టింది. భిన్నత్వంలో ఏకత్వం సూత్రం ఆధారంగా మూడో ప్రపంచ దేశాలతోపోలిస్తేఎంతో సుభిక్షం. సుసంపన్నం, సుఖశాంతులతో భారత్ విలసిల్లడానికి ఈ వ్యవస్థ పటిష్టంగా ఉండడమే. భిన్న రంగాలు,భిన్న జాతులు,భిన్న సంస్కృతుల నుంచి వడపోతకు గురై ఎంతో పోటీని ఎదుర్కొని ఐఎఎస్‌ల్లో ఉత్తీర్ణులైన యువత చేతుల్లో దేశ పాలనావ్యవస్థ భద్రంగా ఉండబట్టే సామాన్యుడు ఇప్పటికీ మనగలుగుతున్నాడు. కాని ఎంతకొంత యంత్రమైనా కొన్నాళ్లకు మకిలిపడుతుందన్నట్లు ఈ వ్యవస్థలోనూలోపాలు పొటమరించాయి.వాటికి రాజకీయులు,అక్రమార్కులు అండదండలను అందించారు,అందిస్తూనే ఉన్నారు. గతనాలుగైదు దశాబ్దాల క్రితం కేవలం మకిలిగా బయటకు పొక్కిన అవినీతి నేడు యధేచ్ఛగా పబ్లిక్‌గా పారుతుంది. 70వ దశకం నుంచే ఇది మొదలైంది. 1967 బ్యాచ్ ఐఎఎస్ ఆద్యులుగా మారారు. గణాంకాలు పరిశీలిస్తే ప్రతియేటా ఐఎఎస్‌లపై అవినీతికేసులు పెరిగిపోతూనే ఉన్నాయి. 2015-16లో 380 కేసులు ఉండగా, 2016-17లో 484,2017-18లో 623, 2018-19లో 643, 2019-20లో 753 కేసులు నమోదయ్యాయి. ఇవి ఇంకా ప్రతి యేటా పెరుగుతూనే ఉన్నాయి.ఇవన్నీ విచారణకు కేంద్రం అనుమతించిన కేసులే ఇంకా అనుమతి కోసం వేచి ఉన్న కేసులు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. ఇక తెలంగాణ రాష్ట్ర విషయానికి వస్తే తాజాగా హెచ్ఎండిఎ మాజీ సంచాలకుడు శివబాలకృష్ణ అక్రమాల కేసులో మరో ఐఎఎస్ అరవింద్కుమార్ పేరు తెరపైకి వచ్చింది.విచారణ నిమిత్తం ఆయనకు నోటీసులకు కూడా ఎసిబి జారీ చేసింది.చేనుకు కంచె వలె ఉండాల్సిన ఐఎఎస్ ఎందుకు మేతకు అలవాటుపడుతున్నారు?రాజకీయ వ్యవస్థపై నమ్మకం సడలినా కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలను జనం నమ్ముకుని ఉన్నారు. అందుచేత, ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు, రాజకీయ సేవకులుగా కాకుండా ప్రజలకు రాజ్యాంగానికి విధేయులుగా పని చేయాలి. ●

# ఆర్థిక వ్యవస్థపై ఆహార దుర్వినియోగ ప్రభావం

జోస్యుల వేణుగోపాల్

అభివృద్ధి చెందిన దేశాల్లోనే కాకుండా ఆహారానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చే సాంప్రదాయపు భారతంలో కూడా ఆహారం వృధా చేయడం అత్యంత శోచనీయం. ఒకప్పుడు సాంప్రదాయపు పొదుపు పద్ధతుల్లో వివాహం,లేదా ఇతర వేడుకల్లో లెక్క ప్రకారం పదార్థాలు వృధా కాకుండా సరిపడా మాత్రమే వంట చేయించేవారు. కానీ నేడు ఎటువంటి ఫంక్షన్లలోనైనా ఎదుటివారికంటే గొప్పగా మెనూ ఉండాలనే ఆరాటంతో క్యాటరింగ్‌ల పేరుతో వివిధరకాలస్వీట్స్, పరిచయం లేని పదిరకాలపైన కూరలు వడ్డించడంతో తిన్నంత తిని వదిలేసిన ఆహారం ప్రపంచవ్యాప్తంగా ప్రతి రోజు టన్నుల కొద్దీఅంటే సుమారు వండిన దానిలో మూడవ వంతు ఆహారం వీధిపాలవుతోంది. ప్రతిరోజు లక్షలాది మంది ఆకలితో అలమటించే ఈ ప్రపంచంలో ముఖ్యంగా గృహాల్లో నుంచి 60శాతం చెత్తబుట్టల్లోకి చేరుతున్న వృధా అనేది మనుషుల మధ్య ఆర్థిక అంతరాలను పెంచుతూ దేశాల ఆర్థిక మూలాలను దెబ్బతీస్తోంది. దీన్ని గురించి ప్రభుత్వాలు, విజ్ఞులు కూడా తీవ్రంగా ఆలోచించాలి. వృధాను అరికట్టే విధానం మన జీవితంలో భాగమై నేటి యువతకు మార్గదర్శనం కావాలి. ప్రతిఇంట్లోనూ,లేదా ఫంక్షన్‌లోనూ సరిపడా ఆహారం చేయడానికే ప్రాధాన్యమివ్వాలి. ఒక వేళ ఆహారం మిగిలిపోతే అనాధాశ్రమాలకు, వృద్ధాశ్రమాలకు అందించి వారి ఆకలితీర్చే ప్రయత్నం చేయాలి. 'అన్నం పరబ్రహ్మ స్వరూపం' అన్న పెద్దల మాటలు నేడు అన్నం లాగే రుచించడం లేదు. మామూలు వంటల స్థానంలో కాంట్రాక్టు క్యాటరింగ్‌లు, ఫుడ్ సప్లయి సౌకర్యాలు పెరిగాక విస్తరిలోని ఆహారంలో సగం వినియోగం మరోసగం వృధా అవుతుంది. భోజన హోటళ్లలోను, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలోనూ ఎంతో ఖరీదుపెట్టి కొన్నఆహారం కూడా వృధా చేస్తున్నారు. కడుపు నిండిన వారి కన్నంబు పెట్టిన పారవైచు దాని ఫలితమేమి? ఫంక్షన్ హాలు బయట పారవేసిన విస్తర్లలో మిగిలిన ఆహారం కోసం కుక్కలతో పోట్లాడి మరీ ఆకలి




తీర్చుకునే అభాగ్యజీవులెందరో! ఇక నచ్చిన దైవాలకు, మెచ్చిన నాయకులకు గజమాల సత్కారాలు, పూలాభిషేకాలు, పాలాభిషేకాలు, వీధివీధిన ఫ్లెక్సీలు పేరిట ఎన్నో ఆర్థిక వనరులు నీళ్లప్రాయంగా ఖర్చుచేస్తున్నారు. విహార యాత్రలకు, వినోద కార్యక్రమాలకు, విందుభోజనాలకు, విచ్చలవిడి సౌకర్యాలకు ఒక ప్రణాళిక లేకుండా అప్పులు చేసి మరీ ఆడంబరంగా ఖర్చు చేస్తున్నారు. వన్ ప్లస్ వన్ ఆఫర్లకు ఆశపడి అవసరానికి మించి ఖరీదు చేస్తున్నారు. ఆర్థిక ఇబ్బందిలేనివారు, ఫంక్షన్‌లలో వేలు, లక్షలు ఖర్చుపెడుతూ ఏర్పాటు చేస్తున్న భోజనంతోపాటు,టిఫిన్స్, ఫ్రూట్స్, ఐస్‌క్రీమ్స్,కూల్‌డ్రింక్స్ రకరకాల పాన్‌లు, వినియోగం కంటే ఎక్కువ దుర్వినియోగం అవుతున్నా లెక్క చేయడంలేదు. మానవుని ప్రాథమిక అవసరాలన్నింటిలోనికి ముఖ్యమైనది ఆహారం. అది మనం పెట్టలేకపోయినా, పెట్టే వాళ్లను చూపించలేకపోయినా,కనీసం బతుకుకు ఆధారమైన ఆహార వ్యర్థాన్ని అరికట్టేందుకు పొదుపుపాటించే ప్రయత్నమన్నా చేయాలి. ప్రకృతి ప్రసాదించిన గాలి, నీరును కూడా వృధా చేసుకుని ప్రాణవాయువుల కోసం యంత్రాల మీద ఆధారపడుతున్నట్లే ఇంటివంటలను, మితమైన ఆరోగ్యకర భోజనాలను విస్మరించి వృధాచేస్తే అంతకుమించిన ఆర్థిక వనరుల్ని ఆస్పత్రులకు ఖర్చుచేయాల్సి ఉంటుంది. గంజినీళ్ల కోసం గంపెడాశతో ఎదురుచూసే పేదలు మదిలో మెదిలిన రోజు వృధా అరికట్టబడుతుంది. ఇక వండిన ఆహారం ఇలా ఉంటే దేశవ్యాప్తంగా పండిన ఆహార ధాన్యాలు గిట్టుబాటు ధరలు లేక నిల్వలకు శీతలగిడ్డంగులు సరిపోక పురుగుపట్టి పారబోస్తున్నది లోగుట్టు వ్యవహారం. పది మంది ఉన్న ఉమ్మడి సంసారాల్లో కూడా ఇంట్లో వంటలు మానేసి ఫాస్ట్‌ఫుడ్స్ కోసం వేలాదిగా డబ్బు ఖర్చు చేయడం ఆర్థిక వ్యవస్థ దెబ్బతినడానికి, అనారోగ్య సమస్యలు పెరగడానికి ముఖ్య కారణం. ఒక ప్రభుత్వాల,పెద్దల పర్యటనల కోసం, ఇతర ప్రభుత్వ ఖర్చుల కోసం, ఎంతో డబ్బు వృధా అవుతోంది. ప్రకృతి వనరుల దగ్గర నుండి ప్రాణం నిలబెట్టే ఆహారం దాకా అన్ని విషయాల్లో పొదుపు పాటిస్తేనే వ్యక్తిగత, దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టమవుతుంది. ●

# మాతృభాష పట్ల తగ్గుతున్న మక్కువ

ఒబ్బిని సన్యాసిరావు

కొందరు ఆవేశపరులు ఆంగ్లాన్ని దుమ్మెత్తిపోస్తూనే వారి బిడ్డలను మాత్రం ఇంగ్లీషు మీడియంలోనే చదివిస్తున్నారు. ఇక్కడ ఆ ఆవేశపరులు ఎవరంటే అడుగంటిపోతున్న తెలుగుభాషా సంస్కృతులకి ఆవేదన చెంది, వాటి పరిరక్షణకు పాటుపడేవారిపై ఈ ఆరోపణలు. ఇంచుమించు గత కొన్ని సంవత్సరాలుగా ఎక్కడో ఓ దగ్గర ప్రతి రోజూ వింటూనే ఉన్నాం. దీనికి ప్రధాన కారణం ఇక్కడ అమలు చేయబడుతున్న ఆంగ్లాక్షరమ్ 'కె' అక్షర ఆకారపు ఆర్థిక రాక్షసి. శిఖరాలు, లోయలుగా ప్రజలు విభజింపబడి, ముఖం చూసి బొట్టుపెడుతున్న చందాన, పాలనా విధానాలు అనుసరించడం వలన పైవిధమైన కలహాలు రేగుతున్నాయి. సమాజంలో ఈ కయ్యాల కల్లంలో నిలబడి కొందరు, బీదరికం పోవాలంటే ఆంగ్ల మాధ్యమమే శరణ్యం అన్నట్టుగా వితండవాదంతో వాదిస్తూ వత్తాసు పలుకుతున్నారు. అయితే గణాంకాలు మాత్రం ఆ వాదనను తోసిపుచ్చుతూ, నిరుద్యోగం పెచ్చు మీరుతుందని వక్కానిస్తున్నాయి. ఇంకా ఈ వాదాలు సార్వజనీనమైన సత్యాలను, మాతృభాషల్లో ప్రాథమిక విద్యని గరపడం శాస్త్రీయం. బహువిధాల మేలు కూడా. ఒప్పుకోవడానికి ససేమిరా ముందుకురావడం లేదు. ఇప్పటి సత్యానంతర కాలంలో జనం కేవలం రాజకీయుల ఆర్భాటాల, కోరికల, స్వీయ స్వార్థాలను నెరవేర్చుకోవడంలో పనిముట్లు అన్న కాలంలో పైవిధమైన వాదనలు, జగడాలు వెరసి జాతి అస్తిత్వ నిర్వీర్యాలు సాధారణమవుతున్నాయి. సమకాలీనంగా మళ్లీ ప్రపంచమంతా దేశీయ ప్రయోజనాల రక్షణ విధానాలు సంతరించుకుంటున్నాయి. డి-గ్లోబలైజేషన్ ఊపందుకుంది. మాతృభాషలు తల్లి వేళ్ల కవితా వృక్షాలకి, అవి శరీర నరాలై మల్లెపూల పొదలా మనిషిని పుష్పింపచేస్తాయి. పుట్టింటి మధురిమలని సరిగమల్లా పలికిస్తాయి. సెలయేటి తేట నీటిని దోసిళ్లతో తాగినట్లు తల్లి భాషని సఉలువుగా పలకొచ్చు. అదే పరభాషలైతే గొట్టపు బావుల్లో నుంచి నీటిని తోడుకున్నట్లు ప్రయాస పడాల్సి వస్తుంది. కవితా దినోత్సవాలు వస్తున్నాయి, పోతున్నాయి. కానీ తల్లి వేళ్లు అయిన భాషలు అడుగంటిపోతుంటే ఇంకెక్కడి కవి



త్వం.ఇంకెక్కడి కవితా దినోత్సవాలు. ఇంకెక్కడి స్వీయా నుభూతులు, సుందరానుభూతులు. ఇంకెక్కడి మైత్రీ తంతులు, తెలుగు నేల మీద భాషావేళ్లు నరికేస్తున్నారు. ఈ వేళ్లు సజీవంగా ఉంచడానికి ప్రయత్నాలు నూతిలో గొంతుల్లా ఉన్నాయి. ఆంగ్ల భాషా సమర్థవాద రాజకీయ నినాదాలు ఈ తెలుగు నేల మీద ఎలా ఉన్నా ఊరట చెందే విషయం ఏమిటంటే అటు కన్నడ నేల మీద ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మూలంగా, కన్నడ భాషని నామఫలకాల మీద తప్పనిసరిగా రాయాలన్న నిబంధన నూటికి తొంబై శాతం అమలు అవుతున్నది. అలాగే జార్ఖండ్ ప్రభుత్వం తాజాగా గిరిజన భాషలతో పాటు మాతృభాషల్లో ప్రాథమిక విద్యని బోధించడానికి నడుం కట్టింది. పాత్రికేయ వృత్తుల్లో కూడా ప్రాంతీయ భాషా పాత్రికేయులు నిశ్శబ్దనిర్మాతలుగా కొనియాడబడుతున్నారు. సత్యాన్వేషణలో, వాస్తవ కథనాలు అందించడంలో, వారెంతో ఆధారభూతులవుతున్నారు. కేంద్రవిద్యాలయాల్లో కూడా ప్రాథమిక తరగతులకి ఆయా మాతృభాషల్లో పుస్తకాలు రూపొందించబడుతున్నాయి. విద్యాహక్కులాగే, విద్యనేర్చుకునే, నేర్పించే హక్కు కూడా అవసరమని ఈ మధ్య అభిప్రాయం వెలిబుచ్చుతున్నారు. ఉపాధ్యాయుడు, విద్యార్థి పరస్పరం విద్య నేర్చుకోవడంలో సమంగా పాలుపంచుకొనప్పుడు పెత్తందారీ భాష అన్నస్థానాలుండవు. అన్ని భాషలు సమాన స్థాయిని అందుకుంటాయి. గాంధీ గారు సంపద అంతా ఒకే చోట పోగుబడడంకూడా హింస కిందికి వస్తుందన్నారు. అలాగే వికేంద్రీకరణ లేకపోవడం గాని, బహుభాషా సమాజంలో ఆయా భాషలకి తగు ప్రాధాన్యత ఇవ్వకపోవడం గానిహింస కిందే పరిగణించవచ్చు. మళ్లీ కవిత్వం దగ్గరికివస్తే జీవితమే కవిత్వం. మనం జీవిస్తున్న సమాజమే కవితా సందర్భనం. మన భాషా సంస్కృతుల అస్తిత్వమే మన కవితా ధార. కవిత్వం జ్ఞాన తపస్సుకి మూలం. మాతృభాష ప్రకృతికి దగ్గరి చుట్టం. ప్రకృతి ఎలా ప్రేరణని అందిస్తూ, స్ఫూర్తిదాయాకమవుతుందో తల్లిభాషలుకూడా అదే కోవలో మనిషిని ప్రజ్ఞాప్రతిభల దారిలో నిలబెడతాయి. ఓ ద్వంద్వ వైఖరి అవలంబించబడుతుంది మన రాజకీయాల్లో. దేశంలోని అన్నీ రంగాల్లోనూ విదేశీ వ్యాపారాలకు తలుపులు బార్లా తెరవడమైంది. తాజాగా కార్పొరేట్ స్కూల్స్ కూడా టేక్ ఓవర్ చేయబడుతున్నాయి. విదేశీ వర్గాలచే చట్టాలు చేయడమే గాని అమలు చేయడంలో శ్రద్ధ కానరాదు. ఎన్నికలు, సీట్లు, కొట్లాటలు, కేసులు, కోర్టులు ఇటువంటి సంప్రదాయమే రాజకీయాల్లో ఎక్కువగా చోటు చేసుకుంటుంది. భాషా, కళా, సంస్కృతి సంప్రదాయాలకి నామమాత్రంగా సమయం కేటాయిస్తారు. ●

# సిఏఏ విధివిధానాలు.. ఒక పరిశీలన

గుజరాత్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, హర్యానా, పంజాబ్‌లో 13జిల్లాలలో నిసిస్తున్న అఫ్ఘానిస్థాన్, బంగ్లాదేశ్, పాకిస్థాన్‌నుండి హింసించబడిన ముస్లిమేతర మైనారిటీలను హిందువులు, సిక్కులు, జైనులు,బౌద్ధులు హోంశాఖ ప్రకటన ప్రకారం రూపొందించబడిన నియమాలు ప్రకారం భారతీయ పౌరస్తవం కోసం దరఖాస్తు చేసుకోండి అని చెబుంది. ఈ నోటిఫికేషన్‌ను చాలా మంది పౌరసత్వ సవరణ చట్టం సిఏఏ సవరించిన సంస్కరణగా చెప్పారు. సిఏఏ పేరుతో ప్రజలను తప్పుదారి చాలా ప్రచారాలు మొదలయ్యాయి. నిశిత పరిశీలన అయితే పూర్తిగా భిన్నమైన కథను చెబుతుంది.

హోంశాఖ ఆర్డర్ 1955లో ఆమోదించిన పాత పౌరసత్వ చట్టం ప్రకారం జారీ చేయబడింది. సిఏఏ 2019 ప్రకారం కాదు. పైన పేర్కొన్న చట్టం ప్రకారం జిల్లాల 2018లో కూడా ఇదే విధమైన ప్రకటన జారీ చేయబడింది. 1955 చట్టం ప్రకారం, ఒక వ్యక్తి సహజత్వం లేదా రిజస్టేషన్ ద్వారా కూడా పౌరుడిగా మార వచ్చు. పౌరసత్వం కోసం ఇతర ప్రమాణాల మాదిరిగా కాకుండా, సహజత్వం కింద పౌరతసత్వం కోసం, భారతీయ సంతతి, జననం లేదా భారతీయ మూలం యొక్క అవసరాలు లేవు. ముందు 12 నెలల పాటు తప్పని సరిగా భారతదేశంలో నివసించాలి. అలాగే, ఈ 12 నెలలకు ముందు. ఆ వ్యక్తి పౌరసత్వం కోసం దరఖాస్తు చేయడానికి ముందు 13 నెలలపాటు తప్పనిసరిగా భారతదేశంలో నివసించాలి. అలాగే,ఈ 12 నెలలకు ముందు, ఆ వ్యకి 14సంవత్సరాలలో మొత్తం 11 సంవత్సరాలు భారతదేశంలో నివసిస్తూ ఉండాలి.మనం ఏం తెలుసుకోవాలి అంటే హోంశాఖ ప్రకటనను హిందూ-ముస్లిం డిబేట్‌గా చూపడానికి ప్రయత్నిస్తున్నవారు ఉద్దేశపూర్వకంగా సహజీకరణ పౌరసత్వంలోని కొన్ని ముఖ్యమైన అంశాలను దాచడానికి ప్రయత్నిస్తున్నారు. పైన పేర్కొన్న జిల్లాల్లో నివసిస్తున్న మూడు దేశాలకు చెందిన ముస్లిమేతరులను భారత ప్రభుత్వం

## పౌరసత్వంపై కేంద్ర హోంశాఖ ప్రకటన సారాంశం..

అధికారికంగా అస్పష్టమైన ఆధారాలతో పీడించబడిన మైనారిటీల కోసం సహజీకరణ ఎంపిక అందుబాటులో లేదు. పైన పేర్కొన్న జిల్లాల్లో నివసిస్తున్న మూడు దేశాలకు చెందిన ముస్లిమేతరులను భారత్ ప్రభుత్వం అధికారికంగా స్పష్టమైన ఆధారాలతో పీడించి బడిన మైనారిటీలుగా గుర్తించింది. పొరుగు దేశాలలో ఉన్న పరిస్థితుల ఆధారంగా, కొద్దిమంది హిందూ మైనారిటీల కోసం సహజీవన ప్రక్రియలో ప్రత్యేక ఏర్పాటు చేయబడింది. మతపరమైన హింసను ఎదుర్కొంటున్న పై కమ్యూనిటీలు తమ ప్రాణాలను, గౌరవాన్ని కాపాడుకోడానికి సరిహద్దు దాటవలసి వచ్చినందున ఈ మినహాయింపు అందించబడింది. అలాగే, భారత పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవాలనుకునే చట్టపరమైన వలసదారులకు, అన్ని నియమాలు ఒకే విధంగా ఉంటాయి. ముస్లింలు, ముస్లిమేతరులు అనే తారతమ్యం లేదు పాకిస్తాన్, బంగ్లాదేశ్, అఫ్ఘనిస్తాన్ నుండి ముస్లింలు కూడా అందరిలాగే చట్టపరమైన మార్గాల ద్వారా భారతీయ పౌరులు కావచ్చు. సిఏఏ కింద అందించబడిన మినహాయింపులు పైన చెప్పిన ముస్లిం శరణార్థులకు అందుబాటులో ఉండవని గుర్తుంచుకోవాలి. సిఏఏ 2019 కాదు 1955 చట్టం. ఇది సిఏఏ బ్యాక్‌డోర్ ఎంట్రీ వంటి అన్ని కుట్ర సిద్ధాంతాలకు సరైన సమాధానం.

నోటిఫికేషన్ ప్రకారం, మూడు దేశాలకు చెందిన మైనారిటీలు మాత్రమే ప్రస్తుతం భారతదేశంలో చట్టబద్ధంగా పౌరసత్వం పొందగలరు. ఉదాహరణకు,దీర్ఘకాలిక వీసాలపై వచ్చినవారు. యాదృచ్ఛికంగా,దరఖాస్తు చేస్తున్నవారిలో ఎక్కువ మంది దీర్ఘకాలిక వీసాపై ఉన్నవారు. వారు భారతదేశంలోని 14 సంవత్సరాలలో 11 సంవత్సరాల నివాస అవసరాన్ని కూడా నెరవేర్చవలసి ఉంటుంది. (సిఏఏ 2019 ప్రకారం కేవలం ఐదు సంవత్సరాలు మాత్రమే కాకుండా)మయన్మార్‌లోని రోహింగ్యాలను భారతదేశంలో స్థిరపడనివ్వడం లేదని ఒక వర్గం ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. పాకిస్థాన్ కేస్ స్టడీ దీనికి సంబంధించిన సందేహాలను తొలగిస్తుంది. అధికారికంగా, 55,000 మంది రోహింగ్యాలు నేడు పాకిస్తాన్‌లో నివసిస్తున్నారు.చాలా మంది కరాచీలోని అర్కనాబాద్ పరిసరాల్లో ఉన్నారు. 1962లో బర్మాలో సైనిక అణచివేత పాలన అధికారంలోకి వచ్చిన తర్వాత, వాస్తవానికి 300,000 మంది వరకు ఉండే ఈ రోహింగ్యా కుటుంబాల్లో చాలా మంది కరాచీకి వచ్చారు. పాకిస్తాన్ చేరుకుని అర్ధశతాబ్దం గడిచినా, కరాచీలోని రోహింగ్యాలు ఇప్పటికీ పౌరసత్వం పొందలేకపోయారు. గత మూడేళ్లలో జనవరి 1,2017 నుండి ఆగస్టు 3, 2020 వరకు 2,063 మంది పాకిస్తానీయులతో సహా మొత్తం 2,664 మంది విదేశీయలకు భారత పౌరసత్వం మంజూరు చేయబడింది. భారత పౌరసత్వం పొందేందుకు మిగిలిన 601 మంది ఇతర 42 దేశాలకు చెందిన వారు అని ఆర్టీఐ దరఖాస్తుపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఈ కథనం స్పష్టం చేసినట్లుగా, పౌరసత్వం కోసం హోంశాఖ నోటిఫికేషన్, సిఏఏ 2019 మధ్య ఎటువంటి సంబంధం లేదు. ధృవీకరించబడని వార్తలకు ప్రతిస్పందించే సమయంలో సామాన్య ప్రజలు సంయమనం పాటించాలి, సంక్షోభ సమయంలో ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలి. అన్నింటి కంటే, ఇతర మార్గాల ద్వారా మనపై ఒత్తిడి చేయడంలో విఫలమైనందున మనదేశం లోపల నుండి బలహీనపడాలని పొరుగు దేశాలు కోరుకుంటున్నాయి.

**-ఇన్షావార్సీ ఫ్రాంకోఫోన్, జర్నలిజం అధ్యయనం, జామియా మిలియా ఇస్లామియా.**


# మళ్లీ అతడే అధ్యక్షుడు..

## 24 యేళ్లుగా అధికారంలోనే పుతిన్!

## గూఢచారి నుంచి అధ్యక్షుడి వరకు..

**మాస్కో, మార్చి 18:** ప్రధానిగా, అధ్యక్షుడిగా కలిపి గత 24 యేళ్లుగా అధికారంలో కొనసాగుతోన్న పుతిన్.. ఈ పదవీకాలం పూర్తయితే రష్యాను సుదీర్ఘకాలం పాలించిన నేతగా రికార్డు సృష్టించనున్నారు. ఒకే పార్టీ లేదా వ్యక్తి దశాబ్దాల పాటు అధికారంలో కొనసాగడం ప్రజాస్వామ్య దేశాల్లో అరుదు. కానీ, పలు దేశాల పాలనా పగ్గాలు ఎక్కువకాలం కొందరి చేతుల్లోనే ఉండిపోతున్నాయి. తాజాగా జరిగిన రష్యా అధ్యక్ష ఎన్నికల్లో 87 శాతం ఓట్లతో పుతిన్ భారీ విజయం సాధించడం కూడా ఈ కోవలోనే వస్తుంది. తాజా ఫలితంతో మరో ఆరేళ్ల పాలనను ఆయన చేతుల్లోనే ఉంచుకోనున్నారు. గత 24 యేళ్లుగా అధికారంలో (ప్రధానిగా, అధ్యక్షుడిగా కలిపి) కొనసాగుతోన్న ఆయన.. ఈ పదవీకాలం పూర్తయితే రష్యాను సుదీర్ఘకాలం పాలించిన నేతగా రికార్డు సృష్టించనున్నారు. ఈ నేపథ్యంలో ఓ గూఢచారి నుంచి సుదీర్ఘకాలంగా దేశాన్ని పాలిస్తూ ఎదురులేని నేతగా పుతిన్ ఎదిగిన క్రమాన్ని పరిశీలిస్తే..

**ఎందరో దేశాధినేతలు మారినా..** పుతిన్ రష్యా పాలనా పగ్గాలు చేపట్టినప్పటి నుంచి పలు దేశాల్లో అనేకమంది పాలకులు మారారు. 24 యేళ్ల పుతిన్ అధికార ప్రస్థానం.. ఎనిమిది ఆస్ట్రేలియన్ పార్లమెంటరీ పర్యాయాలకు సమానం. అంటే.. అక్కడ మూడుసార్లు పాలకపక్షం మారగా, ఎనిమిది మంది ప్రధానులను చూసింది. అమెరికాలో ఐదుగురు అధ్యక్షులు



మారారు. ఈ రెండున్నర దశాబ్దాల్లో బ్రిటన్‌కు ఏడుగురు వేర్వేరు ప్రధానులు వచ్చారు. భారత్‌లోనూ ముగ్గురు ప్రధానులు మారగా, మన్మోహన్‌సింగ్, నరేంద్రమోడీ పదేళ్ల చొప్పున అధికారంలో ఉన్నారు.

**గూఢచారి నుంచి అధ్యక్షుడి వరకు..** న్యాయశాస్త్రం పూర్తి చేసిన పుతిన్.. 1975లో రష్యా గూఢచార సంస్థ కెజిబిలో చేరారు. 1991లో రాజకీయ ప్రవేశం చేసిన ఆయన.. సెయింట్ పీటర్స్ బర్గ్ డిప్యూటీ మేయర్‌గా బాధ్యతలు చేపట్టారు. 1998లో రష్యా సెక్యూరిటీ సర్వీసెస్‌కు అధిపతిగా అప్పటి అధ్యక్షుడు బోరిస్ యెల్సిన్ నియమించారు. 1999లో అప్పటి ప్రధానమంత్రిని తొలగించిన యెల్సిన్.. 46 యేళ్ల పుతిన్‌ను ఆ స్థానంలో భర్తీ చేశారు. ఆ తర్వాత కొన్ని నెలలకే ఆయన రాజీనామా చేయడంతో తాత్కాలికంగా అధ్యక్ష బాధ్యతలను పుతిన్ చేపట్టారు. అనంతరం 2000లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో గెలవడంతోపాటు రెండోసారి ఆ బాధ్యతల్లో కొనసాగారు. రాజ్యాంగం ప్రకారం.. వరుసగా మూడోసారి అధ్యక్షుడిగా కొనసాగే అవకాశం లేకపోవడంతో 2008లో ప్రధాని పదవి చేపట్టారు. ఈ సమయంలోనే అధ్యక్ష పదవీకాలాన్ని ఆరేళ్లకు పెంచుతూ రాజ్యాంగ సవరణ చేశారు. మళ్లీ 2012లో మరోసారి అధ్యక్ష పగ్గాలు చేపట్టిన పుతిన్.. 2018లో నాలుగోసారి ఎన్నికయ్యారు. తాజా (2024 ఎన్నికల్లో) గెలుపుతో ఐదోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టనున్న ఆయన.. మరో ఆరేళ్లు పాలించేందుకు సిద్ధమయ్యారు.

ఇలా 1999లో తొలిసారి రష్యా పాలనా పగ్గాలు చేపట్టిన పుతిన్.. గత 24 యేళ్లుగా ఆ దేశ ప్రధానిగా, అధ్యక్షుడిగా కొనసాగుతూనే ఉన్నారు. ఈ పూర్తి పదవీకాలం అధికారంలో కొనసాగితే.. 29 యేళ్లు సోవియట్‌ను పాలించిన జోసెఫ్ స్టాలిన్‌ను (1924 నుంచి 1953) అధిగమిస్తారు. దాంతో 200 యేళ్లలో సుదీర్ఘకాలం రష్యాను పాలించిన నేతగా పుతిన్ రికార్డు సృష్టించనున్నారు.

## ఆప్‌నేత సత్యేందర్ జైన్‌కు సుప్రీంలో చుక్కెదురు



**న్యూఢిల్లీ, మార్చి 18:** మనీలాండరింగ్ కేసులో ఆప్ నేత సత్యేందర్ జైన్ సాధారణ బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు సోమవారం కొట్టేసింది. ఇప్పటికే మధ్యంతర బెయిల్‌పై బయట ఉన్న ఆయన్ను వెంటనే లొంగిపోవాలని న్యాయమూర్తులు బేలా ఎం త్రివేది, పంకజ్ మిథాల్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. లొంగి పోయేందుకు వారం రోజుల గడువు ఇవ్వాలంటూ జైన్ న్యాయ వాది చేసిన అభ్యర్థనను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. వైద్య కారణాతో 2023 మే 26న జైన్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. వైద్య కారణాలతో 2023 మే 26న జైన్‌కు మధ్యంతర బెయిల్ మం జూరు చేసిన అత్యున్నత న్యాయస్థానం దానిని పొడిగిస్తూ వచ్చింది. 2015-16 సమయంలో జైన్ సంస్థలకు హవాలా నెట్ వర్క్ ద్వారా పలు షెల్ కంపెనీల నుంచి సుమారు రూ.4.81 కోట్లు ముట్టినట్లు ఇడి దర్యాప్తులో గుర్తించింది. ఈ క్రమంలో ఆయన కుటుంబానికి చెందిన రూ.4.81 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్‌చేసింది. 2022 మే 30న ఆయన్ను అరెస్టు చేసింది.

## బంగారం స్మగ్లింగ్ కేసులో నేపాల్ మాజీ స్పీకర్

**ఖాట్మండు, మార్చి 18:** నేపాల్ ప్రతినిదుల సభ సీనియర్‌సభ్యుడు, అధికార పార్టీకి చెందిన ఎంపి మాజీ స్పీకర్ కృష్ణబహాదూర్ మహారాను పోలీసులు అరెస్టుచేసారు. భారీ ఎత్తున బంగారం స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న కేసుల్లో మాజీ స్పీకర్‌ప్రమేయం ఉందని పోలీసులు నిర్ధారించారు. ప్రధాని పుష్పకమాల్‌దహాల్‌ప్రచండ అధికార నేపాల్ కమ్యూనిస్టుపార్టీ మవోయిస్టు సెంటర్‌కు చెందిన కీలక నాయకుడు. కపిలవాస్తు జిల్లాలోని పకాడి వద్ద ఆయన్ను అరెస్టుచేసారు. అక్కడినుంచి భైరాహవా ఎయిర్‌పోర్టునుంచి రాజధానికి తీసుకు వచ్చారు. రాజధానికి చేరినవెంటనే 65 ఏళ్ల మహారాను నేపాల్ పోలీసులు సిఐబి విభాగం అదుపులోకి తీసుకుంది. ఇందుకు సంబంధించి మహారా పై కేసు నమోదయిందని, ఇందుకు సంబంధించి పూర్తి వివరాలతో నివేదికను అటార్నిజనరల్ కార్యాలయానికి పంపించామని తెలిపారు. మహారా రిమాండ్‌ను పొడిగించేందుకు ఆయన్ను కోర్టులో హాజరుపరుస్తున్నట్లు తెలిపారు. నేపాల్ డిప్యూటీ ప్రధాని హోంమంత్రి రబీ లమిచానే మాట్లాడుతూ భారీ ఎత్తున బంగారం స్మగ్లింగ్‌పై విచారణ కమిషన్‌లోభాగంగానే అరెస్టుజరిగిందని కమిషన్‌కుహైకోరుప్ట మాజీ చీఫ్‌జడ్జి నేతృత్వంలో విచారణ నివేదికను కూడా అందచేసారని తెలిపారు. మాజీ స్పీకర్ మహారాతోపాటు నేపాల్ పోలీస్ చీఫ్, కమ్యూనిస్టుపార్టీ ఆఫ్ నేపాల్ యుఎంఎల్ నాయకుడు సర్బేంద్ర ఖనాల్‌లను విచారించాలని కూడా సిఫారసులు చేసింది. విచారణ కమిషన్ నివేదికను



ప్రధానికి పంపించారు. అంతేకాకుండా విచారణకమిషన్ సిఫారసులు అమలుకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. దీనితో వెంటనే విచారణను ప్రారంభించిన సిఐబి నేపాల్ మాజీ స్పీకర్‌పై వేటువేసింది. ముందుగా మోటార్ బైక్ బ్రేక్‌షూస్ లో ఉంచి 60 కిలోల బంగారాన్ని రవాణాచేసారని, తొమ్మిది కిలోల బంగారాన్ని ఈసిగరెట్లలో ఉంచి రవాణాచేసినట్లు కమిషన్ నివేదికలో పొందుపరిచింది. మహారా కుమారుడు రాహుల్ కూడా తొమ్మిది కిలోల బంగారం స్మగ్లింగ్‌లోఅనుమానితుడుగా ఉన్నారు. అంతేకాకుండా గత ఏడాది రాహుల్‌ను సిఐబి అరెస్టుచేసింది. తండ్రీకొడుకులిద్దరూ కూడా చైనా బంగారం స్మగర్లుగా కొనసాగుతున్నట్లు సిఐబి గుర్తించింది. గత ఏడాది దీపేష్ పున్ అనే వ్యక్తినిఅరెస్టుచేసి 60.716 కిలోల బంగారం స్మగ్లింగ్‌కేసు నమోదుచేసింది. వెంటనే స్వాధీనం కూడాచేసుకుంది. దీపేష్ వాస్తవానికి ఆల్ నేపాల్ నేషనల్‌ఫ్రీ స్టూడెంట్స్‌యూనియన్ ప్రధానకార్యదర్శిగా ఉన్నారు. స్మగ్లింగ్‌లో కింగ్‌పిన్‌గా ఉన్న దావా చిరింగ్‌కు అత్యంత సన్నిహితుడని తేల్చారు.

## ఢిల్లీ జల్‌బోర్డు కేసులోనూ.. ఇడి సమన్లకు కేజ్రీవాల్ డుమ్మా



**న్యూఢిల్లీ, మార్చి 18:** దేశ రాజధానిలోని నీటి మండలిలో అవకతవకలకు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) దర్యాప్తు ముమ్మరం చేసింది. ఈ క్రమం లోనే ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సమన్లు జారీచేయగా, విచారణ్‌కు ఆయన గైర్హాజరయ్యారు. ఈ కేసులో సోమవారం ఇడి కార్యాలయానికి వచ్చి వాంగ్మూలం ఇవ్వాలని సిఎంకు ఆదివారం సమన్లు జారీచేశారు. అయితే వీటిపై ఆమ్ ఆద్మీ పార్టీ స్పందిస్తూ, నోటీసులు చట్టవ్యతిరేకమని ఆరోపించింది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కేంద్రంలోని బిజెపి దర్యాప్తు సంస్థలతో కేజ్రీవాల్‌ను టార్గెట్ చేసిందని దుయ్యబట్టింది. సోమవారం విచారణకు సిఎం హాజరుకారని వెల్లడించింది. కానీ మనీలాండరింగ్ చట్టం కింద కేజ్రీవాల్‌కు సమన్లు జారీ అయిన రెండోకేసు ఇది. ఇప్పటికే ఢిల్లీ మద్యం కేసులో ఆయనపై అభియోగాలు రాగా, ఇడి పలుమార్లు నోటీసులు జారీచేసింది. అవి న్యాయ విరుద్ధమైనవిగా పేర్కొంటూ విచారణకు సిఎం గైర్హాజరయ్యారు. ఈ వ్యవహారంపై కోర్టులో విచారణ పెండింగ్‌లో ఉంది. ఈ క్రమంలోనే ఈ నెల 21న దర్యాప్తు సంస్థ ఎదుట హాజరుకావాలని ఇడి ఇటీవల తొమ్మిదో సారి సమన్లు పంపింది.

## అఫ్ఘానిస్థాన్‌లో పాక్ వైమానిక దాడులు: 8 మంది మృతి

**కాబుల్, మార్చి 18:** ఆఫ్ఘానిస్థాన్‌లో పాక్ సైన్యం సోమవారం వైమాణిక దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో 8మంది మరణించినట్లు తాలిబన్ ప్రభుత్వ ప్రతినిధి జబిహుల్లా ముజాహిద్ తెలిపారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఆరుగురు పిల్లలు ఉన్నట్లు వెల్లడించారు. పాక్ సరిహద్దుకు సమీపంలోని పక్త్వికా ప్రావీన్సుల్లో పాక్ దాడులకు పాల్పడిందని పేర్కొన్నారు. ఈ అటాక్స్‌ను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఇవి తమ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘిం చడమేనని అభివర్ణించారు. ఇటీవల పాక్‌భూ భాగంలోనూ దాడులు జరగ్గా ఏడుగురు పాక్ సైనికులు మరణించారు. దీనికి తప్పకుండా ప్రతీకారం తీర్చుకుంటామని ఆ దేశ అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారీ ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే అఫ్ఘన్ భూభాగంపై పాక్ దాడులకు పాల్పడడం విశేషం. 2021లో తాలిబన్ ప్రభుత్వం అధి



కారాన్ని చేపట్టినప్పటి నుంచి పాక్, ఆఫ్ఘానిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. ఆఫ్ఘాన్‌లోని ఉగ్రవాదులు తరచూ తమపై దాడులకు పాల్పడుతున్నాయని పాక్ ఆరోపిస్తున్నది. అలాగే పాక్‌లో ఉన్న తెహ్రీక్-ఇ-తాలిబన్ వంటి ఉగ్రవాద సంస్థలు ఆఫ్ఘాన్ సరిహద్దుల్లో పనిచేస్తున్నాయి. 2022లోనూ పాక్ దాడి చేయగా 47 మంది చనిపోయినట్లు తాలిబన్లు ప్రకటించారు. దీంతో రెండు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

### బాలికపై డిఎస్‌పి లైంగిక దాడి: కేసు నమోదు, అరెస్టు

**గువాహతి, మార్చి 18:** తన ఇంట్లోపనిచేసే మైనర్ యువతిపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఫిర్యాదులు రావడంతో డిఎస్‌పి స్థాయి అధికారిని అసోం పోలీసులు అరెస్టు చేసారు. గోలాఘాట్‌జిల్లాలో లచిత్‌బోర్పుఖన్ పోలీస్ అకాడమిలో డిఎస్‌పిగా పనిచేస్తున్న కిరణ్‌నాథ్ అని పోలీసులు చెప్పారు. ప్రాథమికంగా కేసు నమోదుచేసిన పోలీసులు ముందురోజు సాయంత్రం ఆయన్ను అరెస్టు చేసారు. 15 ఏళ్ల బాలిక తనను అనేక పర్యాయాలు లైంగికంగా వేధించాడని, తన ఇంట్లోనే బంధించి తనను హింసిచే వాడని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. బాలిక కుటుంబసభ్యులు ఈ సమాచారంతో పోలీసులకు ఫిర్యాదుచేయడంతో ఐపిసి 376 లైంగిక దాడి, 506 నేరపూరితంగా భయకంపితులనుచేయడం, పోక్సో చట్టం సెక్షన్ ఆరు కింద కేసునమోదు చేసినట్లు డిజిపి జిపిసింగ్ తెలిపారు. ఆధారాలు లభించడంతో కిరణ్‌ను అరెస్టు చేసారన్నారు. బాలిక ఆమె తల్లితండ్రులనుంచి వాంగ్మూలం సేకరించిన తర్వాత దర్యాప్తును వేగవంతంచేసినట్లు డిజిపి తెలిపారు.

### బెంగాల్ కొత్త డిజిపిగా వివేక్ సహాయ్

**కోల్‌కత్తా, మార్చి 18:** పశ్చిమబెంగాల్‌కు కొత్త డిజిపిని నియమించారు. సీనియర్ ఐపిఎస్ అధికారి వివేక్ సహాయ్‌ను కొత్త డిజిపిగా బెంగాల్‌ప్రభుత్వం నియమించింది. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు డిజిపిని మార్చిన సంగతి తెలి సిందే. సాయంత్రం ఐదు గంటల్లోపు ముగ్గురు సీనియర్ల జాబితాను అందించాలని కూడా ఎన్నికల సంఘం ఆదేశించింది. వీటితో



ప్రస్తుత డిజిపి రాజీవ్ మల్లిక్‌ను తప్పించి ఆయన స్థానంలో సహాయ్‌ను నియమించారు. 1988 బ్యాతచ్ ఐపిఎస్ అధికారి అయిన సహాయ్ పలు విభాగాల్లోపనిచేసి సమర్థుడిగా పేరు తెచ్చుకున్నారు. కాగాప్రస్తుత డిజిపి రాజీవ్‌మాలిక్ 2016 అసెంబ్లీ ఎన్నికలు, 2019లోక్‌సభ ఎన్నికల సమయంలో కూడా విధులనుంచి తప్పిం చారు. ఆయనపై ఎన్నికల్లో అనేక వివాదాస్పద ఫిర్యాదులు రావడంతో ఈసారి కూడా మమతా ఆయన్ను డిజిపి హోదానుంచి తప్పించారు. ఆయన్ను ఇన్ ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ శాఖకు తరలించారు.



## బీహార్‌లో లోక్‌సభ సీట్ల పంపకం ఖరారు

### బిజెపి 17, జెడియు16, చిరాగ్ ఐదు

**పాట్నా, మార్చి 18:** బీహార్ లోక్‌సభ స్థానాలకు సంబంధించి ఎన్డీయే మిత్రపక్షాలమధ్య సీట్ల పంపకం ఖరారయింది. బిజెపి 17 స్థానాల్లో పోటీచేస్తుంటే బీహార్‌లో అధికారంలో ఉన్న జనతాదళ్ యునైటెడ్ 16 స్థానాలు, చిరాగ్‌పాశ్వాన్ ఆధ్వర్యంలోని ఎల్జెపి ఐదుస్థానాల్లో పోటీ చేస్తుంది. అలాగే మాజీ సిఎం జితన్‌రామ్ మాంజి హుందూస్థాన్ అవామ్‌మోర్చా, ఉపేంద్ర కుష్వాహా ఆర్ఎల్లెమ్ పార్టీలు చెరొక స్థానంలో పోటీచేస్తాయి. బీహార్‌లోని మొత్తం 40 స్థానాల్లో ఎన్నికలు పోల్‌షెడ్యూలు విడుదలచేసిన 40 రోజుల పాటు కూడా కొనసాగుతుంది. ఏడు విడతల్లోను 40 స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘంప్రకటించింది. బీహార్‌లో నెలకొన్న రాజకీయ అనిశ్చితి, ఇతరత్రా శాంతిభద్రతల సమస్యల కారణంగా ఈసీ ఈ నిర్ణయం ప్రకటించింది. ముందుగా రాష్ట్రాలనుంచి అభిప్రాయాలను తీసుకున్న తర్వాతనే ఎన్నికల సంఘం దశలవారీగా పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు చేసింది.

## హెడ్‌కానిస్టేబుల్ కాల్పుల్లో టీచర్ మృతి

**లక్నో, మార్చి 18:** పరీక్షల విధుల్లో ఉన్న స్కూలు టీచర్‌ను సెక్యూరిటీ విధుల్లో ఉన్న పోలీస్ హెడ్ కానిస్టేబుల్ గన్‌తో కాల్పులు జరిపి చంపేసాడు. మద్యం సేవించి ఉన్న ఆ పోలీస్ పొగాకు ఇవ్వనుందుకుగాను టీచర్‌ను హత్యచేసాడు. ఉత్తరప్రదేశ్‌లోని ముజఫరానగర్‌లో ఈదారుణం జరిగింది.వారణాసికి చెందిన విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ ఉపాధ్యాయులు కలిసి పోలీస్‌భద్రత మధ్య బోర్డు హైస్కూలు పరీక్షల జవాబు పత్రాలను పలు కాలేజిలకు వాహనంలో తరలించారు. ఆదివారంరాత్రి చివరిగా ముజఫర్ నగర్‌లోని కాలేజికి వాటిని తెచ్చారు. అయితే వాహనంలో ఉన్న పోలీస్ హెడ్‌కానిస్టేబుల్ చందర్‌ప్రకాష్ మద్యం సేవించి ఉన్నాడు. ప్రభుత్వ ఉపాధ్యాయుడైన ధర్మేంద్రకుమార్‌ను పొగాకు అడిగాడు. ఆ టీచర్ ఇవ్వకపోవడంతో వారిమధ్య వాగ్వాదం జరిగింది. ఈ నేపథ్యంలో తన వద్ద ఉన్న సర్వీస్‌గన్‌తో ధర్మేంద్రకుమార్‌పై కాల్పు లు



జరిపాడు. తీవ్రంగా గాయపడిన అతడిని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. మరోవైపు ఉపాధ్యాయుడు ధర్మేంద్రకుమార్‌పై కాల్పులు జరిపి హత్యచేసిన పోలీస్ హెడ్‌కానిస్టేబుల్ చందంప్రకాష్‌పై పోలీసులు కేసు నమోదు చేసారు. ఏం జరిగిందన్న అంశంపై వాహనంలో ఉన్న మిగిలిన వారిని కూడా ప్రశ్నించారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారు.

## నేను సోనియా గాంధీతో భేటీ కాలేదు.. అది రాహుల్ పొలిటికల్ స్టంట్ : అశోక్ చవాన్

**ముంబయి, మార్చి 18:**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రస్తావించిన సీనియర్ లీడర్ని తాను కాదని బిజెపినేత, రాజ్యసభఎంపి అశోక్ చవాన్ అన్నారు. రాజీనామా తర్వాత తాను సోనియా గాంధీతో భేటీ కాలేదని స్పష్టం చేశారు. ముంబయిలో జరిగిన భారత్ జోడో న్యాయ్ యాత్ర ముగింపు కార్యక్రమంలో రాహుల్ మాట్లాడుతూ ఇక్కడ నేను పేర్లు ప్రస్తావించ దలుచుకోలేదు. మహారాష్ట్రకు చెందిన ఒక సీనియర్ నేత కాంగ్రెస్‌ను వీడారు. ఆయన మా అమ్మతో మాట్లాడుతూ సోనియాజీ వారితో పోరాడే శక్తి నాకు లేదు. నేను జైలుకు వెళ్లాల నుకోవడం లేదు. ఇలా మాట్లాడుతున్నందుకు సిగ్గుగా అనిపిస్తోంది అని కన్నీటిపర్యంతమ య్యారు అని అన్నారు. ఈ వ్యాఖ్యలు అశోక్ చవాన్‌ను ఉద్దేశించే అని వార్తలు వచ్చాయి. దీనిపై ఆయన వీడియో సందేశం విడుదల చేశారు. ఆయన చెప్పింది నా గురించే అయితే ఆ మాటలు నిరాధారమైనవి. నేను రాజీనామా చేసేవరకు ఆ విషయం ఎవరికీ



తెలీదు. నా నిర్ణయం ప్రకటించేవరకు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలోనే పని చేశాను. నేను సోనియాగాంధీతో భేటీ కాలేదు. నేను ఆమెతో మాట్లాడి, కన్నీరు పెట్టుకున్నానన్నది నిరాధారమైనవ్యాఖ్య. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రకటనలు చేశారు అని ఆ వార్తలను తోసిపుచ్చారు. ఇదిలాఉంటే, ఈ మాజీ సిఎంపై పలు కేసులున్నాయి.ఆదర్శ్‌హౌసింగ్ సొసైటీ కుంభకోణంలో ప్రమేయముందన్న ఆరోపణలతో 2010లో సిఎం పదవికి రాజీనామా చేశారు.

## కాంగ్రెస్ రెబల్ ఎమ్మెల్యేల అనర్హతపై స్టేకు సుప్రీం నిరాకరణ



**న్యూఢిల్లీ, మార్చి 18:** హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ రెబల్ ఎమ్మెల్యేలపై ఆ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ విధించిన అనర్హత వేటుపై స్టే విధించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. దీనిపై దాఖలైన పిటిషన్‌పై సోమవారం విచారణ జరిపిన జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం అసెంబ్లీ స్పీకర్‌కు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా దీనిపై స్పందన తెలియజేయాలని కోరింది. ఆరుగురు ఎమ్మెల్యేలు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ కోర్టు పరిధిలో ఉన్నందున అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనేందుకు ఓటుహక్కును వినియోగించుకునేందుకు వారిని అనుమతించకూడదని స్పష్టం చేసింది. ఈ ఆరు స్థానాలో ఉప ఎన్నికలు నిర్వహించాలని ఇసి ప్రకటించిన నేపథ్యంలో దానిపై స్టే విధించే అంశాన్ని పరిశీలించాల్సి ఉందని తెలిపింది. తదుపరి విచారణను మే 6కు వాయిదా వేసింది. సార్వత్రిక ఎన్నికల కోసం ఇటీవల షెడ్యూల్ ప్రకటించిన ఎన్నికల సంఘం హిమాచల్‌ప్రదేశ్‌లో అనర్హత వేటు పడిన ఆరుస్థానాల్లో ఉప ఎన్నిక చేపట్టేందుకు సిద్ధమైంది. ఇందుకు మే 7నుంచి నామినేషన్ల స్వీకరణ ఉంటుందని ప్రకటించింది. గత నెలలో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో పార్టీ విప్ ధిక్కరించి ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారు. వీరిపై ఫిబ్రవరి 29న స్పీకర్ అనర్హత వేటు విధించారు. దీనిపై వారంతా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మరోవైపు ఎమ్మెల్యేలపై వేటుతో అసెంబ్లీలో కాంగ్రెస్ సంఖ్యాబలం 40 నుంచి 34కి పడిపోయింది.

## 'ప్రమాణస్వీకారానికి జైలు నుంచి పార్లమెంటుకు తీసుకెళ్లండి': ఢిల్లీ కోర్టు

**న్యూఢిల్లీ, మార్చి 18:** మద్యం కుంభకోణం కేసులో మనీలాండరింగ్‌కు సంబంధించి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆమ్ ఆద్మీ పార్టీ నేత సంజయ్‌సింగ్ ప్రస్తుతం జైల్లో ఉన్న సంగతి తెలిసిందే. రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన ఆయనను ప్రమాణస్వీకారం కోసం మార్చి 19న తీహాడ్ జైలు నుంచి పార్లమెంటుకు తీసుకెళ్లాలని ఢిల్లీ కోర్టు ఆదేశించింది. ఇందుకు అవసరమైన భద్రత కల్పించాలని జైలు అధికారులకు సూచించింది. రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేయడం కోసం 19,03,2023న నిందితుడిని పార్లమెంటుకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేయండి. అది పూర్తయిన తర్వాత జైలుకు సురక్షితంగా తీసుకురండి' అని తీహాడ్ జైలు సూపరింటెండెంట్‌కు ప్రత్యేక న్యాయమూర్తి ఎంకె. నాగ్‌పాల్ ఆదేశాలు జారీ చేశారు. ఆ సమయంలో సంజయ్‌సింగ్ మొబైల్ వాడకుండా చూ




డడంతో పాటు ఇతర నిందితులు, సాక్షులు, మీడియాతోనూ సంభాషించకుండా చూడాలని అందులో పేర్కొన్నారు. కేవలం అతడి న్యాయవాది, కుటుంబసభ్యులతో మాత్రమే మాట్లాడేందుకు అనుమతిచ్చారు. ఇదిలా ఉంటే, ఆప్ నేత సంజయ్‌సింగ్ రాజ్యసభపదవీకాలం ఈ యేడాది జనవరి 27తో ముగిసింది. ఈ క్రమంలోనే సంజయ్‌ని ఆమ్ ఆద్మీపార్టీ రెండోసారి ఎంపిగా నామినేట్ చేసింది. అయితే ఢిల్లీ మద్యం కుంభకోణానికి సంబంధించి నమోదైన సిబిఐ కేసు ఆధారంగా దర్యాప్తు చేస్తోన్న ఇడి, సంజయ్ సింగ్‌ను గతేడాది అక్టోబర్ 4న అరెస్టు చేసింది.

# బిఆర్ఎస్, బిజెపి కుట్రలను ఛేదించే సమర్థుడు సిఎం రేవంత్

## ప్రలోభపెట్టి పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించింది కెసిఆర్ కాదా?: పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** బిఆర్ఎస్, బిజెపి కుట్రలకు బలికావడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతకానివాడు కాదని దెబ్బకు దెబ్బ తీస్తాం మా ప్రభుత్వాన్ని ఐదేళ్లు ఎలా కొనసాగించుకోవాలో మాకు తెలుసు అని పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ పార్టీ ఫిరాయింపులపై బిఆర్ఎస్ తీరు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని అన్నారు. పదేళ్ళలోల విచ్చలవిడిగా ఫిరాయింపులను ప్రోత్సహించింది కెసిఆర్ కాదా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్, టిడిపి, బిఎస్పీపి, చివరకుసిపై ఎమ్మెల్యేలను కూడా ప్రలోభపెట్టి బిఆర్ఎస్‌లో చేర్చుకోలేదా అని నిలదీశారు. తెలంగాణ పునర్నిర్మాణం పేరుతో శాసనసభ్యులను చేర్చుకున్నది మీరు కాదా రాంమోహన్‌రెడ్డి అడిగారు. పదేళ్ళలో మొత్తం 39 మంది ప్రతిపక్ష ఎమ్మెల్యేలను బిఆర్ఎస్‌లోకి చేర్చుకున్నారు అని చరిత్రను వివరించారు. 2014లో 23మంది ప్రతిపక్ష ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకున్నారు. ఇందులో 12మంది టిడిపి నుంచి ఐదుగురు కాంగ్రెస్ నుంచి వైసిపి నుంచి 3, బిఎస్పీ నుంచి 2సిపిఐ నుంచి 1ని చేర్చుకున్నారని గణాంకాలతో వివరించారు. కెటిఆర్, హరీశ్‌రావు, ప్రతిపక్ష ఎమ్మెల్యేల ఇళ్ళ చుట్టు తిరిగి ప్రలోభపెట్టినారని ఆరోపించారు.
తలసాని శ్రీనివాస్‌కు పార్టీ నుంచి రాజీనామా చేయకుండానే మంత్రి పదవి ఇచ్చారు కదా అని గుర్తు చేశారు. కాంగ్రెస్‌లో గెలిచిన సబితా ఇంద్రారెడ్డికి మంత్రి పదవి ఇవ్వలేదా అప్పటి స్పీకర్లు మధుసూధనచారీ, పోచారం శ్రీనివాసరెడ్డిలు అనర్హత పిటిషన్లపై విచారణ జరపలేదని ఏలాంటి చర్యలు తీసుకోలేదని రాంమోహన్ అన్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను ఫిరాయింపులద్వారా చేర్చుకోవాలని ఎప్పుడు కూడా మా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరుకోలేదని ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు గౌరవం ఇచ్చాం,వారు కోరగానే అపాయింట్‌మెంట్ కూడా సిఎం ఇచ్చారని అయితే ఈ ప్రభుత్వంను కూల్చివేసేందుకు కుట్రలు బిఆర్ఎస్ బిజెపి చేశాయని ఆయన ఆరోపించారు. ప్రమాణస్వీకారంకు ముందుగానే కడియం శ్రీహరి లాంటి వాడు ఈప్రభుత్వం కూలిపోతుందని శాపనార్థాలు పెట్టారని గుర్తుచేశారు. కెసిఆర్ త్వరలోనే ముఖ్యమంత్రి అవుతాడని కెటిఆర్ కూడా దానికి బలం చేకూరేలా అన్నారని ఆయన చెప్పారు. మన ప్రభుత్వం ఆరునెలలో వస్తుందని కెసిఆర్ కూడా అన్నాడని ఆయన చెప్పారు. ఇలాంటి కుట్రలు ఎదుర్కొనడానికి మేం సిద్ధంగాఉన్నామని అన్నారు.

## 28న తెలుగు విశ్వవిద్యాలయ ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం

**హైదరాబాద్ (నాంపల్లి), మార్చి 18, ప్రభాతవార్త :** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యా లయం ప్రతీయేటా వివిధ రంగాల్లో విశేషమైన కృషిచేసిన ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన 12 మంది ప్రముఖులను ప్రతిభా పురస్కారాలతో సత్కరిస్తోందని విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ తెలిపారు. అందులో భాగంగా 2022 సంవత్సరానికి విశ్వవిద్యాలయం వివిధ ప్రక్రియల్లో ప్రకటించిన ప్రతిభా పురస్కారాలకు ఎంపికైన వారిలో వైద్యం వెంకటేశ్వరాచార్యులు-కవిత్వం; డా. టి.రాజారెడ్డి-పరిశోధన; అన్నవరం శ్రీనివాస్-చిత్రలేఖనం; టి.గంగాధర్-శిల్పం; డా. పసుమర్తి రామలింగశాస్త్రి-నృత్యం; డా. పప్పు వేణుగోపాలరావు-సంగీతం; ఆర్. దిలీప్‌రెడ్డి-పత్రికారంగం; బిహెచ్ కళ్యాణి-నాటకం; కొంకుల్ల ఎల్లయ్య-జానపద కళా రంగం; డా. గంగ్రడ లక్ష్మణ రావు-అవధానం; ఆచార్య కొలకలూరి మధు జ్యోతి-ఉత్తమ రచయిత్ర; దేవులపల్లి కృష్ణమూర్తి-నవల/కథ ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 28న మధ్యాహ్నం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగే ప్రత్యేక ఉత్సవంలో ఈ పుర స్కారాలు ప్రదానం చేస్తామని, పురస్కారం కింద ఒక్కొక్కరికి రూ. 20,116 నగదు అందజేసి సత్కరిస్తామని విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ తెలిపారు.

## అత్యాచారం కేసులో ఒకరికి జీవిత ఖైదు

### రూ.50 వేలు జరిమానా

### బాధితులకు రూ.10 లక్షలు ఇవ్వాలని ఆదేశం

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), మార్చి 18, ప్రభాతవార్త:** అత్యాచారం చేసిన కేసులో ఓ యువ కుడికి న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. సరూర్‌నగర్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. 2016లో జరిగిన అత్యా చారానికి సంబంధించి సోమవారం రంగారెడ్డి జిల్లా న్యాయస్థానంలో ఫాస్ట్‌ట్రాక్ ప్రత్యేక న్యాయమూర్తి అత్యాచారానికి సంబంధించిన కేసుల్లో నిందితుడిగా ఉన్న యువకుడికి జీవితఖైదుతోపాటు రూ.55వేల జరిమానా విధించినట్లు పోలీసులు వెల్లడించారు. మహబూబ్ నగర్ జిల్లా వంగూరు కొండారెడ్డిగూడానికి చెందిన ఉప్పునూతల హరీశ్ (22) కర్మన్‌ఘాట్ మాధవనగర్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. హరీశ్ 2016లో అత్యాచారం చేసినట్లు సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు కాగా సోమవారం ఫాస్ట్‌ట్రాక్ ప్రత్యేక న్యాయమూర్తి ఆధ్వర్యంలో విచారణ చేపట్టి నింది తుడికి జీవిత ఖైదు విధించారు. అదేవిధంగా బాధితుడికి నష్టపరిహారంగా రూ.10 లక్షలు చెల్లించాలని న్యాయమూర్తి ఆదేశించినట్లు పోలీసులు తెలిపారు.

## సాగర్ జలవిద్యుత్ కేంద్రాల మరమ్మతుకు జూన్ 15 తుదిగడవు

### ప్రతి బుధవారం సాధారణ నిర్వహణకు అనుమతి

**హైదరాబాద్, మార్చి 18,ప్రభాతవార్త:** కృష్ణానది యాజమాన్య బోర్డు సాగర్‌లోని జలవిద్యుత్ కేంద్రాల మరమ్మతు కోసం జూన్ 15 తుదిగడవు విధిస్తూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసింది. ప్రతి బుధవారం సాగర్‌పై ఉన్న విద్యుత్ కేంద్రాల సాధారణ నిర్వహణకు నలుగురు ఇంజనీర్లతోపాటు మరో ఇద్దరకి పెన్‌స్టాక్ ఇంటేక్ గేట్ నుంచి వెళ్ళడానికి అనుమతి ఇచ్చింది. ప్రత్యేకమైన ఇతర సాంకేతిక కార్యనిర్వహక పనులు చేపట్టాలనుకుంటే కెఆర్ఎంబి నుంచి ముందస్తుగా అనుమతులు తీసుకోవాలని ఆ పని పూర్తి చేయడానికి పట్టే పనిగంటలు లేదా రోజులు ఎంత మంది పనిచేయాల్సి వుంటుందో వివరాలు కూడా అందులో పొందుపరచాలని కోరారు. అత్యవస పనుల కోసం జెన్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజనల్ ఇంజనీర్‌లతో కూడిన 10మంది బృందంకు పిఐజి గేట్ నుంచి పోవడానికి కెఆర్ఎంబి అనుమతి ఇస్తుంది. పిఐజిపై పెండింగ్ వర్క్ ఏప్రిల్ 15లోగా పూర్తిచేయాలని సూచించారు. ఏపి జెన్‌కో మూడు వాహనాలు ఆరుగురు అధికారులకు అనుమతి పర్యవేక్షణ కోసం అనుమతి ఇచ్చారు. విద్యుత్ ఉత్పాదక కేంద్రంలో జరిగే నష్టాలకు కెఆర్ఎంబి కి బాధ్యత ఉండదని అవి పూర్తిగా ఆయారాష్ట్రాలు మాత్రమే చూసుకోవాలని పేర్కొన్నారు.



ప్రసంగిస్తున్న మాజీ ఎంపి వి.హనుమంతరావు

## ఉప్పల్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వద్ద రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు చేయాలి

### ఖర్చు నేనే భరిస్తా: మాజీ ఎంపి విహెచ్

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** ఉప్పల్‌లోని స్టేడియాన్ని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంగా నామకరణం చేసిన సందర్భంగా వెంటనే ప్రవేశద్వారం ముందు మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మాజీ ఎంపి వి.హనుమంతరావు కోరారు. సోమవారం ఏర్పాటు చేసిన మీడియా ప్రతి నిధుల సమావేశంలో హెచ్‌సిఎ మాజీ కార్యదర్శి శేషనారాయణ, పూర్వ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు అమర్‌నాథ్, పి.గనేశ్వర్‌గౌడ్, సద్గారు, శంబుల శ్రీకాంత్‌గౌడ్, ఆది అవినాష్ తదితరులతో కలిసి మాట్లాడారు. తాను అంబర్‌పేట క్రికెట్ క్లబ్ అధ్యక్షుడిగా గత నెల 18న జరిగిన హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ చివరి వార్షిక సర్వసభ్య సమావేశంలో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సమావేశంలో ప్రస్తావించడం జరిగిందని, ఇప్పటివరకు ఆ దిశలో స్టేడియం ముఖద్వారం ముందు ఏర్పాటు ప్రయత్నాలు ప్రారంభించలేదని అన్నారు. ఆ మహనీయుడి విగ్రహం తయారీకి అయ్యే ఖర్చు లన్నీ తానే భరిస్తానని, ఈ సంవత్సరం ఆగస్టు 20న రాజీవ్‌గాంధీ జయంతి సంద ర్భంగా విగ్రహ ప్రతిష్టాపనకు అవసరమైన ఇతర ఏర్పాట్లు చేయాలని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌కు విజ్ఞప్తి చేశారు.

## మరణిస్తూ మరో ఇద్దరికి ఊపిరిపోసిన డెలివరీ బాయ్

**హైదరాబాద్, మార్చి 18,ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం వట్టినాగులపల్లికి చెందిన బిశ్వాల్ ప్రభాస్ (19), స్థానిక కలాశాలలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతూ పార్ట్‌టైమ్‌గా జొమాటో డెలివరీ బాయ్‌గా పనిచేస్తు న్నాడు. ఈ క్రమంలో ఈనెల 14న యాక్సిడెంట్‌కు గురయ్యాడు. తీవ్రంగా గాయపడిన బిశ్వాస్ ప్రభాస్‌ని దగ్గరలోని కాంటినెంటల్ ఆస్పత్రికి తీసుకువచ్చారు. ప్రభాస్ పరిస్థితి పరి శీలించిన డాక్టర్లు తనకు బ్రెయిన్‌డెడ్ అయ్యిందని ప్రభాస్ తల్లిదండ్రులకు చెప్పారు. కొన ఊపిరితో ఉన్న ప్రభాస్‌ను రక్షించడం కష్టమని డాక్టర్లు తెలిపారు. అదే సమయంలో అవయవ దాయం గురించి ప్రభాస్ తల్లిదండ్రులకు వివరించారు. కొడుకు పరిస్థితిని చూసి కన్నీరుమున్నీరైన తల్లిదండ్రులు గొప్ప మనసుతో కొడుకు అవయవాలను దానం చేసేం దుకు ఒప్పుకున్నారు. అలా ప్రభాస్ నుంచి సేకరించిన కాలేయాలన్ని సోమ వారం వేరే వ్యక్తులకు అమర్చారు.



వట్టినాగులపల్లిలోని ఫైర్‌సర్వీస్ అకాడమిలో శిక్షణలో ఉన్న ఫైర్ సర్వీస్‌మెన్‌లు

## ఫైర్ సర్వీస్‌మెన్‌లకు మొదలైన శిక్షణ

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** రాష్ట్ర అగ్నిమాపక, విపత్తుల విభాగంలో ఫైర్‌మెన్ లుగా చేరిన 481 మందికి శిక్షణ మొదలయ్యింది. ఈ మేరకు ఈ విభాగం అ దనపు డిజి ధనుంజయ్‌రెడ్డి మీడియాకు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు సంబంధించిన ఫైర్‌మెన్లు ఇందులో వున్నారని ఆయన తెలిపారు. మొత్తం 534 మంది ఈ పోస్టులకు ఎంపికవగా 481 మంది శిక్షణకు హాజరయ్యారని ఆయన తెలిపారు.
వీరికి వట్టినాగులపల్లిలో గల ఫైర్ సర్వీస్ అకాడమిలో శిక్షణ మొదలైందని, ఫైర్ సర్వీస్ డిజి నాగిరెడ్డి దీనిని లాంఛ నంగా ప్రారంభించారని ఆయన తెలిపారు. ఉమ్మడి పది జిల్లాలకు సంబంధించి ఈ ఎంపిక వుందని, ఇందులో ఆదిలాబాద్‌లో 54 మంది, కరీంనగర్‌లో 57 మంది, ఖమ్మంలో 31 మంది, మహబూబ్‌నగర్‌లో 58 మంది, మెదక్‌లో 29 మంది, నల్లగొండలో 50 మంది, నిజామాబాద్‌లో 31 మంది, రంగారెడ్డిలో 53 మంది, వరంగల్‌లో 49 మంది, హైదరాబాద్‌లో 69 మంది వున్నారని ఆయన తెలిపారు. నాలుగు నెలల పాటు సాగే ఈ శిక్షణలో ఫైర్ ఫైటింగ్‌తో పాటు డ్రిల్, అగ్ని ప్రమాదాలు జరిగే సమయాలో ఉపకరణాలను ఎలా వాడాలనే దానిపై తర్ఫీదును ఇవ్వడం జరుగుతుందని, మార్ డ్రిల్‌లో అందరు పాల్గొంటారని ఆయన తెలిపారు.

## బిసి హాస్టళ్లకు బడ్జెట్ విడుదల చేయండి

### 10 నెలలుగా బిల్లులు రాక విద్యార్థులకు ఇబ్బందులు

### సిఎం రేవంత్‌రెడ్డికి ఎంపి ఆర్.కృష్ణయ్య లేఖ

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** గత 10 నెలలుగా బిసి హాస్టళ్లకు బిల్లులు చెల్లించక పోవడంతో అన్ని స్తంభించిపోయి మూసివేసే దశలో ఉన్నాయని ప్రభుత్వం వెంటనే బడ్జెట్‌ను విడుదల చేసి ఆదుకోవాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య సిఎం రేవంత్‌రెడ్డిని కోరారు. ఈమేరకు పలుఅంశాలతో కూడిన లేఖను ముఖ్యమంత్రికి రాశారు.
గత పదినెలలుగా మెస్‌బిల్లులు చెల్లించకపోవడంతో హాస్టళ్లకు సప్లై చేసే నిత్యావసర వస్తువులు, కూరగాయలు, నూనెలు, పప్పులు, చికెన్, గుడ్లు ఇతర ఆహార వస్తువులను సరఫర చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. అసలే పరీక్షల సమయమని ఇలాంటి సమయంలో ఈపరిస్థితి ఎంటే విద్యార్థుల చదువు, రిజల్ట్స్‌పై ఆప్రభావం పడుతుం దన్నారు. అలాగే రాష్ట్రంలో ఉన్నటువంటి బిసి హాస్టళ్లన్నీ అద్దెభవనాల్లోనే ఉన్నాయని ఓనర్లకు అద్దె చెల్లించకపోవడంతో భవనాలు ఖాళీ చేయాలని ఒత్తిడి తెస్తున్నారన్నారు. కావున సిఎం రేవంత్‌రెడ్డి దృష్టిసారించి బిసిహాస్టళ్లకు బడ్జెట్ విడుదల చేయాలని కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు.

## ఎన్టీపిసిని పరిశీలించిన కేంద్ర బొగ్గు గనుల సెక్రటరీ

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త :** తెలంగాణలోని మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ)ను కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ అడిషనల్ సెక్రటరీ విష్మిత తేజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్టీపీసీ ఎఫ్‌జీడీ, వాటర్ ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్ల పనితీరును పర్యవేక్షించారు. కాగా 800 మెగావాట్ల మూడో యూనిట్, గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్, కార్బన్ డై ఆక్సైడ్‌ను మిథనాల్‌గా మార్చే ప్లాంట్‌ను కూడా చేపడుతున్నట్లు అడిషనల్ సెక్రటరీకి ఎన్టీపీసీ అధికారులు వివరించారు. ప్లాంట్‌లో 100 శాతం బూడిద వినియోగం జరుగుతుం దన్నారు. రైల్వే ద్వారా బొగ్గు రవాణాతో కాలుష్యాన్ని అరికడుతు న్నామని చెప్పారు. అనంతరం పవర్ ప్రజెంటేషన్ ద్వారా ప్లాంట్ల పనితీరు, నిర్వహణ తదితర వివరాలను గురించి తెలియచేశారు.

## ఇఎపి సెట్-2024కి 1,49,183 దరఖాస్తులు

### ఇంజినీరింగ్‌కి 1,03,586.. అగ్రికల్చర్, ఫార్మసీకి 45,466

### కొనసాగుతున్న దరఖాస్తుల ప్రక్రియ

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ఈఏపీ సెట్-2024కి సంబంధించి దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటి వరకు 1,49,183 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఫిబ్రవరి నెల 26 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. సోమవారం సాయంత్రం వరకు 1,49,183 దరఖాస్తులు వచ్చినట్లు ఈఏపీ సెట్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్, కో కన్వీనర్, జేఎన్‌టీయూ రెక్టార్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈఏపీ సెట్‌లో ఇంజనీరింగ్‌కి సంబంధించి 1,03,586 దరఖాస్తులు రాగా.. అగ్రికల్చర్, ఫార్మసీకి 45,466 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. రెండింటికి కలిపి ఇప్పటి వరకు 131 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఈఏపీసెట్-2024కి సంబంధించిన నోటిఫికేషన్ ఫిబ్రవరి నెల 21 జారీ చేయగా.. అదే నెల 26 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించడం ప్రారంభించారు. దరఖాస్తులను ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఏప్రిల్ 6 వరకు స్వీకరించనున్నారు. అపరాధ రుసుంతో మే 5 వరు స్వీకరిస్తారు. ఈఏపీ సెట్-2024 పరీక్షలను మే 9 నుంచి 12 వరకు నిర్వహించనున్నారు. పరీక్షలను ప్రతి రోజూ రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు.

## నేటితో ముగియనున్న ఇంటర్ బ్రిడ్జికోర్సు పరీక్షలు

### రేపటి నుంచి ఫిజిక్స్, ఎకనామిక్స్ జవాబుపత్రాల మూల్యాంకనం

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఫిబ్రవరి 28 నుంచి ప్రారంభమైన ఇంటర్మీ డియట్ వార్షిక పరీక్షలు 14తో ఇంటర్ ప్రధాన సబ్జెక్టుల పరీక్షలు ముగిశాయి. శుక్రవారం బ్రిడ్జికోర్సు పరీక్షలు ప్రారంభం కాగా.. అవి కూడా నేటి(మంగళవారం)తో ముగియను న్నాయి. గురువారంతో ఇంటర్ ప్రధాన పరీక్షలు ముగియడంతో శనివారం నుంచి ఇంటర్ జవాబుపత్రాల మూల్యాంకనం ప్రారంభం అయింది. సోమవారం ఇంటర్ ఫస్టియర్ మోడరన్ లాంగ్వేజ్ పేపర్-1, జియోగ్రఫీ పేపర్-1 పరీక్షలు జరిగాయి. పరీక్షలకు 318 దరఖాస్తు చేసుకోగా.. వారిలో 303 మంది హాజరు కాగా.. 15 మంది గైర్హాజరయ్యారు. నేడు జరిగే ఇంటర్ సెకండి యర్ మోడరన్ లాంగ్వేజ్ పేపర్-2, జియోగ్రఫీ పేపర్-2తో బ్రిడ్జికోర్సు పరీక్షలు కూడా ముగియనున్నాయి. దీంతో ఇంటర్మీడియట్ పరీక్షలు పూర్తిగా ముగిసినట్టవుతుంది.

**శనివారం నుంచే ప్రారంభమైన మూల్యాంకనం ప్రక్రియ**

జవాబు పత్రాలకు సంబంధించిన మూల్యాం కనం శనివారం నుంచి ప్రారంభమైంది. కొత్తగా భద్రాది కొత్తగూడెం జిల్లాలోనూ మూల్యాంకన కేంద్రం ప్రారంభం కాగా.. దాంతో కలిపి మొత్తం 16 కేంద్రాల్లో మూల్యాంకన ప్రక్రియ ప్రారంభమైంది. శనివారం నుంచి విడతల వారీగా లాంగ్వేజెస్, సబ్జెక్టుల మూల్యాంకనాన్ని ప్రారంభించారు. మొత్తం 4 విడతల్లో మూల్యాంకనం కొనసాగనుంది. శనివారం ఇంగ్లీష్, తెలుగు, హిందీ, గణితం, పొలిటికల్ సైన్స్ జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభమైంది. రేపటి నుంచి(20 నుంచి) ఫిజిక్స్, ఎకనామిక్స్ జవాబు పత్రాల మూల్యాం కనం ప్రారంభం కానుంది. మార్చి 22 నుంచి కెమిస్ట్రీ, కామర్స్ జవాబు పత్రాలు అలాగే మార్చి 24 నుంచి హిస్టరీ, బోటనీ, జువాలజీ జవాబు పత్రాల మూల్యాంకనంను నిర్వహిం చాలని ఇంటర్ బోర్డు నిర్ణయించింది.

# మల్లారెడ్డి వర్సిటీ ఉద్రిక్తం

### 70 మంది విద్యార్థుల అనర్హతపై భారీగా నిరసనలు

### విద్యార్థులకు అండగా ఉంటామన్న మైనంపల్లి



వర్సిటీలో మల్లారెడ్డి దిష్టిబొమ్మను తగలబెడుతున్న విద్యార్థులు

**హైదరాబాద్ (పేట్ బషీరాబాద్), మార్చి 18, ప్రభాతవార్త :** మైసమ్మగూడలోని అగ్రికల్చర్ యూనివర్సిటీలో చదువుతున్న 70 మంది విద్యార్థులను పరీక్షలకు అనుమతి ఇవ్వ కుండా డిటేన్ చేశారు. దాంతో ఆ విద్యార్థులు సోమవారం కళాశాల ముందు మల్లారెడ్డి దిష్టిబొమ్మను దగ్ధంచేసి నిరసన తెలిపారు. విద్యార్థులకు సంఘీభావంగా యూనివర్సిటీ ముందు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు నిరసన తెలిపి మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అడ్డంపెట్టుకుని ఎన్నో అక్రమాలు చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో మీ ఆటలు సాగవన్నారు. లక్షల్లో ఫీజులు వసూలు చేసి ఇప్పుడు కళాశాలకు ఐకార్ అనుమతి లేదంటూ విద్యార్థులను పరీక్షలకు అనుమతించకుండా డిటైన్ పేరుతో వేధిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఊరుకోదన్నారు.

**యూనివర్సిటీ ముందు విద్యార్థులు నిరసన..**

సోమవారం విద్యార్థులు మల్లారెడ్డి దిష్టి బొమ్మ దగ్ధంచేసి మల్లారెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేసి నిరసన తెలపడంతో ఉద్రి క్తత వాతావరణం చోటుచేసుకుంది. పోలీ సులు రంగప్రవేశం చేసి విద్యార్థులను చెదర గొట్టే ప్రయత్నం చేయడంతో పోలీసుల వైఖ రికి నిరసనగా విద్యార్థులు కళాశాల ముందు బైఠాయించి నిరసన తెలిపారు. న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని విద్యా ర్థులు ఆందోళనకు దిగారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుపై బిఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి ధ్వజమెత్తారు. పొలిటికల్ ఎజెండాతోనే యూనివర్సిటీలో ధర్నా చేశారని ప్రీతిరెడ్డి ఆరోపించారు.

**ఆందోళనపై మైనంపల్లి రోహిత్ తీవ్ర ఆగ్రహం..**

యూనివర్శిటీలో జరిగిన ఆందోళనలపై మెదక్ కాంగ్రెస్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల తరపున పోరాటం చేస్తున్న తమను రౌడీయిజం చేస్తున్నారని అన్న మాటలు ఖండిస్తున్నామని అన్నారు. తెలంగాణ జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థుల తరపున ప్రజా పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి చేసిన అన్యాయాలను బయటకు రాకుండా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మేనేజ్ చేయలేరని చెప్పారు.

## నీట్, జెఇఇ పరీక్షల తేదీల్లో మార్పు లేదు

### స్పష్టం చేసిన ఎన్‌టిఎ

### సియుఇటి పరీక్షలపై దరఖాస్తుల తర్వాత నిర్ణయం

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** తెలంగాణ జాతీయ స్థాయిలో నిర్వహించనున్న నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్) యూజీ, జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జేఈఈ) మెయిన్ పరీక్షల తేదీల్లో మార్పు లేదని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ స్పష్టం చేసింది. శనివారం దేశంలో సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన విషయం తెలిసిందే. దేశ వ్యాప్తంగా 7 విడతల్లో పోలింగ్‌ను నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. దీంతో ఏప్రిల్‌లో జరిగే జేఈఈ మెయిన్-2024 చివరి విడత పరీక్షలు యధావిధిగానే కొనసాగుతాయని ఎన్‌టీఏ ప్రకటించింది. ఇప్పటికే ప్రకటించినట్టుగా ఏప్రిల్ 4 నుంచి 15 వరకు జేఈఈ మెయిన్ తుది విడత పరీక్షలను నిర్వహించనున్నట్లు ఎన్‌టీఏ స్పష్టం చేసింది. అలాగే మే 5న కొనసాగనున్న నీట్ యూజీ పరీక్షలను కూడా అదే తేదిల్లో నిర్వహించనున్నట్టు ప్రకటించింది. నీట్ యూజీకి సంబంధించిన దరఖాస్తుల్లో తప్పులను సరి చేసుకోవడానికి సోమవారం నుంచి 21 వరకు అవకాశం కల్పించింది. ఇక సీయూఈటీ పరీక్షలకు సంబంధించి మే 15 నుంచి 31 వరకు నిర్వహించాలని ఇప్పటికే తేదిలను ప్రకటించింది.

## నిజాంపేట కార్పొరేషన్‌లో ఎసిబి దాడులు

### రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిన ఎసిపి శ్రీనివాస్‌రావు



కుడిపక్కన ఎసిపి, ఎడమ పక్కన మధ్యవర్తి

**హైదరాబాద్ (నిజాంపేట), మార్చి 18, ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఎసిబి దాడులు కొనసాగుతున్నాయి. ఏసీబీ దాడుల్లో కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీనివాస్ రావు, సిబ్బందితోపాటు మధ్య వర్తి ఏసీబీ అధికారలకు చిక్కినట్లు పక్కా సమాచారం. ఓ అక్రమ నిర్మాణ విషయంలో ఏసీపీ శ్రీనివాస్ రావుకు మధ్యవర్తిత్వం వహించిన వ్యక్తి నుండి లక్షన్నర లంచం తీసుకుంటుండగా ఏసీపీ శ్రీనివాస్ రావు చిక్కారని తెలిసింది. ఆయన ఈ మధ్యనే నిజాంపేట్ కార్పొరేషన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. ఏసీబీ అధికారులు పక్కా సమాచా రంతో దాడిచేసి పట్టుకున్నారు. ఈయన గతంలో కుత్బుల్లాపూర్ సర్కిల్లో టౌన్ ప్లానింగ్ (ఏసీపీ)గా పని చేశారు. ఓ భవన నిర్మాణంలో మధ్య వర్తి శ్రీరాములు ద్వారా చెన్నపట్నం చీరల దుకాణం వద్ద డబ్బులు తీసుకుం టుండగా రెడ్‌హ్యాండెడ్‌గా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఇంకా పూర్తి విచారణ అనంతరం వివరాలు వెల్లడిస్తామని అధికారులు స్పష్టం చేశారు. ఏసీబీ దాడులతో ఇతర శాఖల అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నా యి. అవినీతి అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని పలువురు కోరారు.

## ఆన్‌లైన్‌లో మల్లికార్జునస్వామివారి ఆర్జిత సేవలు

### తీరనున్న భక్తుల కష్టాలు

**కొమురవెల్లి, మార్చి 18, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దరి ్శంచుకునేందుకు భక్తులు వివిధ జిల్లాల నుండే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి స్వామి వారిని దర్శించుకుంటారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు స్వామి వారి అర్జిత సేవల టికెట్ల కోసం గంటల తరబడి లైన్‌లో నిలబడాల్సిన పరిస్థితి ఉంది. గతంలో భక్తుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు దేవాదాయశాఖ తీసుకున్న నిర్ణయంతో భక్తుల కష్టాలు టియాప్ ద్వారా తీరనున్నాయి. గంటల తరబడి భక్తులు లైన్‌లో నిలబడి మల్లన్న అర్జిత సేవ టికెట్ల కోసం వేచి ఉండే బాధలు తప్పనున్నాయి. దేవాదాయశాఖ మల్లన్న అలయ అర్జిత సేవల టికెట్లను అన్‌లైన్‌లో బుక్ చేసుకునే సౌకర్యం కల్పిస్తుంది.

**అన్‌లైన్‌లో ఆర్జిత సేవ టికెట్లు..**

స్వామి వారి అలయంలో ప్రతి రోజు నిర్వహించే మొక్కుబడులు,అర్జిత సేవలు 12 రకాల సేవలను అన్‌లైన్‌లో పొందుపరిచారు. స్వామి వారి అర్జిత సేవలను బుక్ చేసుకోవాలనుకుంటున్న భక్తులు ముందుగా మొబైల్‌లోని ప్లే స్టోర్‌లో టీ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని వివరాలు పొందుపరిస్తే అలయంలో అందుబాటులో ఉన్న అర్జిత సేవలు కనిపిస్తాయి. భక్తులకు కావాలి ్సన స్వామి సేవలను బుక్ చేసుకునే సౌకర్యం ఉంది. స్వామి వారి సన్నిధిలో అభిషేకం, చలుక పట్నం, కుంకుమ అర్చన, ముఖ మండప పట్నం, నజరు పట్నం, శాశ్వత కళ్యాణం, శాశ్వత పూజ,స్వామి వారి నిత్య కళ్యాణం, కోడె తిరుగుడు, మల్లన్న వివిఐపి దర్శనం, ఎల్లమ్మ అర్చన,ఎల్లమ్మ పట్నం లాంటి సేవలు అన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయి.ఈ అర్జిత సేవలు అన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి అలయంలో ఉన్న ధరలపై ఒక్కో సేవకు రూ.5 అదనంగా చార్జీ వేయడం జరుగుతుంది.

# జాతీయ రహదారిపై ఎమర్జెన్సీ లాండింగ్

అత్యవసర పరిస్థితిలో విమానాలు దిగడానికి వినూత్న ఏర్పాటు.. ట్రయల్ రన్ విజయవంతం..

బాపట్ల జిల్లాలో నం.16 జాతీయ రహదారిపై 4.1 కి.మీ మేర నిర్మాణం



**అద్దంకి, మార్చి 18, ప్రభాతవార్త:** అత్యవసర పరిస్థితులలో విమానాలు క్రిందకు దిగడానికి ఎమర్జెన్సీ ల్యాండింగ్ సౌకర్యాన్ని బాపట్ల జిల్లా అద్దంకి నియో జకవర్గం కొరిశపాడు మండలం పి.గుడిపాడు సమీపంలోని 16 నంబరు జాతీయ రహదారిపై 4.1 కిలోమీటర్ల రన్‌వేను నిర్మించారు. భారత వైమా నిక దళం అధికారుల ఆధ్వర్యంలో ఈ ఎమర్జెన్సీ ల్యాండింగ్‌పై ఎయిర్ క్రాఫ్ట్ ల్యాండింగ్ ట్రయల్ రన్ సోమవారం నిర్వహించగా విజయవంతం అయింది. అందుకు పోలీస్, వైమానిక దళ అధికారులు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బాపట్ల జిల్లా ఎస్.పి. వకుల్ జిందాల్ ఆధ్వ ర్యంలో భద్రతా ఏర్పాట్లును పర్యవేక్షించగా వైమానిక దళ అధికారులు విజయ్‌మీనాన్, జె.పి. యాదవ్ ఆధ్వర్యంలో విమానాల ట్రయల్ కార్య క్రమం నిర్వహించారు. ఉదయం 9గంటల నుండి 1గంట మధ్యలో ఈ ట్రయల్ రన్ కార్యక్రమం నిర్వహించగా ఎస్.యు.30, హెచ్‌ఎ డబ్ల్యూకె, ఎన్32, డోర్నియర్, తదితర ఎయిర్ క్రాఫ్టలతో ట్రయల్ రన్ నిర్వహించారు. వీటిలో ఎఎన్ 32, డోర్నియర్ ఎయిర్ క్రాఫ్టలను అత్యవసర ల్యాండింగ్‌పై ల్యాండ్ చేశారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసినట్లు సంబంధిత అధికారులు ప్రకటించారు. గత డిసెంబరులో మొదటి పర్యాయం ఇదే అత్య వసర ల్యాండింగ్‌పై ట్రయల్ రన్‌ను విజయవంతంగా నిర్వహిం చారు. రెండవసారి సోమవారం నిర్వహించిన ట్రయల్ రన్ విజయ వంతం అయినట్లు వైమానిక దళ అధికా రులు ప్రకటించారు. 16నంబరు జాతీయ రహదారిపై ఉదయం 7గంటలకే అటు రేణింగవరం, ఇటు మేదరమెట్ల పైలాన్ వద్ద అద్దంకి మీదుగా మధ్యాహ్నం వరకు దారి మళ్లించారు. బాపట్ల జిల్లా ఎస్.పి. వకుల్ జిందాల్ పర్యవేక్షణలో మొత్తం 528మంది పోలీస్ సిబ్బంది ఈ ట్రయల్ రన్ సంబర్బంగా పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ప్రయాణికులకు వాహనదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందు జాగ్రత్త చర్యలను చేపట్టారు. అందుకు సహకరించిన ప్రజలకు, ఎస్.పి. ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ ట్రయల్ రన్ కార్యక్ర మానికి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసిన జిల్లా ఎస్.పి. వకుల్ జిందాల్‌కు వైమానిక దళ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ట్రయల్ రన్ విజయవంతం అయిన అనంతరం జిల్లా ఎస్.పి. వకుల్ జిందాల్ మాట్లాడుతూ వరదులు, భూకంపాలు, ప్రకృతి విపత్తుల, అత్యవసర పరిస్థితులలో విమానా లను ల్యాండ్ చేయడానికి అనువుగా ఈ అత్య వసర ల్యాండింగ్ సౌకర్యాన్ని వినియోగిస్తారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, అడిషనల్ ఎస్.పి. టిపి విఠేశ్వర్‌తోపాటు వైమానిక దళ అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ పాతబస్తీలో యువకుడు దారుణహత్య

**హైదరాబాద్ (చార్మినార్), మార్చి 18, ప్రభాతవార్త:** ఆర్ధిక లావాదేవిల విషయంలో జరిగిన గొడవలో ఓ యువకుడు దారుణ హత్యకు గురైన సంఘటన మీర్‌చౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం.....ఫిర్జాదిగూడ ప్రాంతానికి చెందిన షేక్ వాజిద్ (30)కు పాతబస్తీ అలీజా కోట్లకు చెందిన నిషార్‌ల మధ్య గత కొంత కాలంగా ఆర్థిక లావాదేవిల విషయమై వివాదాలు జరుగుతున్నాయి. షేక్ వాజిద్ వద్ద నిషార్ అప్పుగా నాలుగు లక్షల రూపాయలు తీసుకున్నాడు.తీసుకున్న డబ్బులు తిరిగి నిషార్ చెల్లించకపోవటంతో డబ్బులు ఇవ్వాలని వాజిద్ డిమాండ్ చేస్తున్నాడు.ఈ విషయంలో వారిద్దరి మధ్య గత కొంత కాలంగా గొడవలు జరుగుతున్నాయి.డబ్బులు విషయమై మాట్లాడుతామని చెప్పి షేక్ వాజిద్‌ను సోమవారం ఉదయం అలీజాకోట్లలోని తన ఇంటికి నిషార్ పిలిపించాడు.ఇద్దరి మధ్య వివాదం చోటు చేసుకుంది. కోపంలో నిషార్ కత్తితో వాజిద్‌పై దాడి చేయటంతో తీవ్ర పాలై సంఘటన స్థలంలోనే వాజిద్ మృతి చెందాడు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతి చెందిన వాజిద్ మృత దేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబ సభ్యులకు వాజిద్ మృత దేహాన్ని అప్పటించారు.మృతి చెందిన వాజిద్‌కు భార్య కలదు.ఈ కేసును మీర్‌చౌక్ పోలీసులు అన్ని కోణాలు నుంచి దర్యాప్తు చేస్తున్నారు.

# తెలుగు రాష్ట్రాల మధ్య నీటి పంపకాల తరువాతే పాలమూరు రంగారెడ్డికి నీటి కేటాయింపులు

## సిఎం రేవంత్‌రెడ్డి అభ్యర్థనకు జలశక్తి మంత్రి మండలి స్పందన

**హైదరాబాద్, మార్చి 18,ప్రభాతవార్త:** పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కాదుకదా నీటి కేటాయింపుల విషయంలో కూడా కేంద్రప్రభుత్వం తన అశక్తతను వ్యక్తికరించింది. గత సంవత్సరం అక్టోబర్‌లో రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపిణీ కోసం కెడబ్ల్యుడిటి-2కు ఏర్పాటు చేశామని కేంద్రజలశక్తి మంత్రిత్వశాఖ పేర్కొంది.సబ్‌జ్యుడిషీ పరిధిలో ఉన్న అంశంపై కేంద్రం నిర్ణయం తీసుకోలేదని పేర్కొంటు తెలంగాణ ప్రభుత్వంకు లేఖను పంపినది. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు అక్రమం అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఫిర్యాదు చేయడం జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో ప్రతిపాదిత ప్రాజెక్టులు మాత్రమే నిర్మించుకోవాలని ఎపి వాదన చేస్తున్నది.కృష్ణాజల వివాదాల ట్రిబ్యూనల్ తెలుగు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలు చేపట్టాకనే పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు నీటి కేటాయింపులు జరపడంతో పాటు కేంద్ర ప్రభుత్వం నుంచి అందించే సహాయసహకారలపై నిర్ణయం తీసుకుంటామని కేంద్రజలశక్తి మంత్రిత్వశాఖ ప్రత్యుత్తరం ఇచ్చింది. బ్రిజేష్ కుమార్ నేతృత్వంలో కృష్ణా జలవివాదాల ట్రిబ్యునల్ 811 టిఎంసిల నికర జలాలు, మిగులు జలాలు ఇరు రాష్ట్రాలకు పంపిణీ చేయాలని కేంద్రం కొత్తగా ట్రిబ్యునల్ ఏర్పాటు చేసింది. ప్రస్తుతం ప్రాజెక్టుల వారిగా నీటిని కేటాయించడంతో తెలంగాణకు 299 టిఎంసిలు, ఏపికి 512టిఎంసిలు నీటిని పంచుతున్నారు. 2024 మార్చి 31 వరకు ట్రిబ్యునల్ నివేదిక ఇవ్వడనికి గడువు విధించారు. పోలవరం నుంచి గోదావరి బేసిన్ నీరు కృష్ణాబేసిన్‌కు ఆంధ్రప్రదేశ్ తరలించిననీటికి గాను కృష్ణాజలాలలో వాటా పెంచాలనే తెలంగాణ డిమాండ్ కూడా ప్రస్తుతం పరిష్కరించలేమని కేంద్ర మంత్రిత్వశాఖ లేఖలో పేర్కొంది. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ కృష్ణాజలాల వివాదం ట్రిబ్యునల్ పరిధిలో ఉండటం వల్ల తాము ఏ నిర్ణయం తీసుకోలేమని తెలిపింది.2024 జనవరి 4న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలని జలశక్తి మంత్రిత్వశాఖను కోరారు. 2023 అక్టోబర్ 6న కృష్ణాజలాలు రెండు రాష్ట్రమధ్య పంపిణీ చేయాలని గెజిట్ నోటిఫికేషన్ వెలువడింది. దీనిని ఆంధ్రప్రదేశ్ వ్యతిరేకిస్తున్నది. మొత్తం కృష్ణానది పరివాహక ప్రాంతాలకు ట్రిబ్యునల్ వేయాలని కోరుతున్నది.

# నిర్మాణంలో ఉన్న భవనం కూలి ఏడుగురు మృతి

## మరో 15 మందికి తీవ్రగాయాలు

**కోల్‌కతా, మార్చి 18:** నిర్మాణంలో ఉన్న ఐదంతస్తుల భవనం కుప్పకూలడంతో భవనం శిథిలాలకింద చిక్కుకుని ఏడుగురు మృతిచెందగా మరో 15 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. అనుమతులు లేకుండా చట్టవిరుద్ధంగా ఈ భవన నిర్మాణం జరుగుతున్నట్లు అధికారులు గుర్తించారు. కోల్‌కత్తాలోని గార్డెన్‌రీచ్ ప్రాంతంలో సోమవారం తెల్లవారుఝామున ఈ భవనం కూలినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి శిథిలాలకింద మరికొందరు ఉండవచ్చని భావిస్తున్నారు. పోలీసులు, ఎన్డీఆర్‌ఎఫ్ సిబ్బంది, స్థానికులు ఇప్పటికే కనీసం 20 మందిని శిథిలాలనుంచి రక్షించారని తెలుస్తోంది. ముఖ్యమంత్రిమమతా బెనర్జీ కూలినభవనం ప్రాంతాన్ని సందర్శించారు.

తలకు బలమైన గాయం తగలడంతో ఆమె బాండేజితోనే సంఘటనాప్రాంతానికి వచ్చారు. భవనం కూలడానికి గల కారణాలను మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మేయర్, అగ్నిమాపకశాఖమంత్రి, పోలీస్ కమిషనర్, ఆశాఖ కార్యదర్శులు ఎన్డీఆర్‌ఎఫ్, కెఎంసి, కెపి బృందాలను అక్కడ మోహరించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించామని చెప్పారు. బాధిత కుటుంబాలు ధైర్యంతో ఉండాలని, బాధితులకు అన్ని విధాలా అండగా ఉంటామని మమతా బెనర్జీ తన సోషల్‌మీడియా హ్యాండిల్‌పై వెల్లడించారు. కెఎంసి 134వ వార్డులో ఈ ప్రమాదంజరిగింది. అంతేకాకుండా కోల్‌కత్తా పోర్ట్ అసెంబ్లీ నియోజకవర్గం కిందకు వస్తుంది. మేయర్ ఈ వార్డునుంచే ఎన్నికకాగా, 2011లో ఇదే నియోజకవర్గం నుంచి పట్టణా భివృద్ధి శాఖ మంత్రి ఫిర్హాద్‌హకీమ్ ఎన్నికయ్యారు. భవన నిర్మాణం అక్రమమని ముఖ్యమంత్రితో పాట్లాడానని, మృతుల కుటుంబాలకు ఐదు లక్షలు తీవ్రంగా గాయపడినవారికి లక్షరూపాయలుచొప్పున పరిహారం అందిస్తున్నట్లు తెలిపారు. స్థానికుల కథనం ప్రకారం కాంక్రీటు పెళ్లలు భవనంపైనుంచి విరిగిపడటం కనిపించిందని, ఆరత్వాత భవనం మొత్తం కూలిపోయిందని చెపుతున్నారు.



# వ్యవసాయ పంప్ సెట్లకు సోలార్

- ఒక్కో ప్యానల్ సామర్థ్యం 5 కిలోవాట్లు
- 30 శాతం సబ్సిడీ ఇవ్వనున్న కేంద్రం
- రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా 20 వేల కనెక్షన్లు
- రైతులు అమ్మే విద్యుత్‌కు యూనిట్‌కు రూ.3.13 చెల్లింపు
- సాగుకయ్యే కరెంట్ పోగా మిగిలింది రైతుకు ఆదాయం
- వ్యవసాయ పవర్ ఫీడర్‌లకు ఒకే సౌరవిద్యుత్ వ్యవస్థ

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** తెలంగాణ లోని వ్యవసాయ పంప్ సెట్లకు సోలార్ విద్యుత్‌ను ఏర్పాటు చేసేందుకు కేంద్రం సూత్రప్రాయంగా అంగీకరించింది. ప్రధానమంత్రి కిసాన్ ఊర్జా సురక్ష ఏవం ఉత్థాన్ మహాభియాన్ (పిఎం కుసుమ్) పథకం కింద రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా దాదాపు 20 వేల పంప్ సెట్లకు సోలార్ ఫలకాలను అమర్చనుంది. రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా నడిచే వ్యవసాయ పంప్ సెట్లకు పిఎం కుసుమ్ పథకం యొక్క కాంపోనెట్ సి కింద కేంద్రం ఒక బోర్‌వెల్‌కు 5 కిలోవాట్ సామర్థ్యంతో సోలార్ ప్యానల్‌ను అమర్చనుంది. ఈ విధంగా వ్యవసాయ బోర్లకు అమర్చే సోలార్ పవర్ ఫీడర్లు అన్నింటినీ ఒకే సౌర విద్యుత్ వ్యవస్థగా అనుసంధానించనున్నారు. ఇందులో భాగంగా సోలార్ ద్వారా ఉత్పత్తి అయ్యే పవర్‌ను విద్యుత్ లైన్లకు లింక్ చేసి నెట్ మీటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. పంటల సాగు నిమిత్తం బోర్లకు వినియోగించే కరెంటును మినహాయించి సోలార్ ప్యానల్ ద్వారా ఉత్పత్తి అయిన మిగిలిన యూనిట్లను విద్యుత్ శాఖ రైతుల వద్ద నుంది కొనుగోలు చేయనుంది. ఇందుకు ఒక్కో యూనిట్‌కు 3 రూపాయల 13 పైసలను రైతులకు చెల్లించేందుకు కేంద్రం ధరను కూడా నిర్ణయించింది. ఈ విధంగా వ్యవసాయ పంప్ సెట్లకు సౌర విద్యుత్ ప్యానల్‌ను ఏర్పాటు చేసేందుకు రైతులకు అయ్యే ఖర్చు మొత్తంలో 30 శాతం కేంద్రం సబ్సిడీ ఇవ్వనుంది. ఒక్కో వ్యవసాయ పంప్ సెట్‌కు సోలార్ ప్యానల్ ఏర్పాటుకు మొత్తం 2 లక్షల 50 వేల రూపాయలు ఖర్చవుతుందని అంచనా. ఇందులో 30 శాతం మేర 75 వేల రూపాయలను కేంద్రం సబ్సిడీ కింద భరించనుంది.

మిగిలిన 1 లక్షా 75 వేల రూపాయలను రైతులు తమ వాటా సొమ్ముగా చెల్లించాల్సి ఉంటుంది. ఇంత మొత్తాన్ని రైతులు భరించ లేరని, దీన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రం మరి కొంత సబ్సిడీని అందించి ప్రోత్సహించినట్లయితే ఎక్కువ మంది సోలార్ ప్యానల్ ఏర్పాటుకు ముందుకు వస్తారని కేంద్రం తెలంగాణ ప్రభుత్వానికి సూచించినట్లు విద్యుత్ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. కాగా కేంద్రం అమలు చేయనున్న వ్యవసాయ పంప్ సెట్లకు సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు తెలంగాణలో రాష్ట్ర రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (టిఎస్ రెడ్కో) నోడల్ ఏజెన్సీగా పనిచేయనుంది. ఈ సోలార్ ప్యానల్ ఏర్పాటుకు రాష్ట్రంలో ఆసక్తి చూపించే రైతులను గుర్తించే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలో ప్రధానంగా ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన రైతులు సౌర శక్తితో పనిచేసే వ్యవసాయ బోర్‌వెల్‌ల ఏర్పాటుకు ఆసక్తి కనపరుస్తున్నట్లు చెబుతున్నారు.

వారిలో పలువురు రైతులు ఇప్పటికే ఈ పథకానికి దరఖాస్తు కూడా చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని దక్షిణ తెలంగాణలో కూడా సోలార్‌తో పనిచేసే బోర్ వెల్‌లను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి కలిగిన రైతులను గుర్తించనున్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రంలోని వ్యవసాయ పంప్ సెట్లకు ఉచితంగా విద్యుత్‌ను అందిస్తోంది. రాష్ట్రంలోని దాదాపు 29 లక్షలకు పైగా బోర్‌వెల్స్‌కు తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా విద్యుత్‌ను అందిస్తోంది.

ఈ పరిస్థితుల్లో తమ జేబు నుండి లక్షల రూపాయలను మొత్తాన్ని ఖర్చు చేసి సోలార్ ప్యానళ్లను ఏర్పాటు చేసేందుకు తక్కువ మంది రైతులు ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయని అధికారులు భావిస్తున్నారు.

# కాంగ్రెస్, మిత్రపక్షాలతో డిఎంకె లోక్‌సభ సీట్ల ఖరారు



**చెన్నై, మార్చి 18:** తమిళనాడులోని అధికార డిఎంకె, మిత్రపక్షాలైన కాంగ్రెస్‌తోపాటు ఇతర పార్టీలతో లోక్‌సభ సీట్లు ఖరారు చేసింది. మొత్తం 40 లోక్‌సభ సీట్లకుగాను 21 స్థానాల్లో డిఎంకె పోటీ చేయనున్నది. తమిళనాడులో 9 లోక్‌సభ స్థానాలు, పుదుచ్చేరిలో ఒక సెగ్మెంట్‌ను కాంగ్రెస్ పార్టీకి కేటాయించింది. విసికె, సిపిఎం, సిపిఐకు రెండేసి సీట్లు చొప్పున ఇచ్చింది. వైకో నేతృత్వంలోని మరుమలార్చి ద్రవిడ మున్నేట్ర కజగం (ఎండిఎంకె)కు తిరుచిరాపల్లి నియోజకవర్గాన్ని ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (యుఎంఎల్)కు రామనాథపురం స్థానాన్ని డిఎంకె కేటాయించింది.

కాగా, చెన్నై నార్త్, చెన్నై సౌత్, చెన్నై సెంట్రల్, శ్రీపెరంబుదూర్, అరక్కోణం, కాంచీపురం (ఎస్‌సి), తిరువణ్ణామలై, వెల్లూరు, ధర్మపురి, కళ్లకురిచి, సేలం, పొల్లాచ్చి, నీలగిరి (ఎస్‌సి), కోయంబత్తూరు, తేని, అరణి, పెరంబలూరు, ఈరోడ్, తంజావూరు, తెన్కాసి (ఎస్‌సి), తూత్తుకుడి లోక్‌సభ స్థానాల్లో డిఎంకె పోటీ చేయనున్నది.

మరోవైపు తిరువళ్లూరు (ఎస్‌సి), కృష్ణగిరి, కరూర్, కడలూరు, మయిలాడుతురై, శివగంగ, విరుదునగర్, కన్యాకుమారి, తిరునెల్వేలి, పుదుచ్చేరి స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేయనున్నది. విడుదతలై చిరుతైగల్ కట్చి, (విసికె) పార్టీకి చిదంబరం (ఎస్‌సి), విల్లుపురం (ఎస్‌సి) స్థానాలు, సిపిఎంకు మధురై, దిండిగల్ సీట్లు, సిపిఐకు తిరుపూరు, నాగపట్నం (ఎస్‌సి) స్థానాలు కేటాయించారు.

ఇక తిరుచిరాపల్లి సీట్లు నుంచి ఎండిఎంకె, నమక్కల్ స్థానాన్ని ఉదయించే సూర్యుని చిహ్నంపై కొంగునాడు మక్కల్ దేశీయ కచ్ (కెఎండికె), రామనాథపురం నుంచి ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ పోటీ చేయనున్నాయి. నటుడు కమల్‌హాసన్‌కు చెందిన మక్కల్ నీది మయ్యం (ఎంఎన్‌ఎం) పార్టీ డిఎంకె నేతృత్వంలోని కూటమికి మద్దతు ప్రకటించింది. అయితే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని ఆ పార్టీ స్పష్టం చేసింది.

# ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను బిఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తా: కెసిఆర్ వెల్లడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 18:** ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను బిఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తానని ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు తెలిపారు. ప్రవీణ్‌కుమార్ బిఆర్‌ఎస్‌లో చేరిన సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రవీణ్‌కుమార్‌కు మరిన్ని ఉన్నత పదవులలో అవకాశాలు కల్పిస్తామన్నారు. పార్టీని నిర్మాణం చేసుకుందాం. కమిటీలు వేసుకుందామని తెలిపారు. రానున్న రోజుల్లో మనం అద్భుతమైన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తాను తెలంగాణ ప్రజల అణచివేతకు వ్యతిరేకంగా పోరాడానన్నారు. వందలాది సంఘటనలను ఉద్యమంలో చూశానని, ఆంధ్ర పాలనలో తెలంగాణ ప్రాంతాన్ని విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలో తాను పడ్డ అవమానాలు,తిట్లు,ఇబ్బందులు ఎవరు పడలేదన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఐదువేల కోట్ల రూపాయలు ఇచ్చి కేంద్రంలో ఒక పదవిని ఇస్తామని తనకు కొందరు ఆఫర్ చేశారని గుర్తు చేసుకున్నారు. రాష్ట్రంలో దళితబంధు ఇస్తే అంబేద్కర్ మనవడు ఆశ్చర్యపోయారని పేర్కొన్నారు. తెలంగాణ సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తే ఇతర రాష్ట్రాల నుంచి చాలా మంది వచ్చి అంబేద్కర్ ఇల్లు అని అభినందించారన్నారు. అధికారంలో ఉన్నా లేకన్నా ప్రజల కోసం పోరాడాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ జాబితానేడు ఖరారు!

>> చేరింది. మంగళవారం కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సమావేశంలో జాబితాపై చర్చించి ఒక నిర్ణయానికి వచ్చే అవకాశం ఉంది.అలాగే కాంగ్రెస్ మేనిఫెస్టో ముసాయిదా ఖరారుపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం కానుంది. ఈ రెండు సమావేశాల్లో రేవంత్‌రెడ్డి పాల్గొనబోతున్నారు. మొదట సోనియాగాంధీ, ప్రియాంక గాంధీలను కలిసిన సందర్భంగా తెలంగాణ లోక్‌సభ అభ్యర్థుల ప్రతిపాదనల జాబితాలో ఉన్న పేర్లు తెలపడంతోపాటు తెలంగాణలో ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిస్థితులు కూడా వివరించారు. మంగళవారం సమావేశం కోసం ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క కూడా ఢిల్లీకి బయలుదేరారు.ప్రస్తుతం నల్లగొండ, జహిరాబాద్, మహబూబన్‌నగర్ మహబూబాబాద్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. గత పది రోజుల క్రితమే తొమ్మిది స్థానాలకు అభ్యర్థుల పేర్లు ప్రకటించడానికి సర్వం సిద్ధం చేసినా స్థానిక ఎమ్మెల్యేలు ఇతర నాయకుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయింది. దీనితో ఫ్లాష్ సర్వేలు మళ్ళీ సునీల్ కనుగోలుతో చేయించారు. మరోవైపు కర్నాటక ఉపముఖ్యమంత్రి కూడా సునీల్ కనుగోలు సర్వేకు క్రాస్‌చెక్‌గా ఆయన కూడా ఒక సర్వేను నిర్వహించారని ప్రచారం కాంగ్రెస్ శ్రేణులలో జరుగుతోంది. రేపటి సమావేశంలో ఈ రెండు సర్వేలు ఆధారంగాటికెట్లు కేటాయించే అవకాశం ఉంది. పొత్తులో భాగంగా తమకు ఒక టికెట్‌కావాలని సిపిఐ కూడా అభ్యర్థిస్తున్నది. ఖమ్మం, నాగర్‌కర్నూల్ మల్కాజిగిరి, భువనగిరి, పెద్దపల్లి స్థానాలపై తీవ్ర ఉత్కంఠత నెలకొంది. నాలుగు పార్లమెంట్ స్థానాల అభ్యర్థులను చివరి వరకు సాగదీసి ప్రకటించే అవకాశం ఉంది. సికిందరాబాద్ నుంచి దానంనాగేందర్ పేరు కూడా వినిపించినా కాంగ్రెస్ శ్రేణులలో అసంతృప్తి నెలకొంది. చేవెళ్ళనుంచి సునీత మహేందర్‌రెడ్డికి బదులు సిటింగ్ ఎంపి రంజిత్‌రెడ్డి పేరు తెరపైకి వచ్చింది. మల్కాజిగిరి కూడా హాట్ టాపిక్‌గా మారింది. కాంగ్రెస్ తొలి జాబితాలో ఇప్పటి వరకు 4 లోక్‌సభ స్థానాలకు (మహబూబ్‌నగర్,మహబూబాబాద్,జహీరాబాద్, నల్లగొండ) అభ్యర్థులను ప్రకటించింది. ఇక వరంగల్,ఖమ్మం,కరీంనగర్,ఆదిలాబాద్,సికింద్రాబాద్,హైదరాబాద్,పెద్దపల్లి,భువనగిరి,చేవెళ్ల,నాగర్‌కర్నూల్,మల్కాజగిరి,మెదక్,నిజామాబాద్ స్థానాలకు సంబంధించి అభ్యర్థుల జాబితా పెండింగ్‌లో ఉంది. ఈ స్థానాలకు సంబంధించి ఆశావాహులు ఎవరు? అక్కడ ఎవరు గెలిచే అవకాశం ఉంది? వంటి అంశాలన్నింటిపై కాంగ్రెస్ పెద్దలతో రేవంత్ చర్చిస్తున్నారు. వీటితో పాటు ఎన్నికల ప్రచార అంశంపై కూడా చర్చించనున్నారు. అలాగే లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి సోనియా,రాహుల్‌గాంధీలను సిఎం సిఎం రేవంత్ ఆహ్వానించనున్నారు.

# సొంత అవసరాల కోసమే జితేందర్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి పార్టీల మార్పు

## వారి బాగోతాలపై ఇడికి, ఐటికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తా : రఘునందన్‌రావు సంచలన వ్యాఖ్యలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 18:** సొంత అవసరాల కోసం కొంత మంది నేతలు పార్టీలు మారుతున్నారని మాజీ ఎమ్మెల్యే, మెదక్ బిజెపి ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు వ్యాఖ్యానించారు. మాజీ ఎంపీలు జితేంతర్‌రెడ్డి(బిజెపి),రంజిత్‌రెడ్డి(బిఆర్‌ఎస్) పార్టీ మారడం వెనుక రూ.వందల కోట్లు చేతులు మారుతున్నాయని ఆరోపించారు. వారిద్దరూ ఆ డబ్బులతో కాంగ్రెస్ పార్టీకి ఫండింగ్ చేయబోతున్నారని చెప్పారు. మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి కుమారుడికి బిజెపి టికెట్ ఇస్తే బిజెపిలో ఉండేవారని... టికెట్ ఇవ్వకపోతే పార్టీ మంచిది కాదా? అని ప్రశ్నించారు. సోమవారం నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్నికల వేళ నేతలు తమ అవసరాలకు అనుకూలంగా పార్టీలు మారుతున్నారని మండిపడ్డారు. బిజెపిలో చేరిన సమయంలో పార్టీ గురించి అద్భుతంగా మాట్లాడి... వీడాక ఇష్టానుసారంగా విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఏ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి ఏం లాభం చేకూర్చునేందుకు కాంగ్రెస్ పార్టీలోకి జితేందర్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి వెళ్తున్నారని ప్రశ్నించారు. వీరిద్దరూ కాంగ్రెస్‌కు వెళ్లడం ద్వారా వెనుక జరిగిన ఆర్థిక లావాదేవీలు ఏంటని ప్రశ్నించారు. వారి ఆర్థిక ప్రయోజనాలు, వ్యక్తిగత ప్రయోజనాటు ఏంటని ప్రశ్నించారు. జితేందర్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరడం వెనుక ఉన్న రహస్యాలు మాకు తెలుసునని, అన్ని సమాచారాలు తమ వద్ద ఉన్నాయని చెప్పారు. బిఆర్‌ఎస్ ద్వారా ఎంపీ రంజిత్‌రెడ్డి అందరి కంటే ఎక్కువ లబ్ది పొందారన్నారు.

# దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయండి

## స్పీకర్‌కు బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేల ఫిర్యాదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 18:** కాంగ్రెస్‌లో చేరిన బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేల బృందం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కలిసింది. స్పీకర్‌ను ఆయన నివాసంలో సోమవారంనాడు కలిసిన నేతలు ఈ మేరకు పిటీషన్ సమర్పించారు. ఈ అంశంలో చర్యలు తీసుకుంటామని స్పీకర్ తమకు హామీ ఇచ్చినట్లు నేతలు తెలిపారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు నిర్ణయం మూడు నెలల్లో తీసుకోవాలని సుప్రీం కోర్టు జడ్జిమెంట్ ఇచ్చిందని వారు పేర్కొన్నారు. స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేలలో పాడి కౌశిక్‌రెడ్డి, కాలేరు వెంకటేశ్, ముఠాగోపాల్, బండారు లక్ష్మారెడ్డితో పాటు పలువురు నాయకులు ఉన్నారు. ఒక పార్టీ తరఫున గెలిచి మరో పార్టీలో చేరే ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టి చంపలని మాట్లాడిన రేవంత్‌రెడ్డి... ఇప్పుడు మా పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలను ఎలా తీసుకుంటగారు అని మీడియాతో మాట్లాడుతూ కౌశిక్‌రెడ్డి ప్రశ్నించారు.

# మాల్దీవుల్లో ఎన్నికలు.. భారత్‌కు బ్యాలట్ బాక్సులు!



**మాలె, మార్చి 18:** మాల్దీవుల్లో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి బ్యాలెట్ బాక్సులను భారత్ సహా శ్రీలంక, మలేషియాల్లో ఏర్పాటు చేయనున్నట్లు ఆ దేశ ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఏప్రిల్ 21న జరిగే ఈ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు కోసం అభ్యర్థనలు చేసుకునేందుకు విధించిన గడువు ముగిసింది. సుమారు 11 వేల మంది ఓటర్లు తమ కోసం పోలింగ్ స్టేషన్లు వేర్వేరు ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని ఎన్నికల సంఘానికి దరఖాస్తు చేసుకున్నారు. వారి అభ్యర్థన మేరకు తిరువనంతపురం, కొలంబో, కౌలాంపూర్‌లో బ్యాలెట్ బాక్సులు ఏర్పాటు చేయనున్నట్లు అక్కడి ఇసి తెలిపింది. గతంలో మాల్దీవుల్లో పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు శ్రీలంక, మలేషియా నుంచి మాత్రమే రిజిస్టర్ చేసుకునేవారు.ఈసారి కేరళలోని తిరువనంతపురం నుంచి 150 మంది దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ఇక్కడ కూడా బ్యాలెట్ బాక్సులు ఏర్పాటు చేయాలని నిర్ణయించాం అని మాల్దీవుల సెక్రటరీ జనరల్ హసన్ జకారియా తెలిపారు. మొత్తతం 93 పార్లమెంట్ స్థానాలకు 389 మంది పోటీ చేస్తున్నారు. భారత అనుకూల మాల్దీవియన్ డెమోక్రటిక్ పార్టీ 90 స్థానాల్లో పోటీ చేస్తుండగా అధ్యక్షుడు ముయిజ్జు నేతృత్వంలోని ప్రోగ్రెసివ్ పార్టీ ఆఫ్ మాల్దీవ్స్, పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్ కూటమి 89 స్థానాల్లో బరిలో ఉంది. కొద్దిరోజుల క్రితం రష్యా అధ్యక్ష ఎన్నికల ఓటింగ్ తిరువనంతపురంలో నిర్వహించిన సంగతి తెలిసిందే. ఆ దేశ దౌత్య సిబ్బంది, శాస్త్రవేత్తల కోసం బ్యాలెట్ బాక్సులను భారత్‌కు తరలించారు. ఇదే తరహాలో మాల్దీవుల పార్లమెంట్ ఎన్నికల ఓటింగ్ ఇక్కడ జరగనుంది. మాల్దీవులు చిన్న దేశం కాదని, దేశ భద్రత విషయంలో తమ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల గురించిఇతరులు ఆందోళ చెందాల్సిన అవసరం లేదని అధ్యక్షుడు వ్యాఖ్యానించారు. మాల్దీవుల జాతీయ రక్షణ దళం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మాల్దీవులు స్వతంత్రత, సార్వభౌమత్వం కలిగిన దేశం. ఇక్కడ భద్రత, నిఘా విషయంలో ఇతరుల జోక్యం అనవసరం. ప్రతి అంశంలోనూ స్వయం సమృద్ధి కలిగిన దేశంగా ఎదగాలనుకుంటోంది. ఈ నిర్ణయం ఇతర దేశాలతో స్నేహ బంధానికి ఏ మాత్రం ఆటంకం కలిగించదు అని ముయిజ్జు తెలిపారు.

# మెగా బ్లాక్‌బస్టర్ 'మగధీర' రీరిలీజ్

గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా రామ్ చరణ్ అభిమానులు అందరికీ ఒక రోజు ముందేపండగ రాబోతోంది.. తెలుగు సినిమా ఇండస్ట్రీ రికార్డులను తిరగరాసి తెలుగు వాడి ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన గీతా ఆర్ట్స్ పతాకంపై అల్లు అరవింద్ ప్రతిష్టాత్మకంగా నిర్మించి, దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో రూపొందించిన మెగాబ్లాక్ బస్టర్ మూవీ మగధీర. ఈచిత్రం మార్చి 26న థియేటర్లలో రీరిలీజ్‌కాబోతోంది.. ఈసందర్భంగా పంపిణీదారులు శ్రీ విజయలక్ష్మి




ట్రేడర్స్ అధినేత యర్రంశెట్టిరామారావు, అరిగెల కిశోర్‌బాబు మాట్లాడుతూ, ఈచిత్రాన్ని భారీస్థాయిలో అత్యధిక థియేటర్లలో తెలుగు రాష్ట్రాల్లో రీరిలీజ్ చేస్తున్నామని తెలిపారు. మమ్మల్ని ప్రోత్సమించి మాకు రీరిలీజ్ చేసే అవకాశం కల్పించిన అల్లు అరవింద్‌గారికి ధన్యవాదాలు అని తెలిపారు. తెలుగు ప్రేక్షకులు మెగా అభిమానులు ఈచిత్రాన్ని ఆదరించి మరోసారి ఘనవిజయాన్ని అందించి రామ్‌చరణ్‌కు బర్త్‌డే గిఫ్ట్ ఇస్తారని కోరుకుంటున్నామని చెప్పారు.

# క్రికెటర్ శ్రీశాంత్ ముఖ్యపాత్రలో పొలిటికల్ బ్యాక్‌డ్రాప్: యమధీర

కన్నడ హీరో కోమల్ కుమార్ హీరోగా, ఇండియన్ క్రికెటర్ శ్రీశాంత్ నెగిటివ్ రోల్‌ప్లే చేస్తూ మన ముందుకు రానున్న చిత్రం యమధీర.. శ్రీమందిరం ప్రొడక్షన్స్‌లో వేదాల శ్రీనివాస్ నిర్మిస్తున్న తొలి చిత్రంగా వస్తోంది. ఈసినిమాలో నాగబాబు, ఆలీ, సత్యప్రకాష్, మధుసూదన్ తదితరులు నటిస్తున్నారు. ఇటీవల ఈసినిమాకు సంబంధించిన టీజర్‌ను ప్రముఖ నిర్మాత అశోక్‌కుమార్ విడుదల చేశారు.. ట్రైలర్‌ను తాజాగా ఫిలిం ఛాంబర్‌లో విడుదల చేశారు. తెలుగు ఫిలిం



ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ట్రెజరర్ రామ్ సత్యనారాయణ, నిర్మాత డిఎస్‌రావు, పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, వేదాల శ్రీనివాస్ నిర్మాతగా శంకర్ దర్శకుడిగా చేస్తూ కన్నడ సినిమా తీసి తెలుగులో వస్తున్న సినిమా యమధీర అన్నారు. ఈసినిమాలో మన తెలుగువారు నాగబాబు, ఆలీ, సత్యప్రకాష్‌లు నటించటం ఇది ఒక తెలుగు సినిమాగానే అన్పిస్తోందని అన్నారు. ఈచిత్రం మంచి సక్సెస్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు. రామ్ సత్యనారాయణ మాట్లాడుతూ, టైటిల్ చాలా బాగుందన్నారు. విదేశీ లోకేషన్స్‌లో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా మేకర్స్ నిర్మించినట్టు తెలిపారు. వేదాలకు ఈసినిమా మంచి హిట్ అవ్వాలని కోరుకుంటున్నట్టుతెలిపారు. పి.శ్రీనివాసరావు, నిర్మాత వేదాల శ్రీనివాస్ రావు తదతరులు మాట్లాడారు



ఈచిత్రం ఈనెల 23న ప్రేక్షకుల ముందుకు రాను న్నట్టు మేకర్స్ తెలిపారు. ఈసినిమాకు మంచి సక్సెస్ అందించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.




# సరికొత్త కథతో డిఫరెంట్ జోనర్ 'బచ్చలమల్లి'



బచ్చలమల్లి... సరికొత్త కథతో డిఫరెంట్‌జోనర్ సినిమా. సందీప్ కిషన్, కిరణ్ అబ్బవరంతో చేసే సినిమాలు కూడ యూనిక్ కాన్సెప్ట్‌తో అలరిస్తాయని, 2025లో తప్పకుండా పాన్‌ఇండియా మూవీ చేయబోతున్నానని ప్రముఖ సక్సెస్‌ఫుల్ నిర్మాత రాజేష్ దండా అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, పంపిణీదారుని కంటే నిరానమతగా ప్రయాణం బాగుందని అన్నారు. నచ్చిన కథతో ప్రయాణం చేసే వెసులుబాటు నిర్మాతకు ఉంటుందని అన్నారు. తాను పంపిణీదారునిగా ఉన్నపుడే సందీప్ కిషన్, అల్లరి నరేష్ నన్ను నమ్మారని, అలా నాతో జర్నీ చేస్తున్నారని తెలిపారు. వారితో మరలా సినిమాలు తీయటానికి కారణమదే అంటూ హాస్య మూవీస్ అధినేత రాజేష్ దండా పేర్కొన్నారు.. మార్చి 19న ఆయన పుట్టిన రోజుసందర్భంగా సినిమా నిర్మాణం, భవిష్యత్ సినిమాల విషయాలను మీడియాతో వెల్లడించారు.

**ఈసారి బర్త్‌డేగిఫ్ట్‌గా ఏమేమి చేయబోతున్నారు?**

స్వామిరారా.. చిత్రంతో పంపిణీదారునిగా మొదలై దాదాపు 82 సినిమాలనువిడుదల చేశా.. ఒక్క క్షణం, నాంది సినిమాలకు సహనిర్మాతగా వ్యవహరించా.. అనిల్ సుంకరతో ప్రయాణం సాగిస్తూ ఊరుపేరు భైరవ కోన ,సామజవరగమన వంటి సినిమాలను నిర్మించా. అవి హిట్ కావటంతో ఈ బర్త్‌డే గిఫ్ట్‌గా మరో కొనిన సినిమాలు సిద్ధంచేసుకున్నా.

**మీ బ్యానర్‌లో సొంతంగా సినిమా చేస్తున్నారే?**

నేను ఇంతకుముందు కూడ చేసినవి సొంత బ్యానర్‌లోనే.. నా కిష్టమైన వారితో నా బ్యానర్‌లో చేయటం హ్యాపీ .. నాంది సినిమా నా జోనర్ సినిమా.. బచ్చలమల్లి కూడ నా జోనర్ సినిమా. ఇలా నా కిష్టమైన కథలతో మనుషులతో చేయటం చాలా ఆనందంగా ఉంటుంది. దీనికి సుబ్బు దర్శకుడు.

**బచ్చలమల్లి.. ఎలాంటి కథ.. సీరియస్‌గా ఉంటుందా?**

90 దశంలోకి కథ చాలా ఆసక్తికరంఆ ఉంటుంది. కథ ప్రకారం సహజమైన లొకేషన్స్‌లోతీయాని అన్నవరం, తుని చుట్టుపక్కల విలేజ్‌ల్లో షూటింగ్ చేశాం.. మే 10 నుంచి సాగే సింగిల్ షెడ్యూల్‌లో సినిమాను పూర్తిచేస్తాం.

**పెద్ద నిర్మాతలే నిదానంగా చేస్తున్న రోజుల్లో మీరు స్పీడ్‌గా చేయటం శాటిలైట్ బిజినెస్ కూడ పొందటం ఎలా అన్పిస్తుంది?**

ఇక్కడ ఒక్కటే కొలమానం... సినిమాలు బాగా ఆడుతున్నాయి కనుక బిజినెస్ జరుగుతుంది.. ఇంతకంటే పెద్దనిర్మాతలు చిన్న చిత్రాలుఅనే తేడా లేదు.

**సహజంగా మీకు ఏ జోనర్ అంటే ఇష్టం?**

కమర్షియల్ సినిమా అంటే ఇష్టం. అందులో నాకు యాక్షన్ సినిమాలంటే మరీ ఇష్టం.. అవి నా సినిమాలోఉండేలా చూసుకుంటాను. అది కూడ కథ ప్రకారం ఉండాలి.

**చిన్న సినిమాలను తక్కువలో అవ్వగొట్టొచ్చు.. అనే టాక్ బయట ఉంది? కానీ మీ సినిమాలకు ప్రభాస్ సినిమాకు పనిచేసే కెమెరామెన్,సంగీత దర్శకుడిని తీసుకోవటానికి కారణం?**

సినిఆకు కథ, తర్వాత ముఖ్యమైంది ఫొటోగ్రఫీ... అది చక్కగా ఉంటేనే కంటికి ఇంపుగా ఉంటుంది.. రంగస్థలం, కోమాలి, సినిమాలుచూశాను.. సినిమాటోగ్రఫీ అద్భుతంగా ఉంది.. తను నాకు బాగా తెలుసు.. అందుకే నేను తీసుకున్నాను.అలాగే సంగీత దర్శకుడ కూడా ఎంపిక చేశాను. తను బిజీగా ఉన్నా,. నా కోసం చేస్తానని హామీ ఇచ్చారు.. ఇలా మంచి మనుషులతోకలిసి పనిచేయటం నాకు చాలా ఇష్టం... ప్రేక్షకులను కూడ ఆ ఫీలింగ్ ఉంటేనే కనెక్ట్ అవుతారు.. క్వాలిటీ పరంగా ఎక్కడాకాంప్రమైజ్ కాకుండా తీయగలుగుతున్నా.

**హాస్య మూవీస్‌కు ప్రత్యేకతగా మీరు ఏం చేయబోతున్నారు?**

హాస్య మూవీస్‌తో అన్ని మంచి సినిమాలు కొత్త కథలు తీయటమే ప్రత్యేకత.. పలు పెదనద సంస్థలు తీసినట్టే మా బ్యానర్‌లో మంచి కథాంశం.. కొత్త కథలు తీయాలనుకుంటున్నాం.. ఇప్పటి వరకు తీసినవి, అలాంటి కొత్త కథలే.. రేపు దర్శకుడు త్రినాథ్‌తో తీయబోయే సినిమా కూడ భిన్నమైన కథతో ఉంటుంది.

**ప్రస్తుతం తెలుగు సినిమా పాన్‌ఇండియా స్థాయికి చేరింది.. మీ బ్యానర్‌లో ఆ స్థాయి సినిమా ఉంటుందా?**

తప్పకుండా . పాన్‌ఇండియా హీరో, కథ లభిస్తేతప్పకుండా చేస్తా.. 2025లో తప్పకుండా చేస్తా.

**కొత్త సినిమాలు?**

అల్లరి నరేష్ సినిమా యాభైశాతం పూర్తయింది. సందీప్‌కిషన్, కిరణ్ అబ్బవరం సినిమాలున్నాయి.

**మీ బ్యానర్‌లోపెద్ద ప్రాజెక్టు ఎపుడు ఉండబోతుంది?**

వచ్చే ఏడాది తప్పకుండా పెద్ద హీరోతోచేయబోతున్నా.. అది ఎవరనేది సస్పెన్స్.

# వైభవంగా 4వ ఎడిషన్ 'గామా' అవార్డుల వేడుక

దుబాయ్‌లో ఎఎఫ్ఎం ప్రాపర్టీస్‌ప్రజెంట్స్ గామా తెలుగు మూవీ అవార్డులు 4వ ఎడిషన్ అంగరంగ వైభవంగా జరిగింది.. తాజాగా దుబాయ్‌లోని జబిల్ పార్క్‌లో ప్రతిష్టాత్మకంగా ఎఎఫ్ఎం ప్రాపర్టీస్ ప్రజెంట్స్ గామా అవార్డుల వేడుకలను అవార్డుల చైర్మన్ కేసరి త్రిమూర్తులునిర్వహించారు. 2021, 2022,2023లో విడుదలైన చిత్రాల నుంచి బెస్ట్ యాక్టర్, (మేల్,ఫిమేల్), బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్, బెస్ట్ సింగర్ (మేల్,ఫిమేల్), బెస్ట్ బ్యాగ్రౌండ్ స్కోర్,బెస్ట్ లిరిక్స్, బెస్ట్‌సెలబ్రిటీ సింగర్, వంటి 42 విభాగాల్లో అవార్డులను అందజేశారు. తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి ప్రముఖులు హాజరయ్యారు. తెలుగుచిత్ర పరిశ్రమ నుంచి హీరోలు మంచు మనోజ్ ఉత్తమ నటుడిగా, నిఖిల్ సిద్ధార్థ, సందీప్ కిషన్,తేజ సజ్జ, ఆనంద్ దేవరకొండ, హీరోయిన్లు డింపుల్ హయతి, దక్ష నగార్కర్, ఆషిక రంగనాదన, నేహాశెట్టి,ఫరియా అబ్దుల్లా గామా అవార్డులు అందుకోవటమే కాకుండా అద్భుతమైన నృత్యప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఆస్కార్ అవార్డు అందుకున్న ఆర్‌ఆర్‌ఆర్ చిత్రానికి గానూ, మూవీ ఆఫ్ ది డికేడ్ అవార్డును చిత్రనిర్మాత డివివి దానయ్య అందుకున్నారు. జాతీయ పురస్కారం అందుకున్న పుష్ప ఉత్తమచిత్రంగా, ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్, ఉత్తమ చిత్రాలుగా పుష్ప, బ్రో, సీతారామం, గామా బెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్‌గా దేవిశ్రీ ప్రసాద్, తమన్, హేష్ అబ్దుల్ వహాబ్, ఉత్తమ ఆల్బమ్‌గా సీతారామం, విశాల్ చంద్రశేఖర్, బెస్ట్ సింగర్స్‌గా అనురాగ కులకర్ణి, ధనుంజయ్, హారిక నారాయణ్,




ఎంఎల్ శృతి, మౌనిక యాదవ్, ట్రెండింగ్ సాంగ్‌కు, రఘు కుంచె గామా గద్దర్ మెమోరియల్ అవార్డు నల్లగొండ గద్దర్ నరసన్న, లెజెండరీ మ్యూజిక్ సంగీత దర్శకుడ కోటి అవార్డులను అందుకున్నారు.. 25 సంవత్సరాల సంగీత దర్శకురాలిగా ఎంఎం శ్రీలేఖ గామా పురస్కారం అందుకున్నారు. కార్యక్రమంలో గామా అవార్డుల సిఇఒ సౌరభ్, జ్యూరీ సభ్యులు మ్యూజిక్ డైరెక్టర్ కోటి, సీనియర్ దర్శకుడు విఎన్ ఆదత్య, మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం శ్రీలేఖ ఆధ్వరనయంలోసుమ, హైపర్ ఆది యాంకరింగ్ చేసిన ఈ కార్యక్రమంలో టాలీవుడ్ సింగర్స్‌తో పాటలు, హీరోయిన్ల డ్యాన్స్ పెర్ఫామెన్స్ ఆకట్టుకున్నాయి.



## 50 సెకన్ల యాడ్ కోసం రూ.5కోట్లు!

లేడీ సూపర్‌స్టార్ నయనతార.. తాజాగా ఒక కమర్షియల్ యాడ్స్‌లో నటించేందుకు ఓకే చెప్పిందని తెలిసింది..అయితే కేవలం 50 సెకన్ల యాడ్‌లో కన్పించేందుకు ఏకంగా రూ.5 కోట్లు రెమ్యూనరేషన్ అందుకుంటున్నట్టుగా సమాచారం. అంతేకాదు ఏడాదిపాటు ఆ కంపెనీకి ప్రమోషన్‌లో అమ్మడి ఫొటోలు, వీడియోల్లో కన్పించనుంది.. యాడ్ చిత్రీకరణ స్టార్ట్ అయినట్టు తెలిసింది. లేడీసూపర్‌స్టార్‌గా సౌత్ ఇండియన్ భాషల్లో అనినంటా కూడ ఎంతో క్రేజ్‌ను సొంతం చేసుకుందీ అమ్మడు.

# 'తలకోన' రిలీజ్ డేట్ ఫిక్స్




అక్షర క్రియేషన్స్ పతాకంపై నగేష్ నారదాసి దర్శకత్వంలో దేవర శ్రీధర్‌రెడ్డి (చేవెళ్ల) నిర్మాతగా అప్సరరాణి ప్రధాన పాత్రలోరూపొందిన సస్పెన్స్‌థ్రిల్లర్ తలకోన.. ఈచిత్రం అన్ని హంగులు పూర్తిచేసుకుని మార్చి 29న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా చిత్ర నిర్మాత శ్రీధర్‌రెడ్డి మాట్లాడారు. క్రైమ్ థ్రిల్లర్‌తో సాగే ఈ కథాంశం మొత్తం ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో ఉండబోతోందని అన్నారు. అయితే ఫారెస్ట్ అనగానే కేవలం ప్రకృతి అందాలేకాదు. అందులో ఇంకో కోణం ఉందన్నారు. అదే విధంగా పాలిటిక్స్, మీడియాను సైతం మిక్స్‌చేసి చూపించటం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ప్రకృతిలో ఏమేమి జరుగుతాయో తెలిపే ప్రయత్నం కూడా చేశామన్నారు.. అందుకు తగ్గ టీమ్‌ను, టెక్నికల్ టీమ్ కూడ సినిమాకు తీసుకోవటం జరిగిందన్నారు. అలాగే థ్రిల్లింగ్ సస్పెన్స్‌తో మార్చి 29న ప్రేక్షకుల ముందుకు రానుందని తెలిపారు. ప్రేక్షకులు ఆదరిస్తారని ఆశీస్తున్నానని పేర్కొన్నారు. దర్శకుడు నగేష్ నారదాసి మాట్లాడుతూ, అప్సర రాణి నటించిన వెరైటీ స్టోరీ అన్నారు. తలకొనలో షూటింగ్ అద్భుతంగా జరిగిందని తెలిపారు.

# '1920 భీమునిపట్నం'

కంచర్ల ఉపేంద్ర, అపర్ణాదేవి, హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం '1920 భీమునిపట్నం'. అవార్డు చిత్రాల దర్శకుడు నరసింహ నంది దర్శకత్వంలో ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ పతాకంపై కంచర్ల అచ్చుతరావు నిర్మిస్తున్న చిత్రం చిత్రీకరణ రాజమహేంద్రవరం పరిసరాల్లో జరుపుకుంటోంది... ఈ మధ్యనే రామోజీ ఫిల్మ్ సిటీలోషూటింగ్ ప్రారంభించుకుని అక్కడేపది రోజులపాటు చిత్రీకరణ జరుపుకున్న ఈచిత్రం యూనిట్ రాజమండ్రికి వెళ్లి అక్కడి పరిసరాల్లో



హీరోహీరోయిన్ల మధ్య వచ్చే కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈసందర్భంగా నిర్మాత కంచర్ల అచ్యుతరావు మాట్లాడారు.. ఈచిత్రంలోని సీతారాం, సుజాత పాత్రలమధ్య నడిచే ప్రేమకథను దర్శకుడు అద్భుతంగా తెరకెక్కిస్తున్నారని తెలిపారు. కథానుసారం సంగీతం, ఫొటోగ్రఫీ ప్రాణంగా నిలుస్తాయన్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా సంగీతం అందిస్తుండటం ఓ హైలెట్ అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య పోరాట నేపథ్యంలో చక్కటి భావోద్వేగాల మధన నడిచే కథతో ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్టు తెలిపారు. పాత్రలన్నీ సహజంగా ఉంటాయని తెలిపారు. నిజజీవితంలో జరిగిన కొన్ని ఘటనలను ప్రేరణగా తీసుకుని ఆసినిమాను చేస్తున్నామని తెలిపారు. అప్పటి బ్రిటీషు ప్రభుత్వ పోలీసు అధికారి పాత్రలో హీరో కంచర్ల ఉపేంద్ర నటిస్తున్నట్టు తెలిపారు.. స్వాతంత్ర్య సమరయోధుడి కుమార్తె పాత్రలో హీరోయిన్ అపర్ణాదేవి నటిస్తున్నారని తెలిపారు. సమావేశంలో హీరో కంచర్ల ఉపేంద్ర, హీరోయిన్ అపర్ణాదేవి మాట్లాడారు.

# అన్యోన్యత పెరగాలంటే..



ఈ తరానికి ఓపిక తక్కువ. చాలామంది పెద్దవాళ్లు అనే మాటే ఇది. పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే ఆలుమగలిద్దరూ పనిచేయక తప్పని పరిస్థితి. ఆ ఒత్తిళ్లు, అసమానాలు ఇంటి దాకా రావడం ఒకెత్తయితే. ఇద్దరి మధ్యా అన్యోన్యత తగ్గడం ఒక కారణం. కొనసాగిస్తే.. పిల్లలపైనా ప్రభావం పడదూ? అలా జరగొద్దంటే..

✦ ఎడతెరిపిలేని పనులతో ఒత్తిడి, ఆందోళన వేధిస్తున్నప్పుడు ఆత్మీయుల పలకరింపు చాల బాగుంటుంది కదూ! పెదాలపై చిరునవ్వు పూయించడమే కాదు. మనసు భారాన్నీ తగ్గించేస్తుంది. ఆఫీసులో ఏమాత్రం విరామ దొరికినా భాగస్వామికి ఓ మెసేజ్ పెట్టండి. తిన్నావా అన్న ప్రశ్న. పోనీ ఒక స్మైలీ చిన్నదేకానీ. మనసుల్ని దగ్గర చేస్తుంది. ఎంతసేపూ నేనే పెట్టాలా అన్న పోటీ వద్దు. మీవంతుగా పెడుతూ వెళ్లండి. అటు నుంచీ పలకరింపు ప్రారంభమవుతుంది.

✦. శ్రీవారూ.. మీకు ఒక్క బాధ్యతే! దానికే తలనొప్పి వస్తోంటే.. ఇల్లు, పిల్లలు.. ఆఫీసు పనులనూ చూసుకుంటున్న ఇల్లాలి సంగతేంటి? చిన్న చిన్న పనులు అందుకోండి. తను ధరించిన దుస్తులు, వంట.. ఇలా ఏది బాగున్నా.. చిన్న మెచ్చుకోలు ఇవ్వండి. ఆ గుర్తింపు చాలరూ.. ఆమెకు మీపై ప్రేమ పొంగడానికి?

✦ ఇద్దరూ ఉద్యోగస్తులైతే వచ్చామా.. వేళకింత తిన్నామా అన్నదాంతోనే సరిపోతుంది. ఇక కబుర్లు చెప్పుకోవడానికి సమయమేది? ఇది కూడా దూరానికి కారణమే. రోజూ కలిసి భోజనం చేయడం.. వారంలో ఒకరోజు భాగస్వామికే అని పెట్టుకోవడం చేయండి. మరీఅత్యవసరం అయితే తప్ప నియమాలను విస్మరించొద్దు. అప్పుడు అన్యోన్యత పెరుగుతుంది.

✦ నేనె కష్టపడుతున్నా అనుకోవడంలో తప్పు లేదు. కానీ ఎదుటివారి జీత తక్కువనో సామర్థ్యాన్ని తక్కువ అంచనా వేయడమో చేస్తేనే ఇద్దరి మధ్యా దూరం తెలియకుండానే పెరుగుతుంది. ఆందోళనతో ఉన్నప్పుడు సాయం చేయండి. నేనున్నా అంటూ భరోసా ఇవ్వండి. కోపంలో ఏమైనా అన్నా మీరూ తిరిగి అనాలనుకోవద్దు. ఆ క్షణం మౌనంగా ఉన్నా చాలు. తర్వాత వాళ్లే కారణం చెబుతారు. లేంటే మీరే తెలుసుకొని తోచిన సలహాను ఇవ్వండి. ఇది వారికి మనోధైర్యాన్నిస్తుంది. ఎలాంటి పరిస్థితి ఎదురైనా తన కంటూఒకరున్నారన్న ఆలోచన కొత్త శక్తినిస్తుంది. ఏ నిర్ణయమైనా ఉమ్మడిగా తీసుకుంటూ ఒకరికొకరు అండగా నిలుస్తూ సాగండి చిన్న చిన్న అలకలే కానీ.. విభేదాలకు తావుండదు. ఇక అసహనాలు, కొట్లాటలకు ఆస్కారమేది? □



క్రికెట్ ఫీల్డ్‌లోని ఒక్కొక్క రంగంలో నెమ్మదిగా మహిళా కేతనం ఎగురుతోంది. గతంలో మొదటి మహిళా క్రికెట్ అంపైర్ వృందా రతి, మొదటి ఐసిసి మహిళా మ్యాచ్ రిఫరీగా జి.ఎస్.లక్ష్మి చరిత్ర సృష్టిస్తే ఇప్పుడు దేశంలోనే మొదటి మహిళా పిచ్ క్యూరేటర్‌గా జసింత కల్యాణ్ ఘనత సాధించింది. బెంగళూరులో జరుగుతున్న విమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో పిచ్ క్యూరేటర్‌గా జసింత తన బాధ్యతను నిర్వర్తిస్తోంది. ఆమె పరిచయం.

క్రికెట్ అంటే సచిన్, ద్రవిడ్, గంగూలి అనేవారు ఒకప్పుడు, మిథాలీ రాజ్, హర్మన్ ప్రీత్‌కౌర్, స్మృతి మంధాన అంటున్నారు ఇప్పుడు, క్రికెట్ కామెంటేటర్స్ అంటే హర్ష భోగ్లే, సునీల్ గవాస్కర్ అనేవారు మొన్న. ఫిమేల్ క్రికెట్ యాంకర్స్‌గా మందిరా బేడీ, సంజనా గణేశన్ పేరు గడించారు ఇవాళ. మహిళా అంపైర్లు ఇదివరకే రంగంలోకి వచ్చారు. వారి వరుసలో చేరింది జసింత కల్యాణ్, అమె భారతదేశంలో తొలి మహిళా పిచ్ క్యూరేటర్.

**1980 నుంచి...**

మనదేశంలో పిచ్ క్యూరేటర్లు 1980 వరకూ లేరు. స్టేడియంలో గడ్డి పెంచే మాలీలే పిచ్‌ను కూడా తయారు చేసేవారు, తెలిసినంతలో చూసుకునేవారు. కాని వాన పడితే పిచ్‌ను తడవడానికి వదిలేయడం, స్టంప్స్ వదిలేసి పోవడం జరిగేది. దానివల్ల మ్యాచ్ కొనసాగే సమయంలో పిచ్ అనూహ్యంగా మారేది. అలా కాకుండా స్టేడియంలోని మట్టిని బట్టి, రుతువులను బట్టి, ఆట సమయానికి పిచ్‌ను శాస్త్రీయంగా తయారు చేసేందుకు 'పిచ్ క్యూరేటర్లు' రంగం మీదకు వచ్చారు. వీరు పిచ్‌ను తీర్చిదిద్దుతారు. రకరకాల వాతావరణ పరిస్థితుల నుంచి కాపాడి పిచ్‌ను ఎప్పుడూ ఆటకు వీలుగా ఉంచుతారు. అయితే ఈ నలభై ఏళ్ల నుంచి కూడా పురుషులే పిచ్ క్యూరేటర్లుగా ఉన్నారు. ఒక స్టేడియంలోని పిచ్‌లను స్త్రీలకు అప్పజెప్పడం



## తొలి మహిళా క్యూరేటర్

ఎప్పుడూ లేదు. మొదటిసారి అలా బాధ్యత తీసుకున్న మహిళ జసింత కల్యాణ్.

**బెంగళూరులో జసింత...**

బెంగుళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా జరుగుతోన్న డబ్ల్యూపిఎల్ కోసం పిచ్‌ను తయారు చేసే బాధ్యతను అందుకున్నారు జసింత కల్యాణ్. బెంగళూరు నుంచి 80 కిలోమీటర్ల దూరంలో ఉన్న హరొబెలె అనే ఊరిలో జన్మించిన జసింత తండ్రి వరి రైతు, చిన్నప్పుడు ఆర్థిక కష్టాలు పడిన జసింత బెంగళూరు చేరుకుని 'కర్నాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్'లో రిసెప్షనిస్ట్‌గా చేరింది. ఆ తర్వాత అడ్మినిస్ట్రేటర్‌గా ప్రమోట్ అయ్యింది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఆమె ఆఫీసు ఉన్నా మ్యాచ్‌లు చూసేది కాదు. సిక్సర్లు, ఫోరునటల వినిపిస్తే తప్ప. అయితే ఆమెకు స్టేడియంలోని పచ్చగడి అంటే ఇష్టం. □

# పిల్లలకు మంచినే నేర్పుదాం ?

పిల్లలు ఏదైనా తప్పు చేసినప్పుడు.. చాలాసార్లు స్కూల్లో ఇదే నేర్పుతున్నారా అనేస్తుంటాం. పాఠ్యపుస్తకాలు నేర్పలేని బోలెడు విషయాలు ఉంటాయి. తల్లిదండ్రులుగా వాటిని మనమే వాళ్లకి నేర్పాలి.

1. డబ్బులు పొదుపు చేయాలి. లేనివారికి సాయం చేయాలి



వంటివి స్కూల్లో మాటల ద్వారా నేర్చుకుంటారు. నిజ జీవితంలో మనమే అలవాటు చేయాలి. అవసరమైన సాధన వారితో చేయించాలి. ఉదాహరణకు మార్కెట్ నుంచి చిన్న చిన్న వస్తువులు తెమ్మని చెప్పండి. అలాగే డబ్బులు దాయడం, పేదవారికి వారి చేతే సాయమందివ్వడం లాంటివి చేయండి. ఏదీ సులువుగా రాదన్న విషయం అర్థమవుతుంది. తోటివారికి తోడ్పడాలనే గుణమూ అలవాడుతుంది.

✦ పిల్లలన్నాక గొడవలుండవా? అలాగని వారి మధ్య దూరిపోవద్దు. వీలైనంత వరకూ వారి మధ్య వివాదాలను వాళ్లే పరిష్కరించుకోనివ్వండి. వీలైతే.. ఇద్దరూ కూర్చొని మాట్లాడుకుంటే సమస్యలు ఎలా తొలగిపోతాయో వివరిస్తే చాలు. పొరపాటు అని తెలిసినా కూడా కొందరు పిల్లలు సారీ చెప్పడం నామోషీగా భావిస్తుంటారు. స్నేహంలో భేషజాలకు తావుండదని వివరించగలిగే సరి. ఈ విధమైన తర్ఫీదు చిన్నతనంలోనే వారిలో నాయకత్వ లక్షణాలు పెంపొందడానికి సాయపడతాయి.

✦ చిన్నప్పుడు వాళ్లేం చేసినా ముద్దుగానే ఉంటుంది. బెదిరించినా, కొట్టినా, తెలిసీ తెలియక తప్పుగా మాట్లాడినా మురిసిపోతుంటాం. పెద్దల ప్రోత్సాహం ఉందనిపిస్తే పిల్లలు దాన్నే కొనసాగిస్తారు. నలుగురిలోనో, స్కూల్లోనో అలా ప్రవర్తించినప్పుడు పరువు పోయినట్లుగా భావిస్తాం. దండిస్తాం. అసలు తాము చేసిన తప్పేంటో తెలిమయక సత మత మవు తుంటాయి ఆ చిన్న మనసులు. తొలిసారే వారిని సరిచేస్తే తర్వాత ఈ సమస్యలుండవు. ఎదుటివారితో మర్యాదగా ప్రవర్తించడం, నవ్వుతూ పలకరించడం ముందు పరిచయం చేస్తే వాళ్లే కొనసాగిస్తారు.

✦. సందేహాలడిగి చంపేస్తున్నారనో.. ఇల్లంతా చిందర మందర చేయకుండా ఉంటారనో.. మరాం చేస్తున్నారనో చేతిలో ఫోన్ పెట్టి ఊరుకోవద్దు. మానవ సంబంధాల విలువ తెలియదు. పైగా మెదడుపై దుష్ప్రభావం కాబట్టి, ఓపికగా చెప్పండి. లేదా పుస్తకాలు అలవాటు చేయండి. ఇంకా ఆరు బయట ఆడుకునేలా చూడండి. దీనివల్ల వారు శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఎదుగు తారు. □

## కురులకు గుడ్డు సొన

నిగనిగలాడే నల్లటి వాలు కురులు అంటే ఎవరికి ఇష్టం ఉండదు చెప్పండి. ఈ రోజుల్లో ఆహారపు అలవాట్లతో పాటు మారుతోన్న జీవనశైలి ప్రభావం కురులపై కూడా పడుతోంది. వీటికి తోడు స్టైలింగ్ కోసం ఉపయోగించే ఉత్పత్తులు కేశాలను నిర్జీవంగా మార్చేస్తున్నాయి. దీనికి పరిష్కారంగా ఇంట్లోనే సులభంగా చేసుకునే హెయిర్‌ప్యాక్‌ను ప్రయత్నించి చూడండి.



**కావాల్సినవి :** కోడిగుడ్డ సొన-1, తేనె-ఒక చెంచా, ఆలివ్ ఆయిల్- ఒక చెంచా, ఆముదం నూనె- ఒక చెంచా, ఆర్గన్ ఆయిల్- ఒక చెంచా,


**తయారీ :** ముందు కోడిగుడ్డు సొన ఒక పాత్రలో వేసుకుని బాగా గిలకరించాలి. తర్వాత తేనె, ఆలివ్ ఆయిల్, ఆముదం నూనె, ఆర్గన్ ఆయిల్ కూడా ఏవసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని తలకి పట్టించి అరగంట పాటు ఆరనివ్వాలి. తర్వాత మంచి షాంపూ, కండిషనర్‌తో జుట్టుని శుభ్రపరుచుకుంటే సరి. నిగనిగలాడే కురులు సొంతమవుతాయి. □

## పెర్‌ఫ్యూమ్‌తో తాజాదనం..

ఎంత మదిదోచే పెర్‌ఫ్యూమ్ అయినా.. కాసేపటికే దాని ప్రభావం తగ్గిపోతుంది. అలా కాకుండా ఎక్కువసేపు పరిమళాలు వెదజల్లుతూ.. మిమ్మల్ని ఉత్సాహంగా ఉంచాలంటే..

**చెవుల వెనుక :** ఇక్కడ చర్మం చలాలా సున్నితంగా ఉంటుంది. సువాసన నిలిచి ఉండాలన్నా, వ్యాపించాలన్నా పరిమళాన్ని అక్కడ స్ప్రే చేయాలి. పార్టీలు, వేడుకలప్పుడు.. ఆత్మీయులతో కాస్త దగ్గరగా మసులుతుం టాం కాబట్టి ఈ విధంగా ప్రయత్నించి చూడండి. అలాగని అతిగా ఉపయోగించొద్దు. చర్మానికి హాని కలగొచ్చు. తలనొప్పి వంటి సమస్యలూ ఎదురవుతాయి.

**మెడ చుట్టూ :...** ఇక్కడ రక్తనాళాలు చర్మ ఉపరితలానికి దగ్గరగా ఉంటాయి. అందుకే మెడ దగ్గర స్ప్రే చేస్తే పరిమళం చక్కగా వ్యాపిస్తుంది. ఎక్కువ సేపు ఆ తాజాదనం నిలిచి ఉంటుంది. కానీ రాళ్లు పొదిగిన ఆభరణాలపై పడితే వాటి నాణ్యత దెబ్బతినే అవకాశం ఉంది.



**మణి కట్టు :** చర్మం సున్నితంగా ఉంటుందిక్కడ. ఇక్కడ పెర్‌ఫ్యూమ్ రాసి, రుద్దితే.. చేతి కదలికల వల్ల సువాసన వ్యాపిస్తుంది. రోజంతా తాజాగా ఉన్న భావన కలుగుతుంది.

**మోకాళ్ల వెనుక :** ఈ ప్రాంతంలో వెచ్చగా ఉంటుంది. ఇక్కడ పెర్‌ఫ్యూమ్ రాసి, రుద్దితే.. చేతి కదలికల వల్ల సువాసన వ్యాపిస్తుంది. రోజంతాతాజాగా ఉన్న భావన కలుగుతుంది.

**మోకాళ్ల వెనక :** ఈ ప్రాంతంలో వెచ్చగా ఉంటుంది. ఇక్కడ స్ప్రే చేస్తే సుమాసన చుట్టుపక్కలకు సులభంగా వ్యాపిస్తుంది. □

## ఈ సమస్యలకు తులసితో ఉపశమనం !

మచ్చలేని సౌందర్యాన్ని సొంతం చేసుకోవడానికి మార్కెట్లో లభించే వివిధ సౌందర్య ఉత్పత్తులే కాదు.. సహజసిద్ధమైన పదార్థాలు కూడా ఉపయోగపడతాయి. మన ఇంట్లో ఉండే తులసి ఆకులు కూడా ఇదే కోవకు వస్తాయంటున్నారు నిపుణులు.



మొటిమలకు..


✦ తాజా తులసి ఆకులను తినడం వల్ల మొటిమలు క్రమంగా తగ్గు ముఖం పడ తాయి. తాజా ఆకులను మెత్తగా చేసుకొని మొటిమలపై రాసినా ఫలితం ఉంటుంది.

✦ తులసి ఆకులను నీటిలో ఉడికించి చల్లార్చి ఆ ద్రావణాన్ని టోనర్‌గా కూడా వాడుకోవచ్చు. దీనివల్ల మొటిమలు తగ్గడమే కాదు. ముఖచర్మం కాంతివంతంగా కూడా తయారవుతుంది.

✦ తులసి పొడిని రోజ్‌వాటర్‌తో కలిపి ముఖానికి పట్టిస్తే చర్మ రంధ్రాలు తెరుచుకొని మొటిమలు, ఇతర చర్మ సంబంధ సమస్యలు తగ్గుతాయి.


✦. అదేవిధంగా తులసి ఆకుల రసానికి పుదీనా ఆకుల రసం కలిపి ముఖానికి పట్టిస్తే మొటిమల నుంచి ఉపశమనం కలుగుతుంది.

**నల్లమచ్చల నివారణకు..**



ముఖంపై నల్లని మచ్చలను నివారించడంలో తులసి బాగా పని చేస్తుంది. తులసి ఆకుల రసానికి అంతే మెతాదులో నిమ్మరసం కలిపి ముఖానికి పట్టించాలి. అరగంట తర్వాత చల్లని నీటితో కడగాలి. ఇలా క్రమం తప్పకుండా రోజుకు ఒకసారి చేయడం వల్ల ముఖంపై ఉన్న నల్లమచ్చలు తగ్గడంతో పాటు చర్మం కాంతివంతంగా మారుతుంది. □

## ఆధ్యాత్మిక వ్యాకులత ..



ఓ శిష్యుడు చాలాకాలం గురుకులంలో అభ్యసించాడు. ఓ రోజు గురవర్యా! నాకు భగవంతుడి దర్శనం ఎప్పుడు కలుగుతుంది? అనడిగాడు. అప్పుడు ఆచార్యుడు శిష్యుణ్ణి ఓ చెరువు వద్దకు తీసుకువెళ్లాడు. ఇద్దరూ తటాకంలో స్నానం చేస్తుండగా ఆకస్మాత్తుగా గురువు శిష్యుడి తలను నీళ్లలోకి వంచి, కొన్ని క్షణాల పాటు అదిమిపట్టి తర్వాత వదిలాడు శిష్యుడు ఊపిరాడక గలగిలలాడుతూ తలపైకెత్తి నిలబడ్డాడు. గురువు అతన్నే చూస్తూ శిష్యా తల నీళ్లలో ఉన్నప్పుడు ఏమనిపించింది? అనడిగాడు. శిష్యుడు ఉక్కిరి బిక్కిరయ్యాను. ఊపిరి ఎప్పుడు అందుతుందా? అనిపించింది గురవర్యా! అని బదులిచ్చాడు. అప్పుడు ఆచార్యుడు నాయనా? భగవంతుడి కోసం కూడా అలా మనసు విలవిల్లాడినప్పుడే ఆయన దర్శనం కలుగుతుంది. పరమాత్మ కోసం అలా తపించాలి అని హితవు పలికాడు. ప్రముఖ బెంగాలి రచయిత బంకించంద్ర ఛటర్జీ ఆధ్యాత్మిక పరితాపం గురించి ప్రశ్నించినప్పుడు. రామకృష్ణ పరమహంస ఈ కథ చెప్పారు. తల్లికోసం పసిబిడ్డ అల్లాడినట్లు. ఈత రాక నీళ్లలో చిక్కుకున్నప్పుడు బాధితుడు ఊపిరి కోసం విలవిల్లాడినట్లు భగవంతుడి దర్శనం కోసం తపనపడాలి. అదే అసలైన ఆధ్యాత్మిక వ్యాకులత అని ఉద్ఘాటించారు. □

ఆధ్యాత్మికం

## పొగడ్తలకు పడిపోతున్నారా?

పగడ్తలు.. వీటికి ఇల్లలే కాదు, కొన్నిసార్లు పెద్దలు కూడా పడ పోతుంటారు. అది మానవుల్లో ఉండే సహజమైన స్పందన. అయితే కొంతమంది పిల్లలకు వారు చేసే ప్రతి పనికీ శభాష్ అనిపిస్తుంది. పొగడ్తలు: వీటికి పిల్లలే కాదు, కొన్నిసార్లు పెద్దలు కూడా పడిపోతుంటారు. అది మానవుల్లో ఉండే సహజమైన స్పందన. అయితే కొంతమంది పిల్లలకు వారు చేసే ప్రతి పనికీ శభాష్ అనిపించుకోకపోతే నిద్ర పట్టదు. పిల్లలను పొగిడితే తప్పేమీ లేదుకానీ అది శృతిమించేతనే ఇబ్బంది అంటున్నారు. చాలామంది తల్లితండ్రుల ఫిర్యాదు ఏంటంటే. తమ పిల్లలు పొగడ్తలను తెగ ఇష్టపడేతున్నారని! రాను రాను వాటికి అలవాటు పడిపోయి..తామే గొప్ప అనే భావంలోకి వెళుతున్నారనేది వాళ్ల ఆందోళన. అయితే ఇక్కడ గుర్తుంచుకోవాల్సింది.. ఆ భావన పిల్లల్లో సాధారణం. అలాగే ఆరోగ్యకరం కూడా ! ప్రముఖ మనస్తత్వవేత్తల ప్రకారం.. పిల్లలు ఎదిగే క్రమంలో తమపై ఎదుటివారు వ్యక్త పరిచే అభిప్రాయాలు, స్వీయభావం తరువాత ప్రముఖ పాత్ర పోషిస్తాయి. వారి వ్యక్తిత్వాన్ని ఆవిష్కరిస్తాయి. అయితే ఏదైనా సరే అతి అనర్థానికి దారి తీస్తుంది. కనుక పిల్లల్లో ఆత్మస్తుతి అధికమవడానికి మూలం ఏమిటన్నది వెతికి పట్టుకోవాలి. కనుక పిల్లల్లో అత్యస్తుత్తి అధికమవడానికి మూలం ఏమిటన్నది వెతికి పట్టుకవాలి. అందుకు కారణాలు పాజిటివ్ కావచ్చు. నెగటివ్ కూడా కావచ్చు. కొందరు వేరొకరిని అనుకరిస్తుం టారు. మరికొందరు గెలుపు తప్ప మరేదీ గొప్పది కాదని భావించే వాతావరణంలో పెరిగి ఉండవచ్చు. ఏదిఏమైనా సున్నితమైన వారి మనసుగాయపడ కుండా వాస్తవికత అర్థమయ్యేలా చేయడం తల్లిదండ్రుల బాధ్యత. □

# ఇంట్లోనే పార్లర్ నిగారింపు..



**గత ఏడాది ఆన్‌లైన్‌లో ఎక్కువగా వెదికిన వాటిల్లో అందానికి ఇంటి చికిత్సలూ ఒకటి. ఎన్ని రకాల క్రీములున్నా.. సహజమైనవి చేసే మేలే ఎక్కువ మరి. మీరూ ఆ ప్రయోజనం పొందాలి అనుకుంటున్నారా? అయితే వీటిని ప్రయత్నించేయండి.**

**అరటి-తేనె..** బాగా పండిన అరటి పండులో చిన్న ముక్క తీసుకొని గుజ్జులా చేయాలి. దానికి చెంచా తేనె, నాలుగైదు చుక్కలు నిమ్మరసం కలిపి, మెత్తని మిశ్రమంలా చేసుకోవాలి. దీన్ని శుభ్రమైన ముఖానికి పట్టించి, పావుగంటసేపు వదిలేయాలి. ఆపై గోరువెచ్చని నీటితో కడిగేస్తే సరి. అరటిలో పుష్కలంగా ఉండే ఎ,బి,ఇ విటమిన్లు చర్మాన్ని మృదువుగా మార్చడమే కాఉ.. నల్లమచ్చలనీ తగ్గస్తాయి. తేనెలోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని తేమగా ఉంచుతాయి.

**బేకింగ్ సోడా-యాపిల్ సిడార్ వెనిగర్..** చర్మంపై పేరుకుపోయిన మృతకణాలను తొలగించడంలో వంట సోడా బాగా పని చేస్తు ంది. చెంచా వంటసోడాలో రెండు చెంచాల యాపిల్ సిడార్ వెనిగర్ చేర్చి, పేస్టులా చేసుకోవాలి. ముకాన్ని కడిగి, తడి లేకుండా తుడిచాక ఈ మిశ్రమాన్ని పట్టించాలి. పది నిమిషాల తర్వాత గాఢత తక్కువ ఉండే ఫేస్వాష్‌తో కడిగేస్తే సరి. మెరిసే చర్మం మీ సొంతం.

**నిమ్మ..** చర్మాన్ని మెరిపించడంలో నిమ్మదీ ప్రత్యేక పాత్రే. దీనిలోని విటమిన్ సి సహజ ఎక్స్‌ఫోటోయేగట్టు పనొ చేస్తు. ఒక నిమ్మచెక్కను సన్నటి చక్కెరలో ముంచి ముఖంపై మృదువుగా మర్దనా చేస్తే చాలు. అయిదు నిమిషాలయ్యాక గోరువెచ్చని నీటితో శుభ్రం చేస్తే సరి. చర్మరంధ్రాలను లోతుగా శుభ్రం చేసి, చర్మాన్ని మెరిసేలా చేస్తుంది. దీనిలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అలర్జీలు, యాక్నే రాకుండానూ చూస్తుంది.

**నారింజ తొక్కలతో..** చెంచా నారింజ తొక్కల పొడికి, చెంచా తేనె, చిటికెడు పసుపు కలిపి మెత్తని చూర్ణంలా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని శుభ్రమైన ముఖానికి పట్టించి ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసి, మాయిశ్చరైజర్‌ను రాస్తే సరి. దీనిలో ఉండే సి విటమిన్ ముఖంపై ముడతలు, గీతలను తగ్గించడంలో సాయపడుతుంది. □

## వాడిన పూలతో..

**దేవుడికో, జడలోనో అలంకరించేస్తాం.** తర్వాత వాటిని వ్యర్థంగా భావించి తీసి బయట పారేస్తాం. కానీ, వీటితో బోలెడు ప్రయోనాలున్నాయని మీకు తెలుసా ! అక్టోబరులో సీజన్‌లో బంతి పూలు ఎక్కువే పూస్తుంటాయి. పండగల్లో అలంకరణ లోనూ ఎక్కువగానే వాడ తాం. అవి కాస్తా ఎండిపోయాక తీసి పారేయకండి. వీటితో ఇంట్లోకి దోమలు, కీటకాలు రాకుండా చేయొచ్చు. ఇందుకోసం మిక్సీ జార్‌లోకి గుప్పెడు బంతి పూల రేకల్ని తీసుకుని, అందులో కాస్త బేకింగ్ సోడా, మూడు వెల్లుల్లి రెబ్బలు, కొన్ని నీళ్లు కూడా చేర్చి మెత్తగా రుబ్బుకోవాలి. దీన్ని వడకట్టి ఓ స్ప్రే సీసాలోకి నింపి ఉదయం, సాయంత్రం కిటికీలూ, మూలల్లో చల్లితే సరి. లోపలకేవీ రావు.



✦ అందమైన గులాబీలు వాడిపోయాక పరేయొద్దు. వీటిని రేకలుగా విడదీసి, కాస్త మైనం కలిపి మిక్సీలో వేసి మెత్తగా చేయండి. దీనికి రెండు చుక్కల రోజ్ ఆయిల్‌ని చల్లి ఈ మిశ్రమాన్ని గాజు సీసాలో పోసి మధ్యలో దారం ఉంచాలి. ఆపై దాన్ని రోజంతా ఫ్రిజ్‌లో ఉంచితే సరి. దీన్ని వెలిగిస్తే ఇల్లంతా వెలుగులు నిండడమే కాదు. సువాసనా వెదజల్లుతుంది.

✦. అలానే మల్లె, సంపంగి వంటి సువాసన ఇచ్చే పూలలో కొద్దిగా రోజ్ వాటర్ కలిపి పేస్ట్‌లా చేసుకోవాలి. ఆ మిశ్రమాన్ని వడకట్టి అందులో కొన్ని చుక్కల లావెండర్ ఆయిల్ వేసి గదిలో స్ప్రే చేసుకుంటే తాజా అనుభూతి కలుగుతుంది. □

భారత్ మహిళా క్రికెట్‌లో

# శ్రేయాంక అద్భుతాలు



**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** భారత మహిళా క్రికెట్‌లో ప్రస్తుతం శ్రేయాంకపాటిల్ సంచలనాలకు కేంద్ర బిందువుగా మారుతోంది. ప్రపంచ వ్యాప్తంగా క్రేజీ లీగ్ అయిన మహిళా ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో అంచనాలకు మించి రాణిస్తోంది. టీమిండియాలో పట్టుమని పది మ్యాచ్‌లు కూడా ఆడకుండానే అద్భుతాలు సృష్టిస్తోంది. మహిళా ప్రీమియర్ లీగ్‌లో రాయల్ చాలెంజర్స్ తరపున ఆడుతున్న ఈ బెంగుళూరు అమ్మాయి 2023 సీజన్‌లో అత్యధిక వికెట్లు తీసిన ప్లేయర్‌గా నిలిచింది. ఒక్క సీజన్‌కే తన ప్రదర్శన పరిమితం కాకుండా తాజాగా జరిగిన మహిళా ప్రీమియర్ లీగ్‌లో టాప్ వికెట్ టేకర్‌గా నిలిచి అందరి దృష్టిని తనవైపునకు తిప్పుకుంది. ఈ లీగ్‌లో మొత్తం 8 మ్యాచ్‌లోలన 13 వికెట్లు పడగొట్టి పర్పుల్ క్యాప్ అందుకుంది. శ్రేయాంక బౌలింగ్ యావరేజ్ కేవలం 12 మాత్రమే ఉండటం క్రీడా రంగంలో ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ముఖ్యంగా ఈమె నాకౌట్ మ్యాచ్‌ల్లో ఆడిన తీరు అత్యద్భుతమని చెప్పుకోవాలి. ముంబైతో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో 4 ఓవర్లలో కేవలం 16 పరుగులే ఇచ్చి మ్యాచ్‌ను మలుపు తిప్పింది. ఈ మ్యాచ్‌లో హర్మన్ ప్రీత్‌కౌర్ వికెట్ తీసి ఓడిపోయే మ్యాచ్‌ను రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు (ఆర్సీబీ) వైపు తిప్పింది. ఇక ఈ నెల 17న జరిగిన ఫైనల్లో నాలుగు వికెట్లు పడగొట్టి ఢిల్లీక్యాపిటల్స్ వెన్ను విరిచింది. 3.3 ఓవర్లలోనే 12 పరుగులు మాత్రమే ఇచ్చింది. ఓ వైపు వికెట్లు తీస్తూనే మరోవైపు పొదుపుగా బౌలింగ్ చస్తూ స్టార్ బౌలర్‌గా మారింది. దీంతో ఇప్పుడు ఒక్కసారిగా ఈమె ఎవరు అని ప్రపంచ క్రికెట్ ఆరా తీస్తున్నారు. కాగా 21 ఏళ్ల శ్రేయాంకపాటిల్ కర్నాటకలోని బెంగుళూరుకు చెందిన భారతీయ యువ క్రీడాకారిణి. ఈమె ఇప్పటికే టీ20లు, వన్డేలోలన భారత సీనియర్ మహిళల జట్టుకు ప్రాతినిధ్యం వహించింది. జనవరి 2020లో జరిగిన కర్నాటక క్రికెట్ స్టేట్ అసోసియేషన్ (కెఎస్‌సిఎ) ఉమెన్స్ లీగ్‌లో శ్రేయాంక అసాధారణ ప్రదర్శన చేసింది. స్వస్తిక్ యూనియన్ క్రికెట్ క్లబ్‌పై రాజాజీనగర్ క్రికెటర్స్ తరపున ఆడిన ఈమె కేవలం 4 పరుగులకే 6 వికెట్లు తీయడం ఆమె కెరీర్‌లో హైలెట్‌గా నిలిచాయి. ఈ క్రమంలో ఐపీఎల్ ఫ్రాంచైజీ దృష్టిలో పడి తనను తాను నిరూపించుకొని స్టార్‌గా మారింది.

# వన్డేల్లో బంగ్లాదేశ్ విజయం

## నాలుగు వికెట్ల తేడాతో 2 పరుగుల ఆధిక్యం

## 235 పరుగులకే ఆలౌట్ అయిన శ్రీలంక



**హైదరాబాద్, మార్చి 18, ప్రభాత వార్త:** టీ20 సిరీస్‌ను కోల్పోయిన బంగ్లా పులులు వన్డేలలో మాత్రం 2-1 తేడాతో లంకేయులపై గెలిచారు. వన్డే ఇంటరేషన్ క్రికెట్ టోర్నీలో శ్రీలంకపై బంగ్లాదేశ్ 6 వికెట్ల నష్టానికి 237 పరుగులు చేసి విజయం సాధించింది. శ్రీలంక నిర్దేశించిన 236 పరుగుల లక్ష్యాన్ని బంగ్లాదేశ్ 40.2 ఓవర్లలో ఛేదించింది. ఆ జట్టు ఓపెనర్ తాంజిద్ హసన్ 81 బంతుల్లో 84 పరుగులు, 9 ఫోర్లు, 4 సిక్సర్లు చేయడంతో పాటు, రిషద్ హోసేన్ 18 బంతుల్లో 48 పరుగుల నాటౌట్‌తో 5 ఫోర్లు, 4 సిక్సర్లు చేసి రాణించడంతో బంగ్లా మ్యాచ్‌తో పాటు సిరీస్‌ను గెలుచుకుంది. అలాగే అన్మూల్ హుక్ 22 బంతుల్లో 12 పరుగులు, ఒక ఫోరు, తాహిద్ హోర్దీ 36 బంతుల్లో 22 పరుగులు, ముషిఫర్ రహీమ్ 36 బంతులోలన 37 పరుగులు, 3 ఫోర్లు, ఒక సిక్సరు, హుస్సేన్ మిరాజ్ 40 బంతుల్లో 25 పరుగులు, 3 ఫోర్లు చేసి స్కోరు పెరిగేందుకు దోహదపడ్డారు. ఇక సిరీస్ డిసైడర్ అయిన మూడో వన్డేలో శ్రీలంక తడబడింది. టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న లంకకు 15 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. బంగ్లాదేశ్ పేసర్ల ధాటికి 235 పరుగులకే ఆలౌట్ అయింది. శ్రీలకం 74 పరుగుల స్కోరుకు వచ్చే సరికే పథుమ్ నిసంక 8 బంతుల్లో ఒకే ఒక పరుగు, అవిష్క ఫెర్నాండో 4 పరుగులు, కుశాల్ మెండిస్ 29 పరుగులు, సమరవిక్రమ 14 పరుగులతో పెవిలియన్ చేరారు. ఆ దశలో క్రీజులోకి వచ్చిన జనిత్ మాస్టర్ క్లాస్ ఇన్నింగ్స్ ఆడాడు. టెయిలెండర్లతో కలిసి విలువైన భగస్వామ్యాలు నెలకొల్పి జట్టుకు పోరాడగలిగే స్కోర్ అందించాడు. లంక ఇన్నింగ్స్‌కు వెన్నుముకలా నిలిచిన జనిత్ ఆఖరి ఓవర్‌లో ఔండరీ కొట్టి తొలి సెంచరీ సాధించాడు. జనిత్ 102 బంతుల్లో 11 ఫోర్లు, 2 సిక్సర్లతో 101 పరుగులు చేసి చెలరేగడంతో బంగ్లాదేశ్ ముందు మోస్తరు లక్ష్యాన్ని నిర్దేశించింది. ఒక టాపార్డర్ విఫలమైనా మిడిలార్డర్ ఆదుకోవడంతో లంక పోరాడగలిగే స్కోర్ చేయగలిగింది. చరిత అసలంక 37 పరుగులతో రెండో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. బంగ్లా బౌలర్లలో తస్కిన్ అహ్మద్ మూడు, ముస్తాఫిజుర్, మెహిదీ హసన్ మిరాజ్‌లు రెండేసి వికెట్లు పడగొట్టారు.

## రెజ్లింగ్ సమాఖ్య అడ్‌హాక్ కమిటీ రద్దు

### మళ్లీ రెజ్లింగ్ ఫెడరేషన్ చేతికి పగ్గాలు

**హైదరాబాద్, మార్చ్ 18, ప్రభాతవార్త:** భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) అడ్ హాక్ కమిటీ రద్దు అయింది. గత ఏడాది ఏర్పాటైన ఈ కమిటీని రద్దు చేస్తున్నట్లు సోమవారం భారత ఒలింపిక్ అసోసియేషన్ (ఐఓఏ) ఒక ప్రకటనలో తెలిపింది. గత నెలలో ప్రపంచ రెజ్లింగ్ సమాఖ్య (యూడబ్ల్యూడబ్ల్యూ) భారత రెజ్లింగ్ సమాఖ్యపై నిషేధం ఎత్తివేసిన నేపథ్యంలో ఇకపై అడ్‌హక్ కమిటీ అవసరం లేదని తెలిపింది. భారత ఒలింపిక్ అసోసియేషన్ తాజా నిర్ణయంతో ఇక నుండి సంజయ్ సింగ్ నేతృత్వంలోని ప్యానెల్ భారత రెజ్లింగ్ సమాఖ్యను నడిపించనుంది. భారత ఒలింపిక్ అసోసియేషన్‌పై ఉన్న నిషేధాన్ని ఫిబ్రవరిలో ఎత్తివేసింది. ఈ నేపథ్యంలో డిసెంబరులో ఢిల్లీ హైకోర్టు ఆదేశాలతో ఏర్పాటైన అడ్ హక్ కమిటీని రద్దు చేయాలని నిర్ణయించామని పేర్కొంది.



## పారిస్ పారాలింపిక్స్‌కు తైక్వాండో ప్లేయర్ అరుణ

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** ఈ ఏడాది జరగబోయే పారిస్ పారాలింపిక్స్‌కు భారత తైక్వాండో క్రీడాకారిణి అరుణ తన్వార్ అర్హత సాధించింది. చైనాలో తాజాగా జరిగిన ఏషియన్ పారాలింపిక్స్ క్వాలిఫయర్ టోర్నీలో అరుణ 47 కేజీ కేటగిరీలో స్వర్ణ పతకం సాధించింది. దీంతో పారాలింపిక్స్ బెర్త్‌ను ఖాయం చేసుకుంది. కాగా పారాలింపిక్స్‌లో పాల్గొనడం అరుణకు ఇది వరుసగా రెండో సారి కానుంది. టోక్యో పారాలింపిక్స్‌లో అరుణ ప్రాతినిధ్యం వహజంచడంతో పారాలింపిక్స్‌కు అర్హత సాధించిన తొలి భారత తైక్వాండో క్రీడాకారిణిగా రికార్డు నెలకొల్పింది. గత ఏడాది ఏషియన్ పారా గేమ్స్‌లో అరుణ కాంస్య పతకం సాధించింది.

## అదానీ గ్రూప్ 1.2 లక్షల కోట్ల పెట్టుబడుల ప్లాన్



**ముంబై, మార్చి 18:** రానున్న ఆర్థిక సంవత్సరానికి అదానీ గ్రూప్ భారీ పెట్టుబడి ప్రణాళిక ప్లాన్ చేసింది. దాని వివిధ కంపెనీలలో రూ.1.2 లక్షల కోట్లకు పైగా పెట్టుబడి పెట్టాలని యోచిస్తోందని నివేదిక వెల్లడిం చింది. పోర్ట్స్, ఇందానా, ఎయిర్‌పోర్ట్స్, సిమెంట్, మీడియా బిజినెస్‌లతో సహా అదానీ గ్రూప్‌లోని వివిధ పోర్ట్‌ఫోలియో కంపెనీలలో పెట్టుబడి పెట్టబడుతుంది. ఈ పెట్టుబడిలో ఎక్కువ భాగం పర్యావరణ అనుకూల ఇంధన రంగాలపై వెచ్చించ నుంది. నివేదిక ప్రకారం, పునరుత్పాదక ఇంధనం, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఎవాక్యుయేషన్ వంటి పర్యావరణ అనుకూల ప్రాంతాల కోసం అదానీ ప్రణాళికాబద్ధమైన మూలధన వ్యయం దాదాపు 100శాతం ఉంటుంది. 70శాతం ఖర్చు అవుతుంది. మిగిలిన శాతం ఖర్చులో 30శాతం విమానాశ్రయం, పోర్ట్ వ్యాపారం కోసం కేటాయించబడుతుంది. గత డిసెంబరులో వైబ్రంట్ గుజరాత్ సదస్సులో గౌతమ్ అదానీ రాబోయే 7 నుంచి 10 సంవత్సరాలలో 100 బిలియన్ డాలర్ల మూలధన వ్యయం కోసం ఖర్చు చేస్తానని చెప్పారు. 2023 కేలండర్ సంవత్సరంలో అదానీ గ్రూప్ పోర్ట్‌ఫోలియో లేదా లిస్టెడ్ కంపెనీలు అద్భుతంగా పని చేశాయి. 9.5 బిలియన్ల ఎబిటా సంపా దించారు. ఇక్కడ ఎబిటా అంటే వడ్డీ, పన్ను, తరుగుదల మొదలైన వాటికి సంపాదన. ఈ ఎబిటా 2022 శాతంతో పోలిస్తే, 34.4 శాతం పెరిగింది. 9.5బిలియన్ ఎబిటా దాని గరిష్టస్థాయి. మార్చి నుంచి సెప్టెంబర్ 2023 మధ్య కాలంలో అదానీ గ్రూప్ పోర్ట్‌ఫోలియో నికర రుణం కూడా 4శాతమే. గత 12 నెలల్లో ఈ పనితీరు అదానీ గ్రూప్‌కు తన పోర్ట్ ఫోలియో కంపెనీలపై విశ్వాసం కలిగించింది.

## వర్క్ ఫ్రమ్ హోమ్ ఉద్యోగులకు ప్రమోషన్లు నిల్: డెల్



**న్యూఢిల్లీ, మార్చి 18:** ప్రముఖ టెక్ కంపెనీ డెల్ వర్క్ ఫ్రమ్ హోమ్ ఉద్యోగులకు గట్టిషాక్ ఇచ్చింది. రిమోట్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులు వర్క్ ఫ్రమ్ హోమ్ కొనసాగించవచ్చని, అయితే వారికి ఇకపై ప్రమోషన్లు ఉండవని స్పష్టం చేసింది. ఈ అంశం ఇప్పుడు టెక్ రంగంలో చర్చనీ యాంశం అయింది. కరోనా మహమ్మారి కంటే ముందు నుంచే డెల్ కంపెనీ హైబ్రిడ్ పని విధానాన్ని కొనసాగిస్తోం ది. సుమారు 10-12 యేళ్ల నుంచి ఈ వర్క్ మోడల్‌ను కంపెనీ నిర్వహిస్తోంది. కానీ ప్రస్తుతం ఉద్యోగులందరూ విధిగా ఆఫీసులకు వచ్చే పనిచేయా లని నిబంధనలను కఠినతరం చేసింది. ఇటీవల డెల్ హైబ్రిడ్ ఉద్యోగులు వారంలో కనీసం మూడు రోజులు ఆఫీసు నుంచి పనిచేయాలని మెమో జారీచేసింది. రిమోట్ వర్క్ మోడల్ అనుసరించే వారికి ప్రమోషన్లు రావని, కంపెనీలో అంతర్గతంగా రోల్స్‌ను మార్చడానికి కుదరదని పేర్కొంది. డెల్ పనితీరును మాత్రమే పరిగణిస్తుం దని, ప్రతి టీమ్‌లో 10-15 శాతం ఉద్యోగులు రిమోట్‌వర్కర్లేనని ఓఉద్యోగి తెలిపారు. కానీ కంపెనీ తాజా నిబంధన కొంత ఆశ్చర్యానికి గురిచేసింది. కంపెనీ ఈ స్థాయిలో మార్పులు చేయడం వల్ల ఉద్యోగులు నిరాశకు గురయ్యారని ఆయన చెప్పారు. డెల్ అధినేత మైఖేల్ డెల్ కూడా వర్క్ ఫ్రమ్ హోమ్‌కు ఎక్కువ సానుకూలంగా ఉండేవారు. ఇతర కంపెనీలు కూడా రిటర్న్ టూ ఆఫీస్ విషయంలో ఉద్యోగులను ఒత్తిడి చేయడం సరికాదని చెప్పే వారు. ఇప్పుడు ఈ వ్యవహారంలో యూటర్న్ తీసుకోవడం కొంత అసంతృప్తిగా ఉందని ఉద్యోగులు వెల్లడించారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ సూచీలు



**ముంబై, మార్చి 18:** దేశీయ స్టాక్ మార్కెట్లు స్వల్ప లాభాల్లో ముగిసాయి. వడ్డీ రేట్లపై అమెరికా ఫెడ్ సహా యూకే, జపాన్ కేంద్ర బ్యాంకు లు ఈవారమే నిర్ణయాలు తీసుకోనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలోనే సూచీలు రోజంతా ఒడుదుడుకులు ఎదుర్కొన్నాయి. ఉదయం 72,587.30 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైన సూచీలు, మధ్యాహ్నం కొంత లాభనష్టాల మధ్య కదలాడింది. ఆ తర్వాత కాస్త కోలుకుని ఇంట్రాడేలో 72,985.89 పాయింట్ల వద్ద నష్టానికి చేరింది. చివరికి 104.99 పాయింట్లు పెరిగి 72,748.42 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 32.35 పాయింట్ల లాభంతో 22,055 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.90గా ఉంది. టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా మోటార్స్, సన్‌ఫార్మా షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఇన్ఫోసిస్, టిసిఎస్, టైటాన్, విప్రో, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 85.98 డాలర్ల ఎగువన కొనసాగుతోంది.


అది వెళ్ళిపోక ముందే అవకాశం చేజిక్కించుకోండి
మీ తాజా అయిన రిటర్న్ ఈరోజే ఫైల్ చేయండి!

A.Y. 2021-22 కొరకు మీ తాజా రిటర్న్ ఫైల్ చేయడానికి
చివరి తేదీ: 31వ మార్చి 2024



A.Y. 2022-23 మరియు A.Y. 2023-24 కు కూడా తాజా రిటర్న్ మీరు ఫైల్ చేయగల సదవకాశం

ఈ క్రింద పేర్కొన్న కేసలలో తాజారిటర్న్ ఫైల్ చేయవచ్చును

- ఒరిజినల్ రిటర్న్ ఫైల్ చేయకపోయినట్లయితే
- ఎక్కువ ఆలస్యం అయిన రిటర్న్ తుదిగడువు తప్పిపోయినట్లయితే
- ఆదాయం నిక్కచ్చిగా ప్రకటించకపోతే, ఒరిజినల్ రిటర్న్ సవరింపునకు
- ఆదాయం యొక్క తప్పుడు హెడ్ ఎంచుకొన్నా లేదా తప్పుడు రేట్ వద్ద పన్ను చెల్లించివున్నా...
- తగ్గింపునకు సంబంధించి ముందు నష్టం లేదా ఆకర్షణీయ విలువ తగ్గింపు అవసరమయినట్లయితే
- MAT/AMT యొక్క పరపతి తగ్గింపు అవసరమయినట్లయితే
- తగ్గింపుల యొక్క క్లైమ్‌లు / మినహాయింపులకు సంబంధించిన ఏదైతే తగినటువంటి వివరణ / రుజువు గురించిన నిర్దిష్ట సమాచారం మీ దగ్గర లభ్యం కానప్పుడు
- ఆదాయం-పన్ను చట్టం, 1961 యొక్క 133(6) సెక్షన్ క్రింద మీరు నోటీస్ అందుకొన్నట్లయితే
- మీరు తప్పుడు తగ్గింపులు / మినహాయింపులు క్లైమ్ చేసినట్లయితే

| ITR-Uను మీరు 31-03-2024 వరకు ఫైల్ చేసినట్లయితే | అదనపు పన్ను యొక్క మొత్తాన్ని చెల్లించవలసినది |
|---|---|
| AY 2021-22 కొరకు | 50% యొక్క పన్ను ఎగ్రిగేట్ మరియు వడ్డీ చెల్లించవలసినది |
| AY 2022-23 & AY 2023-24 కొరకు | 25% యొక్క పన్ను ఎగ్రిగేట్ మరియు వడ్డీ చెల్లించవలసినది |

మరింత ఎక్కువ సమాచారానికి
1961,ఆదాయపు పన్ను చట్టంయొక్క సెక్షన్ 139(8A) & 140B (3)ను దయచేసి రిఫర్ చేయండి
ఇక ఆలస్యం చేయవద్దు, ఈరోజే ఫైల్ చేయండి.

ఇ-బ్రోచర్ కొరకు QR కోడ్ స్కాన్ చేయండి

ఆదాయపు పన్ను శాఖ
సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్
మరింత ఎక్కువ సమాచారానికి దయచేసి దర్శించండి: www.incometax.gov.in

cbc 15401/13/0024/2324

@IncomeTaxIndia @IncomeTaxIndiaOfficial @IncomeTaxIndiaOfficial @Income Tax India @Income Tax India Official


Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.